ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 14, పేజీలు : 10+4 వెల : 6.50

రేపు కొండగట్టుకు సిఎం కెసిఆర్ 2లో

17న కృష్ణాబోర్డు త్రిసభ్య కమిటీ భేటీ 7లో

# వేగంగా డబుల్ బెడ్ ఇళ్లు

## మంత్రివర్గ ఉపసంఘం భేటీలో కీలక నిర్ణయాలు

**లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత**

ఏ పథకం కింద లబ్ధిపొందని వారికి ప్రాధాన్యత

**మంత్రులు కెటిఆర్, హారీష్‌రావు, సబిత, ఎర్రబెల్లి, ప్రభృతులు సమావేశానికి హాజరు**



సోమవారం హైదరాబాద్‌లో సమావేశమైన మంత్రులు హారీష్, కెటిఆర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి 13:** ఇళ్ల స్థలాలు, సంబంధిత అంశాల పరిష్కారంపై మంత్రివర్గ ఉపసంఘం సోమవారం బిఆర్కేఆర్ భవన్‌లో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలో సమావేశమైంది. ఇళ్ల స్థలాలు, నిరుపేదల ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సహా సంబంధిత అంశాలన్నింటిపై ఈ భేటీలో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు హారీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రామ కంఠంలోని స్థలాలకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన కసరత్తు, 58,59 ఉత్తర్వులకు లోబడి క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, ప్రస్తుత స్థితి, సంబంధిత శాఖలను మంత్రులు సమీక్షించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రస్తుత స్థితికి సంబంధించిన పూర్తి వివరాలు, సమాచారాన్ని శనివారం లోపు సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది. వచ్చే సోమవారం మరోమారు సమావేశమై స్థలాల సంబంధిత అంశాలు, సమస్యల పరిష్కారంపై కమిటీ చర్చించనుంది. కాగా, ఇటీవల వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 2023-24 వార్షిక సంవత్సరం బడ్జెట్లో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించుకునేందుకు ఆ ఆర్థిక సంవత్సరానికి రూ.7,350కోట్లు కేటాయించింది. సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటే కుటుంబానికి రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపింది. అలాగే వచ్చేఏడాదికి డబుల్ బెడ్ రూమ్ పథకం కింద గృహాల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయనున్నట్లు ప్రభుత్వ శాసనసభకు తెలిపింది. ప్రభుత్వం ఇప్పటి వరకు 2.75 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయగా దాదాపు 1.37 లక్షలగృహాల నిర్మాణం పూర్తయింది. మరో 53,984 ≫7



2లో

బెంగళూరులోని యలహంకలో ఏరోఇండియా 2023ని ప్రారంభించి ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కర్ణాటక గవర్నర్ గెహ్లాట్, సిఎం బొమ్మై తదితరులు

## ఆసియాలో అతిపెద్ద ఎయిర్‌షో

ఏరోఇండియా 2023ని ప్రారంభించిన ప్రధాని మోడీ

# రండి.. చర్చిద్దాం!



## ప్రగతి భవన్‌లోనా? ఫామ్ హౌస్‌కా?

మోడీని తిట్టేందుకే అసెంబ్లీని వాడుకున్న కెసిఆర్

అప్పులు చేసి, కమిషన్ల పేరుతో రాష్ట్రాన్ని దుర్భరం చేస్తున్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** దేశ ఆర్థిక పరిస్థితుల గురించి, దేశ జిడిపి గురించి అసత్యాలు అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తున్న కెసిఆర్ వాస్తవ పరిస్థితులపై చర్చించేందుకు రావాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. అయితే సిఎం కెసిఆర్‌తో గౌరవ ప్రదరమైన భాషలో మాట్లాడుతాను అంటే చర్చకు వస్తానన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రెస్ క్లబ్ అయినా సరే అసెంబ్లీ ముందున్న అమరవీలు స్థూపమైన సరే, ప్రగతి భవన్‌లోనా, ఫామ్‌హౌస్‌లోనా కెసిఆర్‌తో చర్చకు ఎక్కడైనా తాను సిద్దమన్నారు. సోమవారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. అసెంబ్లీ కోసం కల్వకుంట్ల కుటుంబం ఏం చేసిందో చెప్పుకోకుండా బిజెపిని, మోడిని తిట్టేందుకు వేదికగా ఒక పొలిటికల్ సమావేశంగా మార్చుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లడమే ఏకైన సమావేశంగా మార్చుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లడమే ఏకైక టార్గెట్‌గా సమావేశాలు నిర్వహించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్‌ఎస్ పార్టీకి, కల్వకుంట్ల కుటుంబానికి ప్రజల్లో ఆదరణ,తగ్గిపోవడం, బిజెపిని ప్రజలు ఆదరిస్తుండటాన్ని కెసిఆర్‌తట్టుకోలేకపోతున్నారనే విషయం, ఆయన మాటల్లోనే నిరాశ, నిస్పృహ, నిర్వేదం ద్వారా స్పష్టంగా కనిపించాయన్నారు. తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేసిన కెసిఆర్, శాసనసభలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామ చేయించకుండా తన పార్టీల్లోకి లాక్కున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌తో జతకట్టే ఆలోచనో ఉన్న ముఖ్యమంత్రి మన్మోహన్‌సింగ్ సర్కారును, ఇందిరాగాంధీ పాలనను పొగుడుతూ వ్యాఖ్యలు చేయడం ఇందుకు నిదర్శనం అన్నారు. యుపిఏ హయాంలో దేశం అవినీతి కోరల్లో చిక్కుకుపోతే ఆపాలనను ప్రశంసిస్తూ కెసిఆర్ మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. మన్మోహన్‌సింగ్ పాలనలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్ మోడి వచ్చిన తరువాత 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం కెసిఆర్‌కు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. కేసిఆర్ రాజీనామా చేస్తానని గతంలో ఎన్నో సార్లు చెప్పారని, ఇంకో ఆరేడు నెలలు ఆగితే ఆయన రాజీనామా చేసే పరిస్థితి తప్పకుండా వస్తుందన్నారు. కెసిఆర్ ఏ ఎండకు ఆ గొడుకు పట్టే రకమన్నారు. అందుకే మొన్నటి వరకు కేంద్ర పథకాలను అద్భుతమంటూ కీర్తించిన నోటితోనే ఈ రోజు కాంగ్రెస్ పాట పాడుతున్నారన్నారు. మొన్న వరకు కమ్యునిస్టులను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి కెసిఆర్ ఇప్పుడు వారిని ఆహా, ఓహో అంటున్నారన్నారు. ఎన్నికలకు ఏడు, ఎనిమిది నెలల ముందే కల్వకుంట్ల కుటుంబం రాజీనామ చేసేందుకు తొందరపడాల్సిన పనిలేదని అన్నారు. ఆ ≫2

# రూ.4 లక్షల కోట్లుపైనే తెలంగాణ అప్పులు

## లోక్‌సభలో వెల్లడించిన కేంద్ర మంత్రి పంకజ్‌చౌదరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర అప్పులు గణనీయంగా పెరిగాయి. ఈ అప్పులు క్రమేపీ ఏటా పెరుగుతున్నాయి. 2022 అక్టోబరు నాటికి తెలంగాణ అప్పులు 4 లక్షల 33 వేల 817.6 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఈ విషయాన్ని లోక్‌సభలో సోమవారం కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ప్రకటించారు. ఈ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం, దాని పరిధిలోని కాళేశ్వరం, పవర్, భగీరథ తదితర కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీకలిపి చేసిన అప్పులుగా ఉన్నాయి. తెలంగాణ ఆవిర్భావం 2014 జూన్ 2 నాటికి కేవలం 75 వేల 577 కోట్ల రూపాయల మేర అప్పులు ఉండగా, 2021-22 అర్థిక సంవత్సరం నాటికి 2 లక్షల 83 వేల 452 కోట్ల రూపాయలకు చేరాయి. 2014-15 అర్థిక సంవత్సరంలో 8 వేల 121 కోట్ల రూపాయలు అప్పు ఉండగా, 2015-16లో 15 వేల 515 కోట్ల రూపాయలు, 2016-17లో 30 వేల 319 కోట్ల రూపాయలు, 2017-18లో 22 వేల 658 కోట్ల రూపాయలు, 2018-19లో 23 వేల 91 కోట్ల రూపాయలు, 2019-20లో 30,577 కోట్ల రూపాయలు, 2020-21లో 38,161 కోట్ల రూపాయలు, 2021-22లో 39,433 కోట్ల రూపాయలకు పెరిగాయి. కాగా ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి తెలంగాణ ప్రభుత్వం భారీగానే రుణాలు తీసుకుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులైన జాతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు), ఇతర కార్పొరేషన్ల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుతన రంగ సంస్థలు తీసుకున్న అప్పులు 1 లక్షా 50 వేల 365. 60 కోట్ల రూపాయలు తీసుకున్నాయి. ఈ విధంగా మొత్తం 12 ≫2




# దొరల పాలనకు స్వస్తి చెబుదాం

## కాలనాగునైనా కౌగిలించుకుంటాం కానీ కెసిఆర్ కుటుంబాన్ని దగ్గరకు చేరనివ్వం

రానున్నది పేదల ప్రభుత్వం: పిసిసి చీఫ్ రేవంత్



సోమవారం పినపాక నియోజకవర్గంలో జరిగిన పాదయాత్రలో పిసిసి చీఫ రేవంత్

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:** కాలనాగునైనా కౌగిలించుకుంటాం కాని కల్వకుంట్ల కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ దాపుల్లోకి కూడా రానివ్వమని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గంలో సోమవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. అశ్వాపురం మండలం గొల్లగూడెం నుండి మణుగూరు పట్టణం వరకు 15 కిలోమీటర్ల పాదయాత్రలో రేవంత్‌రెడ్డికి భారీ స్వాగతం లభించింది. మణుగూరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ కూడళి వద్ద భారీ జనసందోహం నడుమ ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఆయన ప్రసంగించిన తీరుకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. 12మంది అమరవీరుల త్యాగాలతో ఆవిర్భవించిన తెలంగాణలో దొరల గడీల పాలన మూలంగా బడుగు, బలహీన వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రేవంత్‌రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. తన పాదయాత్రకు వస్తున్న స్పందనతో కడుపు రగిలిన కేసీఆర్ కుటుంబం తనపై పేలుతున్న అవాకులు, చవాకులకు అతిత్వరలో ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ≫2



# ఫాం హౌస్‌లపై పోలీసుల దాడులు

## నాలుగు చోట్ల అక్రమాలు

పెద్ద మొత్తంలో మద్యం, హుక్కా కుండల స్వాధీనం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలో ఆదివారం రాత్రి ఎస్ఓటి పోలీసులు 32 ఫాం హౌస్‌లలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు ఫాం హౌస్‌లలో అక్రమాలు జరుగుతుండగా వాటిని రట్టుచేశారు. దాడుల సమయంలో 22 మంది మద్యం సేవిస్తూ, పేకాట ఆడుతూ, హుక్కా పీలుస్తూ దొరికిపోయారు. వీరి వద్ద నుంచి పెద్ద మొత్తంలో నగదు, మద్యం సీసాలు, హుక్కా కుండలు ఇతర వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ≫2

# దొరల పాలనకు స్వస్తి చెబుదాం

≫ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ కనీసం తన పార్టీ అధ్యక్షుడిగానైనా దళితుడిని పెట్టే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఈ రోజు ఓ దళితుడు అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. పినపాక నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతుందని మండిపడ్డ రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యేను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల హామీ నెరవేర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇళ్లు తీసుకున్న వారిని మాత్రమే ఓటు అడగాలని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ప్రతి గ్రామంలోనూ తాము ఓట్లు అడుగుతామని చేతనైతే గెలిచి చూపించాలన్నారు. తన ఈ పాదయాత్రలో అడుగడుగున తెలంగాణ ప్రభుత్వ బాధితులు పోడు భూముల కోసం, ముంపు ప్రాంతాల్లో పక్కా ఇళ్ల కోసం ప్రభుత్వ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం అనేక వినతి పత్రాలు ఇచ్చి తమ గోడు వెలిబుచ్చుకున్నారని, వారందరికి రానున్న కొత్త సంవత్సరంలో ఏర్పడబోయే తమ ప్రభుత్వ హాయంలో పరిష్కారం దొరుకుతుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పోడు సమస్యలపై తాను పాదయాత్రలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మొదలు పెట్టిన వెంటనే లాగు తడిసిన కేసీఆర్ హడావిడిగా అసెంబ్లీలో పోడు భూముల సమస్యకు తొమ్మిది నెలల్లో పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం విడ్డూరంగా ఉందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో అమలు సాధ్యం కాని హామీ తొమ్మిది నెలల్లో అవుతుందంటే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఉండటానికి పేద వాడికి రెండు గదుల ఇళ్లు లేదు కాని, రూ.2000 కోట్ల రూపాయలతో రాష్ట్రం నడివొడ్డున రాజభవనం లాంటి సచివాలయం నిర్మించుకుని రాచరిక పాలన కోసం కేసీఆర్ ఉవ్విళ్లూరుతున్నారని రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేపై రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతారోనని కార్యకర్తలు, ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని కాంతారావు లాగు ఊడపీకి ఇంట్లో కూర్చోపెట్టే రోజులు దగ్గర పడ్డాయని ప్రతి కార్యకర్త ఆయనకు గుర్తు చేయాలని రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా కాంతారావును విమర్శించిన తీరుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పోడు రైతులకు పట్టాలు దక్కాలన్నా, పేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు కావాలన్న, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కావాలన్న, ఆడపడుచులకు రూ.500లకే వంట గ్యాస్ అందాలన్న, నిరుద్యోగ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా దక్కాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అవుతుందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క పినపాక శాసన సభ్యుడి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులను అడ్డంపెట్టుకుని స్థానిక శాసన సభ్యులు అరాచక పాలన కొనసాగిస్తున్నారని కాంతారావును ఇంటి బాట పట్టించడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. పోడు భూముల కోసం పార్టీ మారుతున్నానని ప్రకటించిన కాంతారావు అదే పోడు భూముల కోసం పోరాటం చేసిన గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లల్లో పెట్టించడం దుర్మార్గమైన చర్య కాదా అని సీతక్క ప్రశ్నించారు. ఈ పాదయాత్రలో మాజీ ఎంపీ పోరిక బలరాంనాయక్, సురేష్‌శట్కర్, మల్లు రవి, సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర తదితరులు పాల్గొన్నారు.

## రూ.4 లక్షల కోట్లుపైనే తెలంగాణ అప్పులు

≫ బ్యాంకుల నుండి కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ అప్పులు తెచ్చాయి. రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి 8 వేల 871 కోట్ల రూపాయలు మంజూరు కాగా 7 వేల 144 కోట్ల రూపాయలు విడుదల చేసింది. అలాగే వేర్ హౌస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుండి 972 కోట్ల రూపాయలు మంజూరు కాగా 10 కోట్ల రూపాయలు, నాబార్డ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ అసిస్టెన్స్ నుండి వివిధ పథకాల అమలు నిమిత్తం 14 వేల 516.65 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం 11 వేల 424.66 కోట్ల రూపాయలు వినియోగించుకుంది.

# ఆసియాలో అతిపెద్ద ఎయిర్‌షో

## ఏరోఇండియా 2023ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** కర్ణాటకలో జరుగుతున్న లోహ విహంగాల ఆకర్షణీయమైన ప్రదర్శనో ఏరో ఇండియా- 2023'ను ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు అంటే 17వ తేదీ వరకు యలహంక వైమానిక స్థావరంలో దేశ విదేశాలకు చెందిన యుద్ధ, పౌర విమానాలు, హెలికాప్టర్లు కొలువు తీరబోతున్నాయి. ఇది ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షో కావడం విశేషం. రక్షణ శాఖ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏరో ఇండియాను ఆర్భాటంగా నిర్వహిస్తోంది. ఈ ఎయిర్‌షోను ప్రారంభించేందుకు మోడీ ఆదివారం రాత్రే మోడీ బెంగళూరుకు చేరుకున్నారు. ఆయనకు సిఎం బసవరాజ్ బొమ్మై తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ షోను ప్రారంభించిన అనంతరం పలు విమానాల విన్యాసాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కర్ణాటక ముఖ్యమంత్రి బసవ రాజు బొమ్మై తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన ఎన్నో అవకాశాలను రన్‌వేగా నిలుస్తుందన్నారు. నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతరం వేదికైంది. ఏరోఇండియా మనబలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజుదాదాపు 100దేశాల మనప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే, భారత్‌పై ఈ ప్రపంచం ఎంత విశ్వాసంగా ఉందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు, ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది అని మోడీ వెల్లడించారు.

**సందర్శకులకు అనుమతి**

కరోనా కారణంతో 2021లో జరిగిన గత వైమానిక ప్రదర్శనలో సందర్శకులకు అవకాశం కల్పించలేదు. ఈ సారి ఎలాంటి ఆటంకాలు లేకపోవడంతో రిహార్సల్స్‌కు కూడా భారీగా జనం వచ్చారు. 16,17 తేదీల్లో ప్రదర్శనను సాధారణ ప్రజానీకం సందర్శించవచ్చు. విమానాల విన్యాసాలు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు చొప్పున రోజుకు రెండుసార్లు జరుగుతాయి. ప్రదర్శనలో ప్రపంచంలోని పలు దేశాల వైమానిక సంస్థలు, వాయుసేన విమానాలు పాల్గొంటాయి. హెలికాప్టర్లు, విమానాలు, రక్షణ రంగ పరికరాల తయారీ కంపెనీలు తరలివచ్చాయి.

నూతన రక్షణ రంగ వస్తు ప్రదర్శన కుతూహలం కలిగించనుంది. ఈ ఐదు రోజులూ సమావేశాలు, విమానాల కొనుగోలు ఒప్పందాలు జరగనున్నాయి. సందర్శకుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు. నగరం నలుమూలల నుంచి యలహంకకు బిఎంటిసి ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ యేడాది రికార్డుస్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శించనున్నారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. వీటిల్లో ఎయిర్‌బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ, ఏవియేషన్, హెచ్‌సి రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్అండ్‌టి, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్ఎఎల్, బిఇఎల్, బిడిఎల్, డిఇఎంఎల్ వంటి సంస్థలున్నాయి. ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత్; విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75 వేల కోట్ల విలువైన 251 ఒప్పందాలు జరగనున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. కాగా 2019 ఏరో ఇండియాలో రెండు సూర్యకిరణ్ విమానాలు ఆకాశంలో ఢీకొట్టుకుని కూలిపోగా పైలట్లు గాయపడ్డారు. మరుసటి రోజు పార్కింగ్, ప్రదేశంలో మంటలు చెలరేగి వందకుపైగా కార్లు బూడిదగా మారాయి. ఈ సారి అటువంటి విపత్తులు సంభవించకుండా పకడ్బంధీ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.



బెంగళూరులోని యలహంకలో సోమవారం ఏరోఇండియా 2023ని ప్రారంభించి ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోడీ.



సోమవారం బిఆర్‌కె భవన్ నుంచి కొత్త సచివాలయం వ్యూ చూస్తున్న మంత్రులు హరీష్, కెటిఆర్, శ్రీనివాస్ గౌడ్



SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 786725
2nd Prize Rs.7000/- 79188
3rd Prize Rs.3500/-
08235 21864 29792 56577 64132
71508 73695 81570 94585 97279
4th Prize Rs.200/-
1075 1172 1251 1517 1712 6916 6959
8653 8934 9275
5th Prize Rs.100/-
0698 0753 1214 3254 3794 5918 7049
8225 8317 9822
6th Prize Rs.50/-
0001 0826 3113 4196 6020 6940 9098
0082 0907 3193 4204 6114 6947 9214
0193 1037 3285 4442 6132 7115 9305
0221 1219 3294 4523 6198 7562 9340
0283 1227 3305 4552 6289 7856 9425
0286 1228 3449 4635 6394 8010 9514
0322 1351 3506 4726 6417 8033 9672
0336 1503 3681 4821 6554 8040 9823
0344 1693 3800 4844 6737 8140 9877
0364 1843 3818 4845 6795 8275 9926
0413 2819 3826 5204 6827 8492
0448 2858 3893 5564 6890 8562
0475 3019 3920 5650 6904 8900
0508 3025 4046 5942 6908 9037
0818 3097 4097 5980 6931 9056

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 473752
2nd Prize Rs.7000/- 90917
3rd Prize Rs.3500/-
01361 13969 16329 16411 27491
28028 66502 78619 89717 91835
4th Prize Rs.200/-
2241 4378 4395 4427 6741 6862 7944
8117 8953 9496
5th Prize Rs.100/-
0411 0872 0948 2249 3291 3421 3601
5862 6617 7812
6th Prize Rs.50/-
0119 2175 3745 5145 6260 7476 8829
0271 2218 3810 5270 6267 7575 8846
0376 2340 3823 5326 6299 7684 8926
0410 2352 4034 5587 6432 7718 8989
0420 2701 4277 5593 6503 7738 8998
0469 2738 4319 5621 6570 7742 9039
0641 2753 4321 5744 6601 7780 9757
0786 2773 4323 5827 6644 8179 9774
0897 2784 4359 5897 6984 8242 9798
0938 2817 4459 5913 7008 8336 9986
0990 2978 4616 5967 7189 8371
1215 3347 4670 6144 7240 8575
1311 3443 4994 6199 7278 8584
1591 3566 5101 6232 7292 8757
1892 3663 5137 6244 7394 8806

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 126418
2nd Prize Rs.7000/- 43789
3rd Prize Rs.3500/-
07057 09892 31727 34266 40674
41945 50610 73424 76278 97650
4th Prize Rs.200/-
3369 3659 3817 6837 7287 7379 8813
9371 9579 9809
5th Prize Rs.100/-
0339 1501 1724 1969 2255 4066 4104
4927 8673 9664
6th Prize Rs.50/-
0049 2577 3766 5242 6033 7296 9023
0088 2604 3793 5245 6147 7468 9087
0178 2627 3813 5286 6225 7552 9160
0275 2642 3909 5290 6303 7570 9358
0281 2684 4151 5425 6316 7628 9417
0323 2740 4370 5498 6389 7775 9677
0425 2880 4501 5610 6423 7910 9748
0558 2901 4599 5628 6612 7939 9817
0696 3016 4638 5639 6619 8294 9886
0985 3195 4745 5677 6654 8300 9997
1219 3224 4895 5738 6704 8448
1256 3236 5060 5784 6808 8625
1389 3355 5183 5853 6944 8632
1874 3418 5237 5886 7060 8719
1974 3677 5241 6017 7158 8847

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 536184
2nd Prize Rs.7000/- 21648
3rd Prize Rs.3500/-
12249 18953 22541 46468 47164
65472 69597 71838 78690 93557
4th Prize Rs.200/-
0309 0420 0912 0921 3057 3252 3711
7339 8483 8717
5th Prize Rs.100/-
1271 1554 2692 2848 3971 5239 5672
5739 8036 8565
6th Prize Rs.50/-
0088 1486 2567 4148 6211 7648 8394
0115 1627 2815 4390 6349 7675 8460
0128 1662 2861 4949 6406 7741 8540
0239 1710 3085 4960 6547 7797 8583
0259 1777 3093 5029 6701 7828 8585
0293 1780 3134 5037 6720 8058 8603
0325 1872 3155 5043 6818 8085 8765
0327 1964 3180 5155 6825 8120 8929
0370 2068 3507 5208 6869 8121 9107
0466 2223 3724 5294 6975 8152 9309
0545 2303 3936 5343 7005 8246
0856 2364 3938 5571 7130 8267
1005 2404 3972 5778 7527 8271
1083 2406 4004 5971 7534 8341
1111 2499 4126 6155 7596 8377

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 887591
2nd Prize Rs.7000/- 41349
3rd Prize Rs.3500/-
00119 07094 07529 17465 18045
29122 44778 52027 68589 79745
4th Prize Rs.200/-
1164 1812 2545 4849 4953 5685 8072
8486 8949 9811
5th Prize Rs.100/-
0050 1084 1633 3764 4026 4699 4824
5665 6947 8341
6th Prize Rs.50/-
0068 2264 3882 5301 6682 8457 9598
0118 2450 3966 5348 7176 8488 9614
0225 2661 3972 5376 7547 8528 9622
0653 2685 4090 5417 7643 8573 9688
0763 2880 4269 5597 7803 8611 9739
0778 2936 4283 5628 7822 8613 9793
0963 2975 4301 5814 7893 8824 9824
1247 3024 4487 5821 7899 8841 9837
1347 3037 4717 5850 7900 8944 9952
1393 3067 4776 6072 8035 8965 9971
1511 3381 4873 6131 8046 8988
1572 3495 4917 6206 8144 9098
1869 3730 5006 6460 8178 9114
2215 3762 5093 6546 8277 9286
2248 3770 5120 6661 8405 9292

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 275639
2nd Prize Rs.7000/- 45630
3rd Prize Rs.3500/-
20012 25684 33234 53642 53991
54845 65664 80344 81671 93652
4th Prize Rs.200/-
0142 0881 1200 1581 1784 4466 4625
5769 6113 9914
5th Prize Rs.100/-
0506 2128 2958 3705 4933 5324 5549
6996 7039 8669
6th Prize Rs.50/-
0294 1707 4348 5296 6782 8150 9293
0353 2121 4448 5316 6979 8206 9402
0443 2454 4519 5534 7027 8255 9542
0460 2567 4580 5550 7041 8267 9557
0521 2697 4607 5649 7185 8403 9702
0744 2953 4738 5657 7229 8483 9766
0882 3059 4881 5661 7426 8509 9852
0910 3305 4919 5711 7428 8815 9898
0957 3472 5015 5748 7510 8934 9929
1243 3798 5072 5752 7722 8991 9989
1246 3948 5082 5850 7739 9001
1320 3950 5109 6404 7768 9009
1339 4110 5163 6535 7932 9016
1497 4157 5187 6565 7965 9088
1557 4230 5268 6651 7968 9263

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 751406
2nd Prize Rs.7000/- 72428
3rd Prize Rs.3500/-
18074 30730 35670 44489 46124
49059 52036 69394 70765 93642
4th Prize Rs.200/-
0132 0728 3456 5047 5337 7361 7789
8077 8478 9816
5th Prize Rs.100/-
0264 0328 1200 2906 4801 5311 5435
6824 7730 8299
6th Prize Rs.50/-
0098 1279 2818 4104 5362 7499 8649
0119 1311 2820 4147 5381 7563 8798
0161 1415 2932 4211 5464 7676 9071
0284 1472 3086 4465 5728 7736 9350
0311 1689 3198 4476 5851 7805 9428
0318 1837 3257 4485 5895 7914 9527
0388 2084 3320 4500 5958 7951 9662
0461 2143 3329 4699 6295 8173 9827
0571 2248 3362 4734 6438 8223 9882
0682 2296 3387 4781 6596 8310 9912
0815 2379 3410 4874 6699 8357
0969 2408 3507 4923 6971 8387
1105 2503 3838 4997 7132 8390
1206 2716 3869 5081 7197 8501
1229 2784 3952 5279 7413 8542

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 687897
2nd Prize Rs.7000/- 67483
3rd Prize Rs.3500/-
01628 07399 52004 52125 57419
65081 65968 67205 84155 84822
4th Prize Rs.200/-
2525 4615 5195 5366 6466 6721 7684
8282 8516 9515
5th Prize Rs.100/-
0375 1618 1657 1860 5544 6163 7031
7333 8203 8599
6th Prize Rs.50/-
0086 1257 2411 3845 5347 6760 8714
0279 1338 2460 3867 5524 6840 8743
0394 1436 2468 4185 5549 6884 8843
0528 1465 2512 4202 5851 7082 9263
0552 1579 2526 4417 5949 7477 9307
0833 1729 2664 4430 5980 7536 9336
0881 1792 2706 4466 5997 7650 9339
0952 1837 2791 4556 6335 7678 9417
1009 1878 2827 4770 6348 8081 9604
1055 1885 2953 4845 6384 8216 9657
1061 1955 3008 4955 6597 8320
1086 1993 3100 5226 6681 8399
1124 2052 3109 5257 6711 8473
1193 2080 3257 5276 6717 8564
1255 2221 3714 5314 6723 8582

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 135675
2nd Prize Rs.7000/- 24476
3rd Prize Rs.3500/-
35793 37067 40017 72772 75541
79335 82132 91561 94004 95628
4th Prize Rs.200/-
2367 3855 4549 4988 6671 6970 8489
8609 8989 9989
5th Prize Rs.100/-
2432 3373 3910 3969 4857 5816 6074
7208 8094 8451
6th Prize Rs.50/-
0003 1769 2570 4523 5794 6963 8718
0299 1776 2604 4535 5871 6991 8779
0399 1923 2707 4594 5893 7005 8849
0441 1928 2792 4732 6436 7298 8935
0712 1933 3005 4813 6667 7507 9074
0715 1998 3147 4833 6685 7564 9078
0937 2046 3153 4893 6693 8081 9196
1129 2047 3156 4974 6706 8167 9460
1178 2058 3255 5164 6719 8196 9571
1454 2077 3259 5231 6724 8240 9714
1528 2101 3529 5315 6738 8345
1597 2113 3584 5464 6780 8349
1607 2536 4266 5551 6827 8524
1716 2543 4457 5636 6866 8579
1745 2551 4499 5710 6909 8622

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 847720
2nd Prize Rs.7000/- 37632
3rd Prize Rs.3500/-
03291 06228 36888 42966 67801
77323 82948 83096 92706 99461
4th Prize Rs.200/-
0201 0441 1150 1298 7145 7312 8236
8416 9451 9837
5th Prize Rs.100/-
1346 2254 2412 3045 5530 5638 6037
6348 8539 8918
6th Prize Rs.50/-
0001 1738 3158 4622 5896 7389 8785
0067 1771 3349 4739 5966 7419 8920
0082 1804 3392 4803 5998 7479 8993
0212 1901 3403 4941 6250 7598 9232
0307 1948 3428 5063 6276 7630 9368
0386 2025 3511 5228 6302 7686 9539
0588 2079 3544 5283 6354 7867 9546
0664 2171 3615 5374 6545 7883 9864
0831 2178 4113 5409 6758 8002 9929
1034 2384 4220 5534 6765 8149 9938
1154 2444 4222 5575 6874 8186
1262 2564 4251 5757 6994 8361
1500 2694 4359 5804 7103 8454
1516 2777 4509 5885 7223 8608
1593 2990 4605 5889 7280 8654

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 527333
2nd Prize Rs.7000/- 62674
3rd Prize Rs.3500/-
16205 16706 27640 38831 49407
62131 73324 73914 84544 95438
4th Prize Rs.200/-
0294 1615 2675 2905 5870 6245 7042
7986 8669 8803
5th Prize Rs.100/-
0392 1143 1745 3349 6926 7382 7780
8832 9217 9992
6th Prize Rs.50/-
0091 1751 3320 4616 6425 7921 9010
0208 2062 3574 4713 6588 8079 9100
0249 2104 3626 4722 6738 8115 9231
0305 2164 3721 4791 6916 8122 9324
0379 2247 3909 4796 6936 8355 9405
0433 2320 3952 5004 7121 8356 9700
0768 2356 3984 5198 7167 8391 9727
0943 2465 4169 5245 7168 8437 9845
1165 2547 4261 5386 7280 8563 9862
1341 2751 4433 5449 7305 8605 9909
1411 2790 4436 5485 7326 8649
1466 2807 4441 5497 7369 8713
1539 2943 4504 5890 7565 8858
1547 3133 4595 6296 7657 8915
1558 3263 4606 6403 7696 8941


DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 315140
2nd Prize Rs.7000/- 48845
3rd Prize Rs.3500/-
15604 26380 26819 37379 48514
59775 61416 72211 83924 94266
4th Prize Rs.200/-
0719 1077 1526 3521 4305 4336 5351
6552 6970 9622
5th Prize Rs.100/-
0105 0620 0784 1460 1706 4249 5583
8015 8848 9621
6th Prize Rs.50/-
0013 1220 2890 4208 5732 7646 9067
0027 1306 2919 4335 5816 7942 9238
0089 1355 3038 4496 5888 8067 9259
0106 1581 3102 4574 5926 8105 9297
0140 1682 3186 4714 5948 8154 9358
0160 1770 3232 4861 6008 8462 9464
0169 1794 3332 4935 6066 8532 9492
0233 1882 3466 5099 6268 8588 9511
0245 1965 3478 5115 6325 8736 9709
0347 1978 3535 5139 6413 8764 9757
0489 1982 3571 5188 6570 8787
1041 1987 3576 5189 6653 8911
1049 2128 3705 5191 6667 8929
1158 2451 3749 5348 7068 8949
1208 2833 3843 5504 7087 9041

# రండి.. చర్చిద్దాం!

≫ తరువాత ఎలాగూ గవర్నర్‌కు రాజీనామా ఇవ్వక తప్పదని కిషన్‌రెడ్డి సూచించారు. ఆర్థిక వృద్ధిరేటు, తలసరి ఆదాయంపై కెసిఆర్ ఆదాయంపై కెసిఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. కేంద్ర మంత్రి కరోన తరువాత పరిస్థితుల్లో ప్రపంచమంతా ఆర్థికమాంధ్యంలో కొట్టుమిట్టాడుతుంటే నరేంద్రమోడి నేతృత్వంలోని భారతదేశం ఆర్థిక సాధికారత సాధించే దిశగా దూసుకెళ్లుండటాన్ని యావత్ ప్రపంచ వార్షిస్తుందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను, తలసరి ఆదాయాన్ని బంగ్లాదేశ్ శ్రీలంక, నేపాల్, మయన్మార్, సింగపూర్ దేశాలతో పోల్చడం కెసిఆర్ అవగాహన రాహిత్యమన్నారు. ఏ ఆర్థిక వేత్తకు కూడా అర్థం కాని రీతిలో ఎటువంటి ఆధారాలు లేకుండా పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. దేశాన్ని బదనాం చేసేందుకు కెసిఆర్ చేస్తున్న ప్రయత్నం ప్రజలకు అర్థమవుతుందన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఇన్నాళ్లు ఆర్టికల్ 370ని అడ్డం పెట్టుకుని జిన్నా రాజ్యాంగాన్ని అమలు చేశారన్న కిషన్‌రెడ్డి కేంద్రనప్రభుత్వం ఆర్టికల్ 370ని తొలగించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేస్తుందన్నారు. దేశమంతా నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు జమ్ముకశ్మీర్‌లో జరగలేదన్నారు. అందుకే ప్రస్తుతం అక్కడ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందన్నారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అమలయ్యేలా చూడటం, అందరికి న్యాయం జరిగేలా పనిచేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ఫాం హౌస్‌లపై పోలీసుల దాడులు

≫ ఎస్ఓటి డిసిపి ఎం.ఎ రషీద్ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఫాం హౌస్‌లలో అక్రమాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంపై సైబరాబాద్ ఎస్ఓటి పో లీసులు తమ పరిధిలో గల 32 ఫాం హౌస్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మొయినాబాద్‌లోని బిగ్‌బాస్ ఫాం హౌస్, జహంగీర్ డ్రీం వా ్యలీ ఫాం హౌస్, శంషాబాద్ పరిధిలోని రిప్లైజ్ ఫాం హౌస్, మేడ్చల్ పరిధిలోని గోవర్ధన్ ఫాం హౌస్‌లలో అక్రమాలను రట్టు చేశారు. బిగ్‌బాస్ జహంగీర్ ఫాం హౌస్, డ్రీం వ్యాలీ ఫాం హౌస్, రిప్లైజ్ ఫాం హౌస్‌లలో అక్రమంగా మద్యం సేవించడం, హుక్కా పీల్చడం వంటివి చేస్తున్నవారిని అరెస్టు చేశారు. గోవర్ధన్ ఫాం హౌస్‌లో పే కాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. బిగ్‌బాస్ ఫాం హౌస్‌లో వాచ్‌మెన్ అబ్దుల్ మజీద్ (35), (ఇతని స్వస్థలం గుల్బర్గ) ఉప్పల్‌కు చెందిన వెటర్నరీ ఉద్యోగి స్వామి (34)లను అరెస్టు చేయగా దీని యజమాని ముత్తవల్లి సాహెబ్ పా రిపోయాడు. జహంగీర్ డ్రీం వ్యాలీ ఫాం హౌస్‌లో దాడుల సందర్భంగా మంగల్‌హాట్‌కు చెందిన షేక్ సాఫియాన్ (29), మహమ్మద్ అఫ్రోజ్ అలి (31), టోలిచౌకికి చెందిన షేక్ ఇస్మాయిల్ (27), మహమ్మద్ నవాజ్ (26), కాలాపత్తర్‌కు చెందిన సయ్యద్ సాదిక్ (28), చింతల్‌కు చెందదిన సయ్యద్ రఫీ (27), బోయిన్‌పల్లికి చెందిన మహమ్మద్ ఇజాజ్ (26), బోరబండకు చెందిన మహ మ్మద్ నదీం (29), సికింద్రాబాద్‌కు చెందిన మహమ్మద్ ఫెరోజ్ ఖాన్ (27), మహమ్మద్ ముస్తఫా (28)లను అరెస్టు చేయగా దీని యజమాని అజర్ పారిపోయాడు. శంషాబాద్‌లోరి రిప్లైజ్ ఫాం హౌస్‌లో జరిగిన దాడిలో కాచిగూడకు చెందిన నిఃల్ (29), ఫాం హౌస్ సూపర్ వైజర్ మహమ్మద్ ఇంతియాజ్ (25), శంషాబాద్‌లోని ఘాంసిమియాగూడకు చెందిన రాజు (29)లు అరెస్టు చేయగా హైటెక్ సిటీకి చెందిన ఫాం హౌజ్ యజమాని హేమంతా పారిపోయాడు. కాగా మేడ్చల్ లోని గోవర్ధన్ ఫాం హౌస్‌పై జరిగిన దాడిలో డిడి కాలనికి చెందిన గోవర్ధన్ రెడ్డి (58), కండ్లకోయ కు చెందిన రాజేష్ (32), రవి (46), కొంపల్లికి చెందదిన మాధవరెడ్డి (55), యంజాల్‌కు చెందిన శ్రీనివాస్ (56), కౌకూర్‌కు చెందిన ప్రకాష్ (63). షాపూర్‌నగర్‌కు చెందిన సాయిలు (46)లు పట్టుబడ్డారు. కాగా దాడుల సందర్భంగా లక్షా మూడు వేల 300 రూపాయల నగదు, పది సెట్ల పేక ముక్కలు, ఏడు సెల్‌ఫోన్లు, పది హుక్కా కుండలు, ఐదు పైపులు, 17 హుక్కా ఫ్లేవర్ కుండ లు, నాలుగు బొగ్గు కుండలు, కొన్ని మద్యం సీసాలు లభ్యమయ్యా యి. కాగా ఫాం హౌస్‌లలో అక్రమాలకు సంబంధించిన సమాచారం వుంటే 9490617444కు సమాచారం ఇవ్వాలని డిసిపి రషీద్ కోరారు.



సోమవారం లక్నోలోని అంబేద్కర్ వర్సిటీలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 15న కొండగట్టుకు సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి13:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కొండగట్టులో పర్యటించనున్నారు. ఈ మేరకు కొండగట్టు పర్యటనకు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. బుధవారం ఉదయం 9 గంటలకు కెసిఆర్ ప్రగతి భవన్ నుంచి బేగంపేటకు బయ ల్దేరుతారు. బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండగట్టుకు చేరుకుంటారు. ఉదయం 9-40 గంటకు సిఎం కెసిఆర్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారు. కాగా, కొనేరు పుష్కరిణి, కొండలరాయుని గుట్ట, సీతమ్మ వారి కన్నీటి ధార, భేతాళ స్వామి ఆలయంతో పాటు తదితర ప్రాంతాలను సిఎం పరిశీలించనున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అధికారులతో కెసిఆర్ సమీక్షించనున్నారు. సమీక్ష ముగిసిన వెంటనే కెసిఆర్‌కు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు. సిఎం పర్యటన ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా పరిశీలించారు.

## వారం - వర్జ్యం

**14-2-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
నవమి రా.02-35; అనూరాధ రా.09-33
వర్జ్యం రా.02-54 ల 04-25
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** సామాన్య ధన లాభాలుంటాయి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడు తుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**కన్య:** శత్రువులు మిత్రులవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం. రుణాలు తీరుస్తారు.

**తుల:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రించలేరు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. రాజీ ధోరణి అలవడుతుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మకరం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉత్సాహంగా గడుపుతారు. గృహ ప్రాప్తి.

**మీనం:** వృత్తి వ్యాపారస్తులకు లాభాలుంటాయి. కుటుంబంలో స్వల్ప తగాదాలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


## సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా జస్టిస్ రాజేశ్‌బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్‌ల చేత సోమవారం ఉదయం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పటివరకూ అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా ఉన్న జస్టిస్ అరవింద్‌కుమార్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు. కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల పదోన్నతితో సిజెఐతో కలిపి సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీల నియామకం పూర్తయింది. ఈ ఇద్దరు న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 31న ప్రతిపాదించగా, కేంద్ర న్యాయశాఖ క్లియరెన్స్ ఇవ్వడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. 1961, ఏప్రిల్ 16న జన్మించిన బిందాల్ మూడేళ్ల 2 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. 1962, జులై 14న జన్మించిన జస్టిస్ కుమార్ నాలుగేళ్ల 5 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు జడ్జిల పదవీ విరమణ వయసు 65 యేళ్లన్నది గమనార్హం.

## సిక్కింలో స్వల్ప భూప్రకంపనలు

### రోడ్లపైకి పరుగుతీసిన జనం
### మూడు రాష్ట్రాల్లో వరుసగా 3 రోజులు..



**యుక్సోమ్, ఫిబ్రవరి 13:** ఈశాన్య రాష్ట్రం సిక్కింలో సోమవారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 4.3గా తీవ్రత నమోదైంది. యుక్సోం పట్ టణంలో భూప్రకంపనలు నమోద య్యాయి. తెల్లవారు జామున 4..15 సమయంలో భూమి స్వల్పంగా కంపించడంతో యుక్సోంలో నిద్రలో ఉన్న ప్రజలు భయంతో రోడ్లపైకి వచ్చారు. యుక్సోమ్‌కు వాయు వ్యంగా 70 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించామని సీస్మాలజీ జాతీయ కేంద్రం(ఎన్‌సిఎస్) తెలిపింది. అయితే, ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారమూ లేదు. ఆదివారం సాయంత్రం అసోం లోనూ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేల్ పై తీవ్రత 4గా నమోదైంది. అసోంలోని నాగోంలో 10 కిలోమీటర్ల లోతున భూ కంప కేంద్రాన్ని గుర్తించారు. శనివారం గుజరాత్‌లోని సూరత్ జిల్లాలోనూ స్వల్ప భూక్రంపనలు నమోదయ్యాయి. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 3.8గా నమోదైంది.

## బీహార్ సిఎం నితీశ్‌కుమార్‌పై దాడి!

**పాట్నా, ఫిబ్రవరి 13:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌పై సోమవారం దాడి జరిగింది. ఔరంగాబాద్ జిల్లాలో సమాధాన్‌యాత్ర సందర్భం గా ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ యువకుడు విరిగిన కుర్చీ ముక్కను సిఎం నితీశ్‌పైకి విసిరేశాడు. అయితే ఆ సమయానికి ఆయన ఆగిపోవడంతో అది పక్కన పడింది. అది గమనించిన ఆయన సిబ్బంది వెంటనే అప్రమత్తమై రౌండప్ చేసి నితీశ్‌ను ముందుకు తీసుకెళ్లారు. దాడికి పాల్పడిన వ్యక్తి వెంటనే అక్కడి నుంచి పరుగు అందుకున్నాడు. సిఎం నితీశ్‌కుమార్ ప్రజలతో మమేకమై మాట్లాడుతుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దాడికి పాల్పడి పారిపోయేందుకు యత్నించిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భద్రతా ఉల్లంఘనలకు గానూ అతనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దాడి యత్నానికి కారణాలు మాత్రం వెల్లడించలేదు.

## రైతు జలపతిరెడ్డి కుటుంబం ఆత్మహత్య మనస్సును తీవ్రంగా కలిసివేసింది

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అడ్వకేట్ వేదింపులు భరించలేక నర్సింగాపూర్ రైతు జలపతిరెడ్డి తన ఇద్దరు ఆడ బిడ్డలను బావిలో వేసి ఆత్మహత్య చేసుకున్న హృదయ విధారకరమైన సంఘటన నా మనస్సును తీవ్రంగా కలిసి వేసిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి సుసైడ్ నోట్, వీడియో కిప్పింగ్ చూసిన తరువాత చాలా భాధంగా ఉందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిజిపిని కలిశామమన్నారు. నర్సింగాపూర్ లాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడా పునరావృతం కాకుండా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని డిజిపి కోరామన్నారు. న్యాయవాది దామోదరరావు మానసిక వేదింపుల వల్ల చనిపోతున్నట్లు సుసైడ్ నోట్ రాయడంతో పాటు సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యలకు పాల్పడినారన్నారు. కేసు నమోదు చేసిన తరువాత జగిత్యాల రూరల్ పోలీసులు ఇప్పటి వరకు తీసుకోలేదన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ భూసేకరణలో భూములు కోల్పోయిన కుటుంబాల్లో జలపతి రెడ్డి ఒకరన్నారు.

## జెఎల్ నోటిఫికేషన్‌లో గెస్ట్ లెక్చరర్లకు వెయిటేజీ ఇవ్వాలి

### గవర్నమెంట్ జూనియర్ కాలేజెస్ గెస్ట్ లెక్చరర్ల సంఘం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసిన జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి అనుభవంను బట్టి వెయిటేజీని ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ జూనియర్ కాలేజెస్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గెస్ట్ లెక్చరర్లకు 12 నెలల వేతనం వర్తింపుపై సీఎం కేసీఆర్ ప్రకటనపై అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ హర్షం ప్రకటించారు. అసెంబ్లీలో ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీలోలన గత 8, 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను ప్రతీ సంవత్సరం ఆటో రెన్యూవల్ చేయాలని, అదేవిధంగా గెస్ట్ లెక్చరర్లకు కన్సాలిడేట్‌గా 12 నెలల వేతనం అమలు చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అసెంబ్లీలో ప్రస్తావించగా దానికి సమాధానంగా సీఎం కేసీఆర్ తప్పకుండా ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు పూర్తివేతనం అమలయ్యేలా చూడాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదేశించడం పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం నేతలు హర్షం ప్రకటించారు.

## స్టాక్ మార్కెట్ నియంత్రణలో సెబీ పటిష్టత..

# నిపుణుల కమిటీ ఏర్పాటుకు కేంద్రం సమ్మతి

- సీల్డ్ కవర్‌లో కమిటీ సభ్యుల పేర్లు
- అదానీ గ్రూప్‌పై సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా కేంద్రం వివరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** అదానీ గ్రూప్ వ్యవహారంలో ఆరోపణల నేపథ్యంలో స్టాక్ మార్కెట్ నియంత్రణ యంత్రాంగం సెబీని పటిష్ఠం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటుకు కేంద్రం అంగీకరించింది. ఈ అంశంపై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారణ జరపగా..కేంద్రం తన నిర్ణయాన్ని తెలిపింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు సెబీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. కమిటీలో ఉండేవారి పేర్లను త్వరలోనే అందజేస్తామని, విస్తృత ప్రయోజనాలరీత్యా సీల్డ్ కవర్‌లో ఇస్తామని మెహతా కోర్టుకు తెలిపారు. కమిటీ విషయంలో ఏదైనా అనుకోని సందేశం బయటకు వెళితే..నిధుల ప్రవాహంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశమున్నదని మెహతా తెలిపారు. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం తలెత్తిన పరిస్థితిపై సెబీసహా ఇతర ఉన్నతస్థాయి సంస్థలు దర్యాప్తు చేపట్టాయని కోర్టు దృష్టికి తెచ్చారు. తదుపరి విచారణను ఈ నెల 17కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.
హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనమైన విషయం తెలిసిందే. ఈ అంశంలో దాఖలైన రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 10న విచారణ ప్రారంభించింది. స్టాక్ మార్కెట్‌లో రూ.లక్షల కోట్లు ఆవిరి కావడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలోని మదుపర్ల సొమ్ముకు భద్రత కల్పించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకు పటిష్ఠమైన యంత్రాంగం ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది.



సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో నిపుణుల కమిటీ వేయాలని కేంద్రానికి సూచించింది.

## రేపటి నుంచి హైదరాబాద్‌లో కొత్త జోన్‌లు, పోలీసుస్టేషన్ల ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు, ట్రాఫిక్‌కు సంబంధించి మూడు డిసిపి, 10 ఎసిపి స్థాయిల్లో కొ త్తగా ఏర్పాటు చేస్తున్న జోన్లు, 13 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు, 13 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, ఐదు మహిళా పోలీసు స్టేషన్లు బుధవారం నుంచి ప్రారంభం కానునా న్నయి. ఈ మేరకు సర్కారు సోమవారం జిఒ విడుదల చేసింది. ప్రస్తుతం నగరంలో శాంతి భద్రతలకు సంబంధించి డిసిపి స్థాయిలో ఐదు జోన్లు వుండగా కొత్తగా మరో రెండు ప్రారంభం కానున్నాయి. ఇదే సమయంలో ట్రాఫిక్ సంబంధించి కొత్తగా మరో డిసిపి రానున్నారు. దీంతో శాంతి భద్రతల విభాగంలో ఇప్పుడున్న ఐదుగురు డిసి పిలతో పాటు మరో ఇద్దరు కొత్తగా చేరనున్నారు. ట్రాఫిక్ విభాగంలో ఇద్దరు డిసిపిలుండగా కొత్తగా మరో డిసిపి రానున్నారు. వీరి తరువాత శాంతి భద్రతల డివిజన్లు 17 వుండగా వీటిని మరో పదింటికి పెంచారు. దీంతో పాటు శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు 13 కొత్తగా అందుబాటులోకి రానున్నాయి. దీంతో శా ంతి భద్రతల పోలీ సు స్టేషన్లు 60 నుంచి 73కు చేరతాయి. వీటితో పాటు ప్రతీ జోన్‌కు ఒక మహిళా పోలీసు స్టేషన్ అందుబాటులో రానుంది. మహిళా పోలీసు స్టేషన్లు ప్రస్తుతం మూ డు వుండగా కొత్తగా వచ్చే వాటితో కలుపుకుంటే వీటి సంఖ్య తొమ్మిదికి చేరతాయి. దీంతో పాటు కొత్తగా 13 ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లు రానున్నాయి. కొత్త పోలీసు స్టేషన్ల వరకు వస్తే తూర్పు మండల పరిధిలో వారాసిగూడ, ఉత్తర మండల పరిధిలో తాడ్‌బండ్, పశ్చిమ మండల పరిధిలో మాసాబ్ ట్యాంక్, రహమత్ నగర్, ఫిలింనగర్,బోరబండ కొత్త జోన్ దక్షిణ, పశ్చిమలో టోలిచౌకి, గుడిమల్కాపూర్, మధ్య మండలంలో దోమల్‌గూడ, లేక్ పోలీసు స్టేషన్, ఖైరతాబాద్, మరో కొత్త జోన్ దక్షిణ, తూ ర్పు మండల పరిధిలో బండ్లగూడ, ఐఎస్ సదన్‌ల పేరిట కొత్త పోలీసు స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్త జోన్లకు, ఎసిపి డివిజన్లకు, మహిళా పోలీసు స్టేషన్లకు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు భవనాల ఎంపిక పూర్తయ్యింది. వీటిని బుధవారం లాంఛనంగా ప్రారంభించి వారం పది రోజుల్లో పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించనున్నారు.

## పర్యాటకరంగ అభివృద్ధిలో విమానయాన శాఖ పాత్ర కీలకం

- ఉడాన్ స్కీమ్‌కు కేంద్రం రూ.2360 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్:
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రపంచంలో ఎక్కడైనా టూరిజం పెరగడానికి విమనయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. విమనయాన రంగంలో భారత్ సాధించిన అభివృద్ధి, తీసుకున్న కీలక నిర్ణయాలను కేంద్ర మంత్రి వెల్లడించారు. ఏవియేషన్ సెక్టార్ టూరిజం, అదేవిధంగా సంస్కృతి పరస్పర మార్పిడికి వెన్నుముక లాంటిందన్నారు. ఈ విషయంలో గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో పౌర విమానయాన శాఖ ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రపంచంలోనే భారత్ మూడో అతి పెద్ద డొమెస్టిక్ విమానయాన రంగాన్ని కలిగి ఉందన్నారు. కరోనా ముందు భారత ఏవిషన్ సెక్టార్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న విమాన రంగంగా ఉందని, 2014 మేలో డొమెస్టిక్ ప్రయాణికుల సంఖ్య ఆరు కోట్లు ఉండగా, 2020లో 14.3కోట్లకు చేరిందన్నారు. 2014 ముందు భారత్‌లో 400 విమానాలు ఉండేవని, 2022 చూస్తే 750 విమానాలకు పెరిగిందన్నారు. గతంలో 74విమానశ్రయాలు ఉండగా 147కి పెరిగిందన్నారు. 2025లోపు 220 విమానశ్రయాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. 2016లో 29 విమాన శిక్షణ సంస్తలు ఉండేవని, 31 మార్చి 2022కి ఈ సంఖ్య 34కు పెరిగిందన్నారు. డిసెంబరులోపు 49 విమానశిక్షన సంస్థలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.
భారత ప్రభుత్వం డ్రోన్ సెక్టార్‌లోనూ సంస్కరణలు చేపట్టిందన్నారు. డ్రోన్ పాలసీ ద్వారా దిగుమతులపై నిషేదం విధించి దేశీయంగా డ్రోన్‌ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా దేశీయ ఉత్పత్తులు పెరుగుతాయన్నారు. కరోనా సమయంలో విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను తీసుకువచ్చేందుకు వందే మిషన్ చేపట్టామన్నారు. ఆపరేషన్ రాహత్ ద్వారా యెమెన్‌లో యుద్ధ సమయంలో 4600 మంది నర్సులను స్వదేశానికి తీసుకురావడం, ఆపరేషన్ గంగ పేరుతో కేంద్రం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారత మెడికల్ స్టూడెంట్స్‌ను తీసుకువచ్చినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో పిపిఈ కిట్లు, మాస్కుల నుంచి అత్యవసర మందుల వరకు గమ్యస్థానాలకు చేర్చడంలో భారత విమానయాన రంగం పోషించిన పాత్ర గురించి కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## బంగ్లాదేశ్ నుండి అక్రమంగా తరలిస్తున్న 24 కిలోల బంగారం పట్టివేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ సోమవారం పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని పట్టుకున్నారు. ఆపరేషన్ ఈస్టర్న్ గేట్‌వే ఆపరేషన్ నిర్వహించి బంగారం అక్రమ రవాణా గుట్టురట్టుచేసింది. బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు భారీగా అక్రమంగా తరలిగిస్తుండగా పశ్చిమబెంగాల్‌లో దాదాపు రూ.14 కోట్ల విలువైన 24 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే బంగారం అక్రమ రవాణా గురించి సమాచారం అందుకున్న డిఆర్ఐఆపరేషన్ గేట్ వే చేపట్టింది. ఇందులో భాగంగా ఇండో, బంగ్లా సరిహద్దుతో పశ్చిమబెంగాల్, అసోం, త్రిపుర రాష్ట్రాల్లో ప్రత్యేకంగా బృందాలతో బంగారం స్మగ్లింగ్ గురించి ఆరా తీసింది. పక్కాగా అందిన సమాచారం మేరకు బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఎనిమిది మందిని గుర్తించారు. ఈ క్రమంలో మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు జరిపి బంగారం అక్రమంగా రవాణా చేస్తుండగా ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని దోలోఖోలా రైల్వేస్టేషన్ నుంచి అసోంలోని బదర్‌పూర్ జంక్షన మీదుగా సీల్దాకు రైలులో ప్రయాణిస్తున్న నలుగురిని పట్టుకున్నారు. వారి నుంచి 18.66 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకంగా తయారుచేసిన నడుము బెల్టుల్లో బంగారు



కడ్డీలను దాచి అక్రమంగా తరలిస్తున్నారు. అలాగే అగర్తలా సమీపంలోని ఇండో, బంగ్లా సరిహద్దు సమీపంలో ఓ వ్యక్తి నుంచి 2.25 కిలోల కోండె బంగారు కడ్డీలు పట్టుకున్నారు. అసోంలోని కరీంగంజ్ వద్ద మరో డిఆర్ఐ బృందం అగర్తల నుంచి సీల్దాకు రైలులో ప్రయాణిస్తుండగా ముగ్గురు వ్యక్తులు పట్టుకుని వారి వద్ద నుంచి రూ.2.03 కోట్ల విలువ చేసే 3.50 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 24.4 బంగారాన్ని స్వాధీనం చేసుకోగా మొత్తం విలువ రూ.14 కోట్లు ఉంటుందని, మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు వివరించింది. ప్రస్తుతం వారిని విచారిస్తున్నట్లు డిఆర్ఐ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో డిఆర్ఐ ఇప్పటివరకు దాదాపు వెయ్యి కిలోల వరకు బంగారాన్ని పట్టుకున్నది.

## అఫ్ఘానిస్థాన్‌లోనూ భూకంపం, 4.3 తీవ్రత

**ఫైజాబాద్, ఫిబ్రవరి 13:** అఫ్ఘానిస్థాన్‌లోనూ సోమవారం ఉదయం స్వల్ప ప్రకంపనలు నమోదయ్యాయి. ఉదయం 6.47గంటలకు ఫైజాబాద్‌లో స్వల్పంగా భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.3గా నమోదైంది. ఫైజాబాద్‌కు ఆగ్నేయంగా 100 కిమీ దూరంలో 135 కిమీ లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. అయితే, ఈ భూకంపం వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలుస్తోంది. కాగా, నెల రోజుల వ్యవధిలో ఆఫ్ఘన్‌లో ఇది రెండో భూకంపం. జనవరి 22న ఫైజాబాద్‌కు ఆగ్నేయంగా 79కిమీ దూరంలో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.

## కౌ హగ్ సమ్మతమేనన్న మమతా దీదీ

### బిజెపిని ఇరుకున పెట్టిన బెంగాల్ సిఎం



**కోల్‌కతా, ఫిబ్రవరి 13:** ప్రేమికుల దినోత్సవం రోజు ఆవులను కౌగించుకోండి అని హిందూ సంస్థలు చేసిన సూచనలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెరైటీగా విరుచుకుపడ్డారు. సోమవారం ఆమె అసెంబ్లీలోఒక ప్రకటన చేస్తూ కౌ హగ్ విజ్ఞప్తి చసిన వారిని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో గాయపడితే ఎవరు దిక్కు అని ఆగ్రహం వ్యకం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని నిండు సభలో కోరారు. ప్రేమికుల దినోత్సవం నాడు కౌ హగ్ చేయమని మమ్మల్ని అడిగారు. సరే అయితే ఆవులు కొమ్ముతో కొడితే ఎవరు బాధ్యత వహిస్తారు. ఈ సాహసోపేతమైన పని చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే దీనికి ముందుగా ఆవును కౌగించుకునే వ్యక్తికి రూ.10లక్షలు, గేదెను కౌగిలించుకునేవారికి రూ.20 లక్షల బీమా బిజెపి ఇవ్వాలి అని మమతా బెనర్జీ అసెంబ్లీలో చెప్పారు. ఈ నెల 14న కౌహగ్‌డే జరుపుకోవాలని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వశాఖ పరిధిలోకి వచ్చే జాతీయ జంతు సంరక్షణ బోర్డు లేఖను విడుదల చేసి విజ్ఞప్తి చేసింది. దీనిపై విమర్శలు రావడంతో మరుసటిరోజే ఈ అప్పీలును ఉపసంహరించుకున్నది. దీనిపై సోషల్ మీడియాలో చాలా మీమ్స్ వచ్చాయి. సరిహద్దులో అమాయకులు బలి అవుతున్నారని సిఎం మమతా బెనర్జీ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యలపై దర్యాప్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక బృందాన్ని కూడా పంపలేదన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, దేశంలో అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావాలని మమత విజ్ఞప్తి చేశారు.

## మల్టీజోన్-2 బాధ్యతల నుంచి ఆర్‌జెడి ఓబిలీరాణి తొలగింపు

### మల్టీజోన్-1 ఆర్‌జెడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగింత

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఇంటర్ విద్యా శాఖలో సంస్కరణల పర్వం కొనసాగు తోంది. ఇప్పటికే పరిపాలన సౌలభ్యం కోసం ఇంటర్ విద్య శాఖలో ఉద్యోగులను బదలీలను చేపట్టిన ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్.. మల్టీజోన్-2 బాధ్యతలు చూస్తున్న ఆర్‌జేడీ ఓబీలీ రాణి నుంచి ఆ బాధ్యతలను తొలగిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పరిపాలన కారణాల రీత్యా బాధ్యతల నుంచి తొలగించినట్టు కమిషనర్ ఉత్తర్వులో పేర్కొ న్నారు. మల్టీజోన్-2 ఇన్‌ఛార్జ్ బాధ్యతలను మల్టీజోన్-1 చూస్తున్న ఆర్‌జేడీ జయప్రద బాయికి అప్పగిస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆర్‌జేడీ ఓబీలీ రాణి స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్(ఎస్ఐవీఈ) బాధ్యతలను చూడాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు అదే బాధ్యతల్లో కొనసాగాలని ఉత్తర్వులో సూచించారు.

## సంక్షేమంపై విదేశీ ప్రతినిధి బృందం పరిశీలన

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను విదేశీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ల్యాటర్ డిసెన్స్ సంస్థ (ఎల్‌డిఎస్) కోరం ఆఫ్ ది 12 ప్రెసిడెంట్ డిటర్ ఎఫ్ ఉక్ డార్ఫ్, ఆసియా ఏరియా ప్రెసిడెంట్ జాన్సన్, ఆసియా ఏరియా మేనేజర్ జాన్ గుట్టి, ఎల్‌డిఎస్ సభ్యులు జితేందర్, శంకర్ లూక్ తో కూడిన ప్రతినిధి బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. ధర్మపురి నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలు, వాటి స్థితిగతులు, అగన్వాడీ కేంద్రాలు తదితర వాటిని సందర్శించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఈ ప్రతినిధి బృందం సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ గురుకులాలు, విదేశీ విద్య, ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర వాటిని గూర్చి మంత్రి వివరించారు. అనంతరం ఈ నెల 18 నుండి మార్చి 3వ తేదీ వరకూ అమెరికాలో నిర్వహించనున్న రూట్స్ టెక్ ఎక్స్‌పో-2023కు హాజరు కావాలని బృందం మంత్రికి విజ్ఞప్తి చేసింది.



మణుగూరులో పాదయాత్రలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి, తదితరులు

# కెసిఆర్ హామీలు ఒట్టి బూటకాలే

- తెలంగాణ సమాజం కెసిఆర్‌ను నమ్మే పరిస్థితి లేదు
- పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారని తెలంగాణ సమాజం కేసీఆర్‌ను నమ్మే పరిస్థితి లేదని హస్తం పార్టీ తప్ప మరే పార్టీ కూడా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి భరోసా ఇవ్వలేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలనాగునైనా కౌగిలించుకుంటాం కాని కల్వకుంట్ల కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ దాపుల్లోకి కూడా రానివ్వమని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గంలో సోమవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. అశ్వాపురం మండలం గొల్లగూడెం నుండి మణుగూరు పట్టణం వరకు 15 కిలోమీటర్ల పాదయాత్రలో రేవంత్‌రెడ్డికి భారీ స్వాగతం లభించింది. మణుగూరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద భారీ జనసందోహం నడుమ ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఆయన ప్రసంగించిన తీరుకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. 12 మంది అమర వీరుల త్యాగాలతో ఆవిర్భవించిన తెలంగాణలో దొరల గడీల పాలన మూలంగా బడుగు, బలహీన వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రేవంత్‌రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. తన పాదయాత్రకు వస్తున్న స్పందనతో కడుపు రగిలిన కేసీఆర్ కుటుంబం తనపై పేలుతున్న అవాకులు, చవాకులకు అతిత్వరలో ప్రజలు బుద్ది చెప్పబోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ కనీసం తన పార్టీ అధ్యక్షుడిగానైనా దళితుడిని పెట్టే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఈ రోజు ఓ దళితుడు అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలన్నారు.
పినపాక నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతుందని మండిపడ్డ రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యేను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల హామీ నెరవేర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇళ్లు తీసుకున్న వారిని మాత్రమే ఓటు అడగాలని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ప్రతి గ్రామంలోనూ తాము ఓట్లు అడుగుతామని చేతనైనే గెలిచి చూపించాలన్నారు. తన ఈ పాదయాత్రలో అడుగడుగున తెలంగాణ ప్రభుత్వ బాధితులు పోడు భూముల కోసం, ముంపు ప్రాంతాల్లో పక్కా ఇళ్ల కోసం ప్రభుత్వ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం అనేక వినతి పత్రాలు ఇచ్చి తమ గోడు వెలిబుచ్చుకున్నారని, వారందరికి రానున్న కొత్త సంవత్సరంలో ఏర్పడబోయే తమ ప్రభుత్వ హయంలో పరిష్కారం దొరుకుతుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.
పోడు సమస్యలపై తాను పాదయాత్రలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మొదలు పెట్టిన వెంటనే లాగు తడిసిన కేసీఆర్ హడావిడిగా అసెంబ్లీలో పోడు భూముల సమస్యకు తొమ్మిది నెలల్లో పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం విడ్డూరంగా ఉందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డంపెట్టుకుని స్థానిక శాసన సభ్యులు అరాచక పాలన కొనసాగిస్తున్నారని కాంతారావును ఇంటి బాట పట్టించడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. పోడు భూముల కోసం పార్టీ మారుతున్నానని ప్రకటించిన కాంతారావు అదే పోడు భూముల కోసం పోరాటం చేసిన గిరిజనులపై అక్రమ కేసులు బాణాయించి జైళ్లలో పెట్టించడం దుర్మార్గమైన చర్య కాదా అని సీతక్క ప్రశ్నించారు. ఈ పాదయాత్రలో మాజీ ఎంపీ పోరిక బలరాంనాయక్, సురేష్‌షట్కర్, మల్లు రవి, సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర తదితరులు పాల్గొన్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E212200460 - Hiring of Data Entry Operators (DEOs)-2 Nos. for working at ERP/IT Office, Hyderabad for a period of Two years - 27.02.2023 - 17:00 Hrs.**

**E032200418 -** Procurement of Anaesthesia work stations with 3 years warranty and 07 years-CMC for use at various SCCL Hospitals - 27.02.2023 - 17:00 Hrs.

**E052200415 -** Procurement of online Ash, Moisture & GCV analyser and Auger Sampler for Quality Management Department-KGM Corporate - 27.02.2023 - 17:00 Hrs.

**E092200453 -** Procurement of RCC Hume Pipes on Rate Contract Basis for two years - 28.02.2023 - 17:00 Hrs.

**E062200462 -** Procurement of 60T Dumpers with Cost CAP Contract for a period of 7 Yrs/31000 Hrs - 01.03.2023 - 17:00 Hrs.

**E062200463 -** Procurement of 28KL Water Sprinklers - 01.03.2023 - 17:00 Hrs.

**General Manager (Material Procurement)**

**NIT/Enquiry No.- Description / Subject / Estimated Contract Value - Last date and time**

CRP/CVL/STPP/TN-77/2022-23, Dt.07.02.2023 - Providing chain link mesh fencing and CC platform around O&M store complex and store office at STPP, Jaipur (V&M), Mancherial District, T.S.-**Rs.1,40,74,266/- 23.02.2023-4:30 P.M.**

CRP/CVL/STPP/TN-78/2022-23, Dt.09.02.2023 - Construction of 1 no. closed shed-II (15mx75m) along with alround CC pavement at Stores area STPP, Jaipur (V&M), Mancherial District, T.S.-**Rs.2,13,47,008/- 27.02.2023-4:30 P.M.**

**General Manager (Civil)**

**PR/2022-23/MP/CVL/82**

**DIPR.No.12500-PP/CL/Advt/1/2022-23. Dt: 13.02.2023**

వార్త

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.

-సర్.డబ్ల్యు.ర్యాలీ

# పేదరికంపై ఇదేనా పోరాటం?

ధనిక, పేదల మధ్య వ్యత్యాసంతగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని, అందుకోసం లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నట్లు పాలకపెద్దలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగం రూపకర్తలు కూడా ఆ కోణంలోనే రాజ్యాంగాన్ని మనకు అందించారు. పాలకులు చెప్తున్నట్లుగా పేద ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు, ఖర్చుపెడుతూనే ఉన్నారు. అయినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశపు మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పుకన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదనే చెప్పొచ్చు. పేదరికం నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయింది. భారత్ చెప్పుకోదగ్గ ప్రగతిని పేదరిక నిర్మూలనలో సాధించలేదని ఆర్థిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వం గతంలో వెల్లడించిన లెక్కల ప్రకారమే పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదలసంఖ్య 33.8 కోట్లు ఉండగా అది 2013 నాటికి 21.18 కోట్లకు తగ్గింది. అంటే 23ఏళ్లలో కొన్ని లక్షల కోట్లు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పిదప 12కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. ఇదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య 75.6 కోట్ల నుండి రెండున్నర కోట్లకు తగ్గిపోయింది. బ్రెజిల్, ఇండోనేషియా తదితర దేశాల్లో కూడా పేదల సంఖ్య అత్యంత గణనీయంగా తగ్గిపోతున్నది. ప్రపంచం మొత్తం పేదల్లో 30శాతంపైగా భారత్‌లోనే ఉన్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికంతోపాటు అసమానత ఆందోళన కలిగించే అంశం. అమెరికా, ఐరోపా, లాటిన్ అమెరికా, ఆసియా దేశాలన్నింటిలోనూ అసమానతలు పెరుగుతున్నట్లు నివేదికల ద్వారా బయటపడుతున్నది. పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో చైనా సాధించిన ప్రగతి నుంచే అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అతికొద్దిమంది సంపన్నుల్లో అత్యధిక పేదలతో భారత్ తీవ్ర అసమానతల దేశంగా నిలుస్తున్నదని ఇటీవల విడుదల అవుతున్న నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు ఈ పరిస్థితికి కారణమనే విమర్శలను తోసిపుచ్చలేం. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. పేదప్రజల సంపద మాత్రం నానాటికి దిగజారిపోయింది. అలాగే ఇటీవల కాలంలో చైనాలోనూ ప్రైవేట్ వ్యక్తుల సంపద అత్యధికంగా పెరిగింది. దానిని నియంత్రించేందుకు డ్రాగన్ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై పోరును ప్రకటించింది. భారత్‌లోనూ 1980లో 290 శాతం ఉన్న ప్రైవేట్‌వ్యక్తుల సంపద 2020 నాటికి 560శాతానికి పెరిగింది. కొవిడ్ కారణంగా ఈ అసమానతలు మరింతపెరిగిపోయాయి. కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సంలో కోట్లాదిమంది జీవనోపాధి కోల్పోయి ఆదాయం లేక అర్థాకలితో అల్లాడిపోతుంటే మరోకపక్క కొందరు సంపన్నులు రోజు వెయ్యికోట్లు ఆదాయం సమకూర్చుకున్నారంటే పరిస్థితి ఎలాఉందో అర్థంచేసుకోవచ్చు. భారత్ ఇప్పటికైనా పేదరిక నిర్మూలనలో పటిష్టమైన విధానానికి శ్రీకారం చుట్టాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, అన్నింటి కంటే ముఖ్యంగా మౌలికవసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి కృషిజరగాలి. అందరికి ముఖ్యంగాగ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లు అయితే పేదరికం, ఆదాయ అసమానతలు కొంతమేరకైనా తగ్గించవచ్చు. భారత్‌లో నేటికి 60 శాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఈ రంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లోనూ, ఉద్యోగాల్లోనూ పెద్దసంఖ్యలో అందించగలదు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, లాభసాటిగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులుచెబుతున్నా ఆచరణలో కన్పించడంలేదు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని కేంద్రం ప్రకటించినా గడువు దాటిపోయినారెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు చేపట్టినా రైతులకు గిట్టుబాటుధర అనేది రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం ఆచరణసాధ్యంకాదని వ్యవసాయ రంగ నిపుణులే అంగీకరిస్తున్నారు. మరొకపక్క భారతీయ కార్మికుల్లో తొంభైశాతం పైగా అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు. పెరుగుతున్నధరలు, జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడంలేదనేది అందరికి తెలిసిందే. ఉద్యోగాల్లో మహిళలవాటా సైతం మాటల్లో కాకుండా చేతల్లో పెంచి చూపించాలి. అలాగే స్వచ్ఛమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్యలోపాలు కూడా పేదలఆరోగ్యం ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఆర్థికంగా కోలుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

శత్రువు బాణాన్ని ఎదుర్కోవడం సులభమే, కానీ స్నేహితుని కత్తిపోటు నుండి తప్పించుకోవడం కష్టం.



డార్కి థామ్సన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాటు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు

### అడ్డంకులు, ఆంక్షలు ఎందుకు?

లోకేష్ పాదయాత్రకు జనం స్పందన లేదంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంమొదలెట్టారు. అదే నిజమైతే పోలీసుల ఆంక్షలు ఎందుకు? పాదయాత్ర, సభలు, సమావేశాలు ప్రజాస్వామ్యంలో భాగం. అది రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కు. ప్రసంగం అయిదు నిమిషాల్లో ముగించాలని మైకు లాక్కోవడం ఎందుకు? విధి నిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుల్ గుండెపోటుతో మరణిస్తే తొక్కిసలాటలో మరణించినట్లు సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తారు? నిజానికి అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. పాలక పక్షం ప్రజాసమస్యలపై దృష్టి పెట్టకుండా అసత్యప్రచారం చేస్తే మరింత నష్టం జరుగుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రభుత్వవైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది. అయితే గ్రామీణస్థాయిలో పేదలకు అందించే వైద్యంనానాటికీ విస్మరణకు గురవుతుండడంబాధాకరం. నేటికీ ఇక్కడిప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా అంబులెన్స్ సౌకర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-రేస్‌తో పెరిగిన హైదరాబాద్ కీర్తి

హుస్సేన్‌సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ కో సంయుక్తంగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఇ-రేస్ పోటీలను విజయవంతంగా నిర్వహించడంతో హైదరాబాద్ కీర్తి అంతర్జాతీయంగా మరింత పెరిగింది. ప్రపంచస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా నిర్వహించిన ఇ-రేస్ పోటీలకు దేశంలోనే తొలిసారిగా భాగ్యనగరం అతిథ్యం ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణం. ఎలక్ట్రిక్ కార్లతో ఈ పోటీలను చూసేందుకు సినీతారలు, ఇతర సెలబ్రేటీలు తరలివచ్చి పోటీలకు వన్నె తెచ్చారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం. ఇందుకు గతకొంత కాలంగా సుప్రీంకోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇందుకు వారిని అభినందించాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలను కూడా భర్తీ చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు. దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. న్యాయవ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రంలో పూర్తిమెజారిటీతో అధికారంలో ఉన్న పాలకులు ఎటువంటి సంకుచిత ఆలోచనలకు, అనుమానాలకు తావివ్వకుండాన్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధాన్యం డబ్బులేవి?

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు నిలిచిపోయాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే సగం ధాన్యం ఉండిపోయింది. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఇంకా నూర్చవలసిన కుప్పలు కూడా రైతులు అలాగే ఉంచేశారు. రోజులు గడచిన కొద్దీ ధాన్యమంతా ఎలుకలపాలు అవుతోంది. మరోవైపు అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్నా డబ్బురాని దుస్థితి నెలకొంది. తీసుకువచ్చిన రుణాలకు రోజురోజుకువడ్డీ భారం పెరిగిపోతున్నాయి. ఈ పాలకుల అసమర్థ పాలనతో రైతులపరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నపాడెం, ఏలూరుజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పనిచేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలనే సంకల్పంతో, వారి సమస్యలను అర్థంచేసుకున్న మాతృభాషాభిమాని, కవి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2018 ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్నిఇచ్చింది. అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది. జీవో2, 3లను కూడా జారీచేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీవిరమణ చేస్తున్న భాషాపండితుల కలను సాకారంచేసేదిశగా తెలంగాణప్రభుత్వంచర్యలు చేపట్టాలి.

-యాదవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

**రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది.**



డా.సంగని మల్లేశ్వర్

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు, వైద్యం, విద్యావ్యాప్తి, ఇతర వేటి పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్రంలో ప్రయారిటీ కాలేదు. మిలిదశ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన కేజి టు పిజి హామీకి కట్టుబడి నిర్మించిన 'మన ఊరు-మన బడి' తొలి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 700 పాఠశాలలను ఒకేరోజు ప్రారంభించడం సంతోషకరం. విద్యార్థులు పలకతో వచ్చి పట్టాతో ఇంటికి వెళ్లే విధంగా నాడు మహాత్మాజ్యోతిరావు పూలే బహుజనులకు విద్య లేకపోవడం ప్రధాన కారణం అనే సత్యాన్ని గుర్తించి విద్యాభివృద్ధికి కృషి చేస్తే నేడు ముఖ్యమంత్రి భావితరానికి బతుకునిచ్చే గురుకులాలు స్థాపించి తరతరాలు గుర్తించే బీజమై అక్షరజ్యోతిని వెలిగించేందుకు అధునాతన హంగులతో ఒకే చోట జ్ఞాననిధి ఏర్పాటుచేశారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు- మన బడి' బుడిబుడి అడుగులు వేస్తున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో రూ.11.50 కోట్ల వ్యయంతో నిర్మించారు. గుణాత్మక మార్పుకు ఒడిగట్టి భావిభారత సరస్వతి పుత్రులకు వెలుతురునిచ్చే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బాలికల గురుకులాలు తీర్చిదిద్ది, జీవితగమ్యానికి దారిచూపిన కేజీ టు పిజి సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యాప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేయడం వల్ల సర్కారు బడి వద్దు అనే రోజులు పోయి సర్కారు బడి ముద్దు అనే రోజులొచ్చాయి. విద్యారంగంలో కేసిఆర్ సమూల మార్పులు తెచ్చారు. ఒకతరం చదివితే ఇక ఆ సమాజానికి తిరుగులేదని నమ్మి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనితో తెలంగాణ సర్కారు బడులకు ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వ గురుకులాల్లో అడ్మిషన్ల కోసం పెరుగుతున్న పోటీ ఇందుకు నిదర్శనం. మన ఊరు- మన బడి కోసం తొలివిడతలో భాగంగా ఎంపికచేసిన పాఠశాలలు 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించబడ్డాయి. అందులో భాగంగా ఇటీవల ఆరెకరాల విస్తీర్ణంలో ప్రారంభించిన గంభీరావు పేట కేజి టు పీజి క్యాంపస్ కార్పొరేట్ విద్యాసంస్థలను అధిగమించింది. మొత్తం 70 తరగతి గదుల్లో 3500 మంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో అభ్యసించేందుకు ఆధునిక హంగులతో



ఎడ్యుకేషన్ హబ్‌లా ఈ సముదాయం నిర్మించబడింది. 'మన ఊరు- మనబడి' అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా ప్రజలు కూడా భాగస్వాములై ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కెటిఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పిలుపునిచ్చారు. భాగస్వాములను చేసేందుకు ఆకర్షితమైన ఆఫర్ ఇచ్చింది. ఒక ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు రూ. ఒక కోటి, అంతకుమించి ఆర్థిక సహాయంచేస్తే దాతలు సూచించిన పేరును ఆ పాఠశాలకు, రూ.10 లక్షలకుపైగా సహాయం అందిస్తే దాతలు సూచించిన పేరును ఒక తరగతి గదికి పెట్టుకొని సార్థకం చేసుకోవాలని తెలంగాణప్రభుత్వం ఆహ్వానించింది. నిన్న,మొన్నటి దాకా శిథిలావస్థలో కునారిల్లిన పాఠశాలలు సైతం నేడు అధునాతన హంగులతో కొత్త సొగసును సంతరించుకుంటూ, రాష్ట్రం అంతటా అసలు, సిసలైన సరస్వతీ నిలయాలుగా మారుతున్నాయి. విద్యాప్రమాణాలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం తొలిగా గురుకులాలకు శ్రీకారం చుట్టింది. మన ఊరు- మన బడి అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుతమైన పథకం. వచ్చిన ఆదరణతో కొత్త ఒరవడి 'మన ఊరు-మనబడి' కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయడమే సర్కారు ఉద్దేశం. మానవ జన్మకు ఇంకేం కావాలి. తనకు జన్మనిచ్చిన ఊరుకు ఏమైనా చేద్దామనే ఆలోచన అందరికి రాదు. ఒకవేళ జన్మసార్థకత చేసుకోవడానికి కొన్నిసార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకదు. బతుకు తెరువు కోసం విదేశాలకు వెళ్లి నాలుగు పైసలు కూడపెట్టుకున్నాకా తనకు ఓనమాలు నేర్పిన బడి అనే దేవాలయంలో పూజలు చేద్దామంటే సమయం కుదరదు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 2021 బడ్జెట్ సమావేశాల్లో కొత్త పథకాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లుఖర్చు చేయనున్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను కెసిఆర్ ప్రభుత్వం కల్పించింది. 2023-24 వార్షిక బడ్జెట్ మొత్తంలో విద్యారంగానికి 10.2 శాతం నిధులు, 29,616 కోట్లు కేటాయించి కెసిఆర్ చిత్తశుద్ధిని చాటుకున్నారు. ●

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రజానుకూలమేనా?



శ్రీనివాస్ గుండోజు

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమే. రాజులు కారనే అక్షర సత్యాలను నేటి పాలకులు మరచిపోతున్నట్టు కనిపిస్తోంది. కేంద్రంలోని సర్కార్ తీరు చూస్తుంటే ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ, వాటాల అమ్మకాలు, ఒకరిద్దరు కార్పొరేట్ బడాబాబుల అర్హతలేని కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టులు అప్పగింత, అంబానీ, అదానీలకు అప్పనంగా జాతి సంపదను దోచిపెట్టడాలు, కార్పొరేట్ శక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవసాయ సాగుచట్టాల రూపకల్పన, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, ఆహార పదార్థాలపై అంత్యక్రియలపై జిఎస్టీ వడ్డింపులు లాంటి నిర్ణయాలపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పాలకులు ఆయా ప్రభుత్వ నిర్ణయాలపై, చట్టాలపై ఆరోపణలకు, విమర్శలకు స్పందించకపోవడం నిజంగా శోచనీయం. ఈ తీరుతో కేంద్రప్రభుత్వానికి సామాన్య ప్రజలు, విద్యావంతులు, మేధావులు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇక అదానీ షేర్లపై హిండెన్‌బర్గ్ సంస్థ వెల్లడించిన సంచలన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నప్పటికీ, అదానీ నష్టపోతే దేశంలోని ప్రజలు ఇన్వెస్ట్ చేసిన ఎల్ఐసి, ఎసిబిఐ లాంటి సంస్థలు నష్టపోవాల్సిన విధంగా పరిస్థితులు తయారయ్యాయనే విషయాలపై సైతం కేంద్రం ఇప్పటివరకు స్పందించకపోవడం, అదానీ చేస్తున్న ఆర్థిక కుంభకోణాలకు కేంద్రం ఫుల్ సపోర్టు ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. 2009 నాటి సత్యం కుంభకోణాన్ని ఓసారి పరిశీలిస్తే లేని లాభాలు ఉన్నట్లు చూపించి 8వేల కోట్ల మోసానికి పాల్పడ్డ సత్యం రామలింగరాజుకు కోర్టు ఏడుయేళ్ళ జైలు శిక్ష వేసి 14 ఏళ్లపాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి అడుగు పెట్టకుండా రామలింగరాజుపై నిషేధాజ్ఞలు విధించింది. అప్పట్లో సత్యం స్కాం మాత్రమే దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణం. కానీ ఇప్పుడు ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ స్కామ్‌ను బయటపెట్టింది. సమ న్యాయం పాటించి కోర్టులు శిక్షవేస్తే అదానీకి 700 ఏళ్ల శిక్ష పడుతుందని ఆర్థిక విశ్లేషకుల అంచనా. మరి కేంద్ర ప్రభుత్వం అదానీ చేసిన అతిపెద్ద ఆర్థిక కుంభకోణంపై విచారణ చేపట్టి శిక్షించగలదా? అంటే ఖచ్చితంగా 'నో' అనే చెప్పాలి. ఎందుకంటే కేంద్రప్రభుత్వం అదానీకి ఎలా సహకరిస్తూ వస్తోందో అదానీ కోసం చట్టాలను, నిబంధనలను మారుస్తూ జాతి సంపదను అదానీకి దోచిపెడుతోందో పలువురు ఆర్థిక నిపుణులు పలు సందర్భాల్లో చేసిన విమర్శలకు కేంద్రం జవాబు ఇవ్వని పరిస్థితులను పరిశీలిస్తే అర్థమవుతుంది. అదానీ వ్యవహారానికి సంబంధించి అదానీకి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఫలితంగా అదానీ అక్రమంగా ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలు పొందడం, కేవలం గడచిన మూడేళ్లలోనే ప్రపంచ కుబేరుల పంచన అదానీ చేరడం జరిగిందని పలువురు మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు ఆయా మేధావులు, విశ్లేషకులు వెలువరుస్తున్న విషయాలను చూస్తే వారి ఆరోపణల్లో నిజాలు ఉన్నాయనే భావన కలుగుతుంది. 2018లో అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం లాంటి ఆరు విమానాశ్రయాలను కేంద్రం ప్రైవేట్‌పరం చేయాలని నిర్ణయించినప్పుడు ఇందులో నాలుగు విమానాశ్రయాలు మంచి లాభాల్లో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం జరిగింది. ఆయా నిబంధనలతో ముఖ్యంగా విమానాశ్రయం బిడ్డింగ్‌లో పాల్గొనే సంస్థ గతంలో విమానాశ్రయాలను నిర్వహించిన అనుభవం కలిగి ఉండాలి. ఒకే సంస్థకు రెండు విమానాశ్రయాలను కేటాయించకూడదు. అలాగే 30 ఏళ్లకు మించి విమానాశ్రయాలను లీజుకు ఇవ్వకూడదు. కేంద్రం నీతి ఆయోగ్ నిబంధనలను పాటించినట్లయితే అదానీ కంపెనీకి ఒక్క విమానాశ్రయాన్ని సైతం కట్టబెట్టే అవకాశమే లేదని విశ్లేషకులు తెలుపుతున్నారు. కానీ 2019లో ఒకటికాదు, రెండు కాదు ఏకంగా ఆరు విమానాశ్రయాలను, 30 ఏళ్లు కాదు ఏకంగా 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అప్పచెప్పేసింది. గత విమానాశ్రయాల బిడ్డింగ్‌ల విషయాలను తరచిచూస్తే, విమానాశ్రయాలను నిర్వహించడంలో విశేష అనుభవం కలిగిన జిఎంఆర్ కంపెనీ తాము ఢిల్లీ, ముంబై రెండు ఎయిర్పోర్ట్‌లను నిర్వహిస్తామని అడిగినప్పటికీ ఒకే కంపెనీకి రెండు ఎయిర్‌పోర్టులు ఇవ్వరాదనే డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ నిబంధనలను అనుసరించి జిఎంఆర్ ప్రపోజల్‌ను తిరస్కరించిన సందర్భాలున్నాయి. ఒక్క విమానాశ్రయాలే కాదు అదానీ సొంతం చేసుకున్న ఏ ప్రభుత్వరంగ సంస్థ అమ్మకం, కొనుగోలు తీరును పరిశీలించినా అదానీ కోసం కేంద్రం చట్టాలను, నిబంధనలను సవరించి, తుంగలోతొక్కేసి ఏవిధంగా జాతి సంపదను అదానీకి కట్టబెడుతూ వెళుతున్నాదో అర్థమవుతుంది. సామాన్యులపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను భారం వేస్తూ, దేశంకోసం దేశభక్తి పేరుతో తన తప్పిదాలను ఏవిధంగా సమర్థించుకోగలదో కేంద్రం దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ●

# ఆర్థిక సవాళ్లతో సతమతమవుతున్న పాకిస్థాన్

డా.ఎ.కుమారస్వామి

పాకిస్థాన్‌లో రోజురోజుకు దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థ ఒకవైపు, వరదల కారణంగా మూడోవంతు భూభాగం తీవ్రంగా దెబ్బతిని పంట ఉత్పత్తి చేసే భూ కమతాలు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మతతత్వ, ఉగ్రవాదంతో ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేసిన పాకిస్థాన్ నేడు అదే ఉగ్రవాద చర్యలతో ఆర్థికవ్యవస్థ క్షీణించి అస్థిరపాలన పర్యవసానంగా కనీసం ప్రజలకు తినడానికి తిండి కూడా అందించలేని దౌర్భాగ్యమైన స్థితి. మరోవైపు బెలూచిస్థాన్ ప్రాంత ప్రజలు భారత్‌లో చేరతామని పాక్‌కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ పరిస్థితి శ్రీలంకలో ఉన్న సంక్షోభాన్ని తలపిస్తుంది. వీటన్నింటికితోడుగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి రుణం పొందే అవకాశం కష్టతరంగా మారింది. అణ్వస్త్ర దేశంగా విర్రవీగే పాకిస్థాన్ నేడు అప్పులకోసం విదేశాల ముందు మోకారిల్లాల్సిన పరిస్థితి దాపురించింది అంటూ ఏకంగా పాకిస్థాన్ ప్రధాన మంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలు పాక్ దుస్థితికి తార్కాణం. దక్షిణాసియా దేశమైన పాకిస్థాన్ భారతదేశం కంటే ఒక రోజు ముందు స్వాతంత్య్రం సాధించింది. పాకిస్థాన్ సారవంతమైన నేలను కలిగిన దేశం. స్వాతంత్య్రానంతరం రాజ్యాంగాన్ని, పాలన వ్యవస్థను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చింది. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో బియ్యం,గోధుమలు, వంట గ్యాస్ వంటి కనీస అవసరాల కోసం ప్రజలు ఘర్షణ పడుతున్న సంఘటనలు ప్రసార మాధ్యమాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాకిస్థాన్‌లో 2022తో పోలిస్తే 2023 జనవరి నాటికి విపరీతంగా ధరలపెరుగుదలతో ప్రజలకు పూటగడవడమే కష్టంగా మారి, నిత్యావసరాల సరుకుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గత సంవత్సరం గ్యాస్ సిలిండర్ ధర రూ. 2373 ఉండగా, ఈ సంవత్సరం జనవరి నాటికి రూ.2680కి చేరింది. పెసరపప్పు కిలో రూ.172 ఉండగా నేడు రూ.260, కిలో చికెన్ రూ.203 ఉండగా, నేడు రూ.366కు పెరిగింది. గత సంవత్సరం డజన్ అరటిపండ్లు రూ.83 దగా ఈ సంవత్సరం రూ.120కి పెరిగింది. 20కిలోల గోధుమపిండి ధర రూ.1112 ఉండగా ఈ ఏడాదికి రూ.1812కు చేరింది. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు 10.19 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరడంతో మూడు వారాలకు సరిపడా దిగుమతులను మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 50 శాతానికిపైగా క్షీణించాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ శాతం రక్షణ రంగానికి ఖర్చు చేస్తోంది. దీంతో ప్రస్తుతం పాకిస్థాన్ ద్రవ్యోల్బణం రేటు 28.7 శాతంగా ఉంది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక సహాయం కోసం యూఏఈ, సౌదీ అరేబియా లాంటి దేశాల వైపు చూస్తోంది. పాకిస్థాన్‌లో 2010నుంచి 2020 వరకు ఎకనామిక్ గ్రోత్ కేవలం 1.5శాతం మాత్రమేఉంది. పాకిస్థాన్‌కు అప్పులు కూడా పుట్టడం లేదు. తమది చెప్పుకోవడానికి అణ్వస్త్ర దేశమైనా అప్పుల కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్వయంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వాపోయారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో మిత్రదేశాల నుంచి మరిన్ని రుణాలను అడగాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గత 70ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కోలేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విదేశాల



నుంచి అప్పులు తీసుకోవడం పరిష్కారం కాదన్న షహబాజ్ షరీఫ్ ఆ తర్వాత రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,పాకిస్థాన్‌కు రుణాలను మంజూరు చేస్తూ ఆదుకుంటున్నాయి. పాకిస్థాన్ పెంచి పోషించిన తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారారు. తాలిబన్లు పాకిస్థాన్‌కు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ ఫక్తున్‌ఖ్వా, బెలూచిస్తాన్, పంజాబ్ లాంటి ప్రదేశాల్లో సైన్యం, పోలీసు టార్గెట్‌గా పనిచేస్తూ అనేక ఉగ్రవాద సంస్థలను తమలో కలుపుకుని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవలసిన మరో అంశం ఏంటంటే పాకిస్థాన్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీలను తాలిబన్లు తమ సంస్థలో విలీనం చేసుకున్నట్లు కూడా పాకిస్థాన్ నిఘావర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ స్థానిక యువకులను తాలిబన్లు సైన్యంలో చేర్చుకుంటూ, ఆయుధ శిక్షణ కూడా అందిస్తుంది. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం తాలిబన్లు తమను కఠినంగా అణచివేస్తారని భయాందోళనకు గురి అవుతుంది. ఒకవేళ తాలిబన్ల మీద పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే ఎదుర్కోలేని దుస్థితి నెలకొంది. అఫ్ఘానిస్థాన్ దగ్గర నాటో దళాలకు చెందిన సుమారుగా 22వేల వాహనాలు, వీటితోపాటుగా అమెరికా సైన్యం దాదాపు 64వేల మిషన్ గన్స్‌ను అఫ్ఘాన్‌లోనే వదిలివెళ్లారు. ఎం16, ఏ47 రకానికి చెందిన ఆయుధాలు సమారుగా మూడు లక్షలకుపైగా అఫ్ఘాన్‌లో ఉన్నట్లుగా సమాచారం. కాబట్టి ఇంత ఆధునికమైన ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన తాలిబన్ల మీద పాకిస్థాన్ సైన్యం ఏవిధంగా విజయం సాధించగలదు? తినడానికి తిండి లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎదిరించగలరా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గణాంకాల ప్రకారం కేవలం 68శాతం మంది పిల్లలుమాత్రమే ప్రాథమిక విద్యను పూర్తి చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వీటితోపాటుగా ప్రపంచంలోనే అతి తక్కువగా అక్షరాస్యత కలిగినదేశం. అక్కడ 34.8శాతం మిలిటెంట్లవైపు ఆకర్షిస్తున్న హక్కానీ యూనివర్సిటీలు కాకుండా పూర్వవైభవం తీసుకొచ్చి యువతను దేశాభివృద్ధికి పాల్పడేవారిలా విద్యావ్యవస్థను తీసుకొచ్చి అందరికీ విద్యను అందించాలి. విద్య వైపు మళ్లించి వారిని అత్యున్నత పౌరులుగా తీర్చిదిద్ది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లయితే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది. భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరచుకోవటమే పాక్‌కి మేలు అంటూ పాకిస్థాన్ రక్షణనిపుణులు ప్రభుత్వానికి సలహాఇస్తున్నారు. దీంతోనే పాకిస్థాన్ శ్రేయస్సు ముడిపడి ఉంది అంటున్నారు. స్వాతంత్య్ర కాలం నుంచి కాశ్మీర్ విషయంలో కాశ్మీర్ పాకిస్థాన్‌దే అంటూ నానా యాగి చేసిన పాకిస్థాన్ కాశ్మీర్ అంశంపైనా సామరస్యపూర్వకంగా ఒక నిర్ణయానికి రావాలి. తద్వారా రెండుదేశాలు అభివృద్ధి సాధిస్తాయని పాక్ ఉపదేశించే వచనం అందుకుంది. భారత్‌తో మూడుయుద్ధాల్లో తలపడ్డ వాటివల్ల కష్టాలు, పేదరికం, నిరుద్యోగం మిగిలాయి. మూడు యుద్ధాలతో ఇప్పుడు తాము పాఠాలు నేర్చుకున్నాం అన్నారు. ఇప్పుడు శాంతియుతంగా జీవించాలని అనుకుంటున్నామని కాశ్మీర్‌వంటి సమస్యలపై భారత ప్రధాని మోడీ నిజాయితీగా చర్చలు జరపాలని పాక్ ప్రధాని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌లోని ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా రాజకీయ అనిశ్చితి కారణంగా ఏ ప్రభుత్వం కూడా సంవత్సరాలు కొనసాగే పరిస్థితి లేదు. పైగా ఆర్మీ జనరల్స్ పాలనలో జోక్యం పాకిస్థాన్ పాలనా వైఫల్యానికి ఒక కారణంగా భావించవచ్చు. ఇమ్రాన్‌ఖాన్ పాలన కాలంలోనే ఆర్థిక వ్యవస్థ కట్టడి కోసం ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది. ఏకంగా ప్రభుత్వం వాహనాలను, అమెరికాలోని పాకిస్థాన్‌కు చెందిన విలువైన భవనాన్ని అమ్ముకోవడం ఈపరిస్థితికి పరాకాష్ఠగా చెప్పవచ్చు. 1971 సంవత్సరంలో ఏకంగా బంగ్లాదేశ్ స్వాతంత్ర కోసమే కృషి చేసిన దేశం మనది. భారతదేశం సర్వేజనా సుఖినోభవంతు కోరుకుంటోంది. ప్రపంచ శాంతికి కృషి చేస్తోంది. కాబట్టి ఇప్పటికైనా పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకుని నిజంగా నేర్చుకున్నట్లయితే కాశ్మీర్ విషయాన్ని ముందుకు వచ్చి ఖచ్చితంగా అది భారత భూభాగానికి అందించాల్సిన అవసరం ఉంది. ●



# జిఎస్‌టి పరిహారం జాప్యంలో రాష్ట్ర ప్రభుత్వాలదే లోపం

## ఎజి సర్టిఫికెట్ ఇస్తే..బకాయిలు చెల్లిస్తాం

## 2017-18 నుంచి కేరళ ఆ సర్టిఫికెట్లు ఇవ్వలేదు

## ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** జిఎస్‌టి పరిహారం చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందంటూ ప్రతిపక్షాల అధికారంలో ఉన్న పలు రాష్ట్రాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివరణ ఇచ్చారు. సోమవారం ఈ అంశంపై లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు అకౌంటెంట్ జనరల్ (ఎజి) సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్లే జిఎస్‌టి పరిహారం చెల్లింపు ఆలస్యమవుతోందని ఆమె వెల్లడించారు. 2017..18 నుంచి కేరళ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికెట్ సమర్పించలేదని ఆమె గుర్తు చేశారు. గతేడాది మే 31 వరకు అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లమేర జిఎస్‌టి పరిహారం విడుదల చేశామని ఆమె తెలిపారు. జిఎస్‌టి పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్టప్రకారం జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుందని తప్ప..కేంద్ర ప్రభుత్వం కాదని ఆమె అన్నారు. జిఎస్‌టి చెల్లింపులకు ఎజి ధ్రువీకరణ పత్రం తప్పనిసరని ఆమె తెలిపారు. ఒకేళ ఆ సర్టిఫికెట్ పొందడంలో ఆలస్యం జరిగితే..అది ఎజికి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, అది వారే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరగడం వల్ల జిఎస్‌టి పరిహారం బకాయి పడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంలో కేరళఎంపి ఎన్‌కెరామచంద్రన్ అనుబంధ ప్రశ్న సంధించగా, రాష్ట్ర ప్రభుత్వంతో ఓసారి కూర్చొని ఎజి సర్టిఫికెట్ పంపించాలని కోరాలని ఆమె సూచించారు. ఆ సర్టిఫికెట్ స్వీకరించాక బకాయిలన్నింటినీ క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడు ప్రభుత్వం 2017-18కి ఎజి సర్టిఫికెట్ ఇచ్చాక నిధులు విడుదల చేశామని ఆమెగుర్తుచేశారు. తమిళనాడువిషయంలోనే 2020-21కి రూ.4223 కోట్ల పరిహారానికి ఎజి సర్టిఫికెట్లు రాగా, కొన్ని వివాదాలు ఉన్నప్పటికీ ప్రాసెస్ చేశామని, బకాయిలను క్లియర్ చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 82, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,84,200

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 82 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,200కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,610మంది కోలుకోగా 1837మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753కు చేరినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగామరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 81,37,294కిచేరగా,79,88,788మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,30,136కిచేరింది.అందులో 67,57,314మంది కోలుకున్నారు.71,579మందిమరణించారు.కర్నాటకలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 40,73.197కిచేరింది.అందులో40,32,751మందికోలుకున్నారు.40,309 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,94,728కి చేరింది. అందులో 35,56,632మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# జమ్ముకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్ కొట్టివేత



**శ్రీనగర్, ఫిబ్రవరి 13:** జమ్ముకశ్మీర్ రాష్ట్రంలో చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు చెల్లుబాటును సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం పరిధిలో శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్, సంబంధిత ప్రక్రియ చెల్లుబాటును ప్రశ్నిస్తూ శ్రీనగర్ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓకాతో కూడిన ధర్మాసనం విచారించింది. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, జమ్ముకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్విభజన చేయడంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల విచారణపై తాజా తీర్పు ప్రభావం ఉండదని పేర్కొంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ బిజెపికి అనుకూలంగా చేశారన్న ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో ఈ తీర్పు వెలువడింది. 2026కి ముందు దేశంలో ఎక్కడా కూడా నియోజకవర్గాల పునర్విభజన చేయడం కుదరదని, కనుక ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగం కింద చెల్లుబాటు కాదని పిటిషనర్లు హాజీ అబ్దుల్ ఘని, మహమ్మద్ అయూబ్ మట్టో పేర్కొన్నారు. దేశంలో నియోజకవర్గాలను 1971 జనాభా లెక్కల ప్రకారం చేశారని, 2026 వరకు దీన్ని మార్చడానికి లేదని వాదించారు. 2019లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన జమ్ముకశ్మీర్ పునర్విభజన చట్టం కింద డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. జమ్ముకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ గతేడాది మేలోనే పూర్తికావడం విశేషం. నూతన జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో 114 సీట్లు ఉంటాయి. ఇందులో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు 24 స్థానాలు కేటాయించారు. ఇవి పోను 90 స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుఓల జమ్ము ప్రాంతానికి 43 ఇవ్వగా, కశ్మీర్ ప్రాంతానికి 47 కేటాయించారు.

# మార్చి 13కు రాజ్యసభ వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయడంతో పాటు కాంగ్రెస్ ఎంపీ రజనీ పాటిల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ విపక్షపార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ నిరసనల సరవనం సోమవారం కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో సభను మార్చి 13 వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్ష ఎంపీల నిరసనలు కొనసాగాయా. రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు చైర్మన్ అనుమతి ఇవ్వాలంటూ ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టడంతో చైర్మన్ అందుకు అంగీకరించారు. దీన్ని వ్యతిరేకిస్తూ అధికార పార్టీ సభ్యులు కూడా నినాదాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఖర్గే చేసిన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఇలా అధికార, విపక్ష ఎంపీల నినాదాలు చేయడంతో పాటు పలువులు ఎంపీలు పోడియం ముందు నిరసన చేపట్టారు. ఇలాసభ్యుల ఆందోళనల నడుమ సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ, సభా కార్యకలాపాలను అడ్డుకున్నందుకు విపక్షనేతలు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రకారం బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగను న్నాయి తొలి విడతలో భాగంగా జనవరి 31న మొదలైన ఈ సమావేశాలు నేటి వరకు కొనసాగాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ 2023- 24ను ప్రవేశపెట్టాయి. అయితే కొంత విరామం తర్వాత రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 13న తిరిగి ప్రారంభమవుతాయి.

# 35 వేలు దాటిన భూకంప మృతులు

## 90 వేలమందికిపైగా గాయాలు, 4.7 తీవ్రతతో మరోసారి టర్కీలో ప్రకంపనలు





**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 13:** టర్కీ, సిరియాల్లో 7 రోజుల క్రితం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఈ నెల 13 వరకెల్లా 35 వేలు దాటింది. టర్కీలో 31,643మంది, సిరియాలో 3581 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తం 35,224మంది మరణించారు. మరో 90 వేలమందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఒక్క టర్కీలోనే గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటింది. శవాలను ఖననం చేయడానికి టర్కీలోని భూకంపప్రాంతాల్లోని శ్మశానాల్లో బుల్డోజర్లు, పొక్లెయిన్లు నిరంతరం పని చేస్తున్నాయి. భూకంపం సంభవించి ఆదివారానికి 6 రోజులు గడిచినా..శిథిలాల నుంచి ఇంకా కొందరు ప్రాణాలతో బయటపడ్డారు. హతాయ్ ప్రావిన్స్‌లో ఓ గర్భిణీని గుర్తించిన సహాయక సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలించారు. అదియామన్ నగరంలో ఇద్దరు చిన్నారులను శిథిలాల నుంచి సజీవంగా కాపాడారు. వీరిలో ఒకరు ఆరేళ్ల బాలుడు కాగా, మరొకరు బాలిక. కిరిఖాన్ నగరంలో 88 యేళ్ల వృద్ధురాలిని రక్షించినట్లు టర్కీ, జర్మనీ సహాయక బృందాలు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు థర్మల్ కెమెరాలులాంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. భారీ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం నుంచి కోలుకోవడానికి ఈ రెండు దేశాలకు ఎంత సమయం పడుతుందన్నది చెప్పలేని పరిస్థితి. భూకంపం ధాటికి కుప్పకూలిన వేలాది భవనాల శిథిలాల కింద ఇంకా ఎవరైనా సజీవంగా ఉన్నారా.? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. శిథిలాల తొలగింపు పూర్తయినపుడే ప్రాణ నష్టం గురించిన స్పష్టత వస్తుంది. ఈ భూకంపం నుంచి బతికి బయటపడినవారిలోనూ లక్షలాదిమంది నిరాశ్రయులుగా మారారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. తక్షణం వారికి కనీస వసతులు కల్పించే పనిలో టర్కీ ప్రభుత్వంతోపాటు ప్రపంచ దాతృత్వ సంస్థలు నిమగ్నమయ్యాయి. మరోవైపు సిరియా పరిస్థితి కాస్త భిన్నమైందన్నది గమనార్హం. టర్కీతో పోలిస్తే భూకంపం వల్ల జరిగిన ప్రాణ నష్టం తక్కువే అయినా..ఆ దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం మరో సమస్య. కొన్ని ప్రాంతాలు ఇంకా తీవ్రవాదుల ఆధీనంలోనే ఉన్నాయి.

**టర్కీలో మళ్లీ భూకంపం, తీవ్రత 4.7:** టర్కీలో మొదటి ప్రకంపనలు వారం రోజుల క్రితం(గత సోమవారం) రాగా, తాజాగా ఆదివారం అర్ధరాత్రివేళ పలు చోట్ల భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7గా ప్రకంపనలు నమోదయ్యాయని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. దక్షిణ టర్కీ నగరం కహ్రామన్మరాస్ సమీపంలో 15.7 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.

# రాహుల్‌గాంధీకి లోక్‌సభ సెక్రటేరియట్ నోటీసు

## రేపటిలోగా పార్లమెంట్‌కు వివరణ ఇవ్వాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌కు తప్పనిసరిగా క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి నిశికాంత్‌దూబే సోమవారం అన్నారు. లేదంటే లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీ తన సీటు కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఇద్దరు బిజెపి ఎంపిలు దూబే, ప్రహ్లాద్‌జోషి అధికార ఉల్లంఘన నోటీసు దాఖలు చేశారని, దానికి సమాధానం పార్లమెంట్‌కు నివేదించాలని ఆదివారం లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌గాంధీని అడిగింది. దీనిపై బుధ వారం కల్లా సభలో స్పందించాలని లోక్‌సభ సెక్రటేరియట్ కోరింది. బిజెపి ఎంపి దూబే మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్‌కు నోటీసు ఇవ్వ కుండా ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ అటువంటి ఆరోపణలు చేయకూ డదన్నారు. లోక్‌సభ సెక్రటేరియట్‌కు తాము ఇచ్చిన నోటీసులో ప్రధానిపై రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలకు బుధవారం నాటికల్లా స్పీకర్‌కు ఆధా రాలు సమర్పించాలని తాము కోరామని, లేదంటే పార్లమెంట్‌కు ఆయన తప్పనిసరిగా క్షమాపణ చెప్పాలని తాము ఆ నోటీసులో కోరామని ఆయన అన్నారు. అలా రుజువులు దాఖలు చేయని పక్షంలో ఆయన సభలో సభ్య త్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశ ప్రధాని, పార్లమెంట్ గౌరవాన్ని భంగపరిచేలా, సభను తప్పుదోవ పట్టించేలా, అవమానకరంగా ఉన్న ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దూబే ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. ప్రధానిపై సభలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలతో కూడిన సాక్ష్యాలను సమర్పించలేదని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు.ఆయన వ్యాఖ్యలు పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దూబేఅన్నారు. సభాహక్కులను ఉల్లంఘించిన ఎంపి రాహుల్ గాంధీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దూబే ఆ లేఖలో కోరారు.



# ఉత్తరకొరియా అధినేత కిమ్ కుమార్తె పేరు పౌరులెవరూ పెట్టుకోకుండా నిషేధం!

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 13:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తన పదేళ్ల కుమార్తె జుయేను తన వారసురాలిగా ప్రకటించనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆ బాలిక పేరును ఇతరులెవరూ కలిగి ఉండకూడదన్న ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ బాలికను బాహ్య ప్రపంచంలోకి పదే పదే తీసుకురావడం, ఆమెను గౌరవనీయమైన కుమార్తె అంటూ ఆ దేశ అధికారిక మీడియా అభివర్ణించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జుయే పేరున్న వారంతా తమ పేరు మార్చుకోవాలని ఆ దేశ పౌరులకు అధికారులు అంతర్గత ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కిమ్ కుమార్తె పేరు జుయేను ఎవరూ వాడకుండా నిషేధం విధించినట్లుగా భావిస్తున్నారు.

దాంతో, జుయే పేరున్న మహిళల కోసం అధికారులు జల్లెడ పడుతున్నారు. పేరు మార్చుకోవాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారని రేడియో ఫ్రీ ఏషియా వార్తా సంస్థ తెలిపింది. తమ నాయకులను గౌరవించేలా..వారి పేర్లను ప్రజలు ఉపయోగించకుండా ఉత్తరకొరియా చట్టాలున్నాయి. కిమ్ ఉల్ సంగ్ కాలం నుంచే ఇలాంటి చట్టాలున్నాయని చెబుతున్నారు. కిమ్‌జోంగ్ ఉన్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన పేరుతోపాటు ఆయన భార్య సోల్‌జు పేరును పౌరులు కలిగి ఉండకుండా నిషేధం విధించారు. కిమ్ మొదటిసారి గతేడాది తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకెళ్లారు. తాజాగా మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో ఆ దేశంలోని కీలక ఆయుధాలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకెళ్లడం గమనార్హం. దాంతో,ఆ బాలికను మూడుెలల వ్యవధిలో ఐదుసార్లు బయటకు తీసుకు వచ్చినట్లయింది.

# ఎల్టీటీఇ ప్రభాకరన్ జీవించే ఉన్నాడు!

## ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు నెడుమారన్



**చెన్నై, ఫిబ్రవరి 13:** ఎల్టీటీఇ అధినేత ప్రభాకరన్ ఇంకా బతికే ఉన్నారంటూ ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ నేత నెడుమారన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారని ఈలం తమిళుల మెరుగైన జీవనం కోసం ఒక ప్రకటన చేయబోతున్నారని తెలిపారు. తంజావూరులో ముల్లివైక్కల్ మెమోరియల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ప్రభుత్వంపై ఇటీవల చోటుచేస్తున్న ప్రజా తిరుగుబాటు, రాజపక్ష దేశాధ్యక్ష పదవికి రాజీనామా చేసి, విదేశాలకు పారిపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రభాకరన్ మళ్లీ బయటకు రావడానికి ఇదే సరైన సమయమని ఆయన చెప్పారు. ప్రభాకర్‌కు ఈలం తమిళులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులు సంపూర్ణ మద్దతును పలకాలని కోరారు. ప్రభాకర్‌కు తోడుగా తమిళనాడు ప్రభుత్వం, తమిళ రాజకీయ పార్టీలు, తమిళనాడు ప్రజలు నిలవాలని అన్నారు. కుటుంబసభ్యులతో ప్రభాకరన్ టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. అయితే ప్రభాకరన్ ఎక్కడ ఉన్నారనే ప్రశ్నకు బదులుగా ఆ వివ రాలను తాను ఇప్పుడు వెల్ల డించలేనని చెప్పారు. మరోవైపు ప్రభాకరన్ చనిపోయారంటూ 2009 మే 18న శ్రీలకం ఆర్మీ ప్రకటించింది. ప్రభాకరన్ మృతదేహం ఫోటోలను కూడా విడుదల చేసింది. ప్రభాకరన్ కుమారుడు కూడా చనిపో యాడని తెలిపింది. ముల్లైతీవు ప్రాంతంలో శ్రీలకం సైన్యంతో జరిగిన పోరులో ప్రభాకరన్ చనిపోయారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇన్నేళ్ల తర్వాత ప్రభాకరన్ బతికే ఉన్నారంటూ నెడుమారన్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో కలకలం రేపుతున్నాయి.

# అమెరికా గగనతలంలోకి వస్తున్నవి గ్రహాంతర జీవులేనా?

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు అమెరికాను కలవరపెడుతున్నాయి. వరుసగా మూడో రోజు నింగిలో ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువులను అగ్రరాజ్యం కూల్చేసింది. మిచిగాన్ రాష్ట్రంలోని హ్యూరన్ సరస్సుపై ఆదివారం 20వేల అడుగుల ఎత్తులో కల్పించిన ఆ వస్తువును ఎఫ్-16 యుద్ధ విమానంతో కూల్చేసినట్లు పెంటగాన్ మీడియా కార్యదర్శి వెల్లడించారు. చైనాకుచెందిన ఓ అనుమానిత బెలూన్‌ను ఇటీవల అమెరికా ధ్వంసం చేసిన విషయం విదితమే. ఆ తర్వాత కొద్ది రోజులు నుంచి ఇలాంటి అనుమానాస్పద వస్తువుల కదలికలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. గత శుక్రవారం అలస్కాలో, శనివారం కెనడాలోని యూకాన్ ప్రాంతంలో ఈ గుర్తుతెలియని వస్తువులు కల్పించగా, అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాలతో యుఎస్ మిలిటరీ వాటిని కూల్చేసింది. తాజాగా మిచిగాన్ రాష్ట్రంలో కూల్చివేత జరిగింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించి ఆ వస్తువును కూల్చేసినట్లు పెంటగాన్ తెలిపింది. అయితే ఆ శకలాల నుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఆ శకలాలనుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది.

అయితే ఈ మూడు వస్తువులు ఏంటీ? అవిఎక్కడి నుంచి వచ్చాయి అనే దానిపై ఇంత వరకూ ఎలాంటి సమాచారంలేదు. ప్రస్తుతం అమెరికా మిలిటరీ ఆవస్తువుల శకలాలను స్వాధీనం చేసుకునే పనిలో ఉంది. అయితే వరుసగా ఇలాంటి వస్తువులు కనిపిస్తుండడంతో అవన్నీ గ్రహాంతరవాసుల సంబంధించినవి అయి ఉండొచ్చని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిషయం గురించి ఉత్తర అమెరికా గగనతలాన్ని పర్యవేక్షించే యుఎస్ ఎయిర్‌ఫోర్స్ జనరల్ గ్లెన్ వాన్‌హెర్క్‌ను ప్రశ్నించగా, ఆ అనుమానాలను కొట్టి పారేయలేమని ఆయన సమాధానమివ్వడం విశేషం. ఆ వస్తువులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? వాటి లక్ష్యమేంటనేది మేం ఇప్పుడే కచ్చితంగా చెప్పలేం. ప్రస్తుత పరిస్థితుల్లో మేం అన్ని కోణాల్లో ముప్పును అంచనా వేస్తున్నాం. అయితే అవి బెలూన్లు అని కాకుండా వస్తువులనే చెప్పగలం. దానికి కొన్ని కార ణాలు న్నాయి. ఆ వస్తు వులు ఏంటీ అనేది గుర్తించేందుకు ప్రయత్ని స్తున్నాం. ఇంటెలిజెన్స్ నిపుణులు వాటిని గుర్తిస్తారు. అయితే వీటి వెనుక ఎలాంటి అనుమానాలనూ ప్రస్తుతానికి కొట్టి పారేయలేం అని వాన్‌హెర్క్ తెలిపారు.



# గూగుల్‌కు బాంబు బెదిరింపు కలకలం

**ముంబై, ఫిబ్రవరి 13:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. మహారాష్ట్ర పుణెలోని గూగుల్ కార్యాల యంలో బాంబు పెట్టినట్లు ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ ఆఫీస్‌కు కాల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే సంఘటనా స్థలంలో ఎలాంటి బాంబు లేకపోవడంతో గందరగోళం సద్దుమణిగింది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ కార్యాలయానికి ఆదివారం రాత్రి కాల్ వచ్చిందని, దీనిపై సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారని తెలిపారు. ఇక ఈ ఫోన్ కాల్ హైదరాబాద్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కాల్ చేసిన వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పుణె జోన్ 5 డిప్యూటీ పోలీస్ కమిషన్ విక్రాంత్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ, పుణెలోని మంధ్వా ప్రాంతంలోని ఒక బహుళ అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 11వ ఫ్లోర్‌లో గూగుల్ కార్యాలయం ఉందని, ఆఫీస్ ప్రాంగణంలో బాంబ్ పెట్టినట్లు ఆదివారం రాత్రి ఫోన్ వచ్చిందని చెప్పారు. వెంటనే పోలీస్ శాఖ అలర్ట్ అయిందని, బాంబ్ స్క్వాడ్‌తో గూగుల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిందని, కానీ ఎలాంటి బాబు దొరకలేదని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఫేక్ బెదిరింపు కాల్ వచ్చినట్లు గుర్తించామని చెప్పారు.తాగిన మైకంలోఅతడు ఈ కాల్ చేశాడని తెలిపారు. అతన్ని హైదరాబాద్‌లో అరెస్ట్ చేయడం జరిగిందని, ఘటనకు సంబంధించి విచారణ జరు గుతోందని చెప్పారు.



# మా గగనతలంలోనూ అమెరికా బెలూన్లు


## ఆరోపించిన డ్రాగన్ దేశం



**బీజింగ్, ఫిబ్రవరి 13:** అమెరికా గగన తలంలోకి ప్రవేశించిన చైనా నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేయడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెం చింది. ఈ పరిణామాలపై తాజాగా డ్రా గన్ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యా ఖ్యలు చేసింది. అగ్రరాజ్యం కూడా తమ దేశ గగనతలంలోకి బెలూన్లను పంపిం దని ఆరోపించింది. ఇతరదేశాల గగన తలాల్లోకి అమెరికా కూడా అక్రమంగా ప్రవేశిం చడం అసాధారణమేమీ కాదు. 2022 జనవరి నుంచి పదిసార్లకు పైగా అమెరికా బెలూన్లు మా అనుమతులు తీసుకోకుండా మా గగనతలంలో ప్రయాణించాయి అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు. అయితే ఆ చొర బాట్లపై చైనా ఎలా స్పందించిందని అడగ్గా ఆ ఘటనల్లో మేం చాలా బాధ్యతగా, ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాం అని చెప్పడం గమనార్హం. అయితే ఆ బెలూన్లు ఏంటి? ఎందుకు పంపించారన్న వివరాలను మాత్రం వాంగ్ వెల్లడించలేదు. అమెరికాలో కనిపించిన భారీ నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేసిన విషయం తెలిసిందే. క్షిపణి స్థావరాలపై గూఢచర్యం కోసమే ఆ ఎయిర్‌షిప్‌ను తమ దేశంపైకి చైనా ప్రయోగించిందని ఆరోపించిన అగ్రరాజ్యం దాన్ని కూల్చేసింది. అయితే ఈ చర్యను డ్రాగన్ తీవ్రంగా ఖండించింది. అది వాతావరణ పరిశోధనలకు ఉద్దేశించిన బెలూన్ అని, గాలుల ప్రభావం వల్ల దారి తప్పి, అమెరికాకు వెళ్లిందని వాదించింది. ఈ విషయంలో అమెరికా అతిగా స్పందించిందని విమర్శించింది. అయితే ఈ బెలూన్‌ను కూల్చి వేసిన తర్వాత ఆ శకలాలను డ్రాగన్‌కు ఇచ్చేందుకు అగ్రరాజ్యం నిరాకరించింది. ఆ బెలూన్‌లో కమ్యూనికేషన్ సంకేతా లను సేకరించగలిగే పరికరాలు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వాటిపై అమెరికా దర్యాప్తు సాగిస్తోంది.

# పసిఫిక్ మహాసముద్రంలో పెను తుఫాన్

## విమానాలు రద్దు, స్కూళ్లకు సెలవులు



**అక్లాండ్, ఫిబ్రవరి 13:** దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ ధాటికి న్యూజిలాండ్ అల్లకల్లోలానికి గురవుతోంది. అతలాకుతలమవుతోంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ద్వీప దేశాన్ని ముంచెత్తు తున్నాయి. బలమైన ఈదురుగాలులల ప్రభావానికి చివురుటాకులా వణికిపోతోంది. అక్లాండ్ సహా పలు నగరాలు తుఫాన్ బారి నపడ్డాయి. ఈ పరిస్థితుతలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. ముందు జాగ్రత్త చర్యగా పలు చర్యలు తీసుకుంది. ఈ తుఫాన్ పేరు గాబ్రియెల్లె. పసిఫిక్ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో ఏర్పడింది. నార్త్ ఐలండ్‌లోని అతి పెద్ద నగరం అక్లాండ్ వద్ద తీరాన్ని తాకింది. ఈ తుపాన్ తీరానికి తాకిన సమయంలో 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచినట్లు రేడియో న్యూజిలాండ్ తెలిపింది. సౌత్ ఐలండ్‌పైనా దీని ప్రభావం కనిపించింది. వెల్లింగ్టన్, క్రైస్ట్ చర్చ్ సహా పలు నగరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు పలుకీలక నిర్ణయాలను తీసుకున్నారు. అక్లాండ్‌కు విమాన సర్వీసులను రద్దుచేశారు. అక్లాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. షెడ్యూల్ ప్రకారం, ఈ విమానాశ్రయంనుంచి టేకాఫ్ తీసుకోవాల్సి న విమానాలు రద్ద య్యాయి. న్యూజిలాండ్ నార్త్ ఐలండ్‌లోని తీరప్రాంత నగరాలు కోరమాండల్, గిస్ బోర్నె, విటియంగా, కువాటును, వైటై బే, ఒపిటో బే అల్లకల్లోలానికి గురయ్యాయి. ఆయా నగరాల్లో బీచ్‌లను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఖాళీ చేయించారు. విటియంగా, కోరమాండల్, గిస్ బోర్నె నగరాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ స్తంభిం చిపోయింది. అత్యవసర సేవలను మాత్రమే అందుబాటులో ఉంచిన అక్లాండ్ కౌన్సిల్‌మిగిలిన వాటన్నింటినీ మూసివేసింది. అక్లాండ్‌లో గల అన్ని పాఠశాలలు, యూనివర్శిటీలకు కౌన్సిల్ అధికారులు సెలవు ప్రకటించారు. నార్త్ అక్లాండ్‌లో 15వేల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వెక్టార్ కంపెనీ తెలిపింది.

## సైబరాబాద్ పరిపాలనా డిసిపిగా యోగేశ్‌గౌతం



సైబరాబాద్ పరిపాలనా విభాగం డిసిపిగా బాధ్యతలు చేపట్టిన యోగేశ్ గౌతం.

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమిషనరేట్‌లో పరి పాలనా విభాగం డిసిపిగా యువ ఐపిఎస్ అధికారి యోగేశ్ గౌతం సోమవారం బాధ్యతలు చేబట్టారు. ఇప్పటి వరకు గ్రేహౌండ్స్ కమాండర్‌గా వున్న ఆయన ఇటీవలే సైబరాబాద్‌కు బదలీ అయ్యారు. బీహార్‌కు చెందిన ఆయన 2018 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఇంతకు ముందు యోగేశ్‌గౌతం మహబూబాబాద్ అదనపు ఎస్‌పిగానూ, హైదరాబాద్ ఉత్తర మండల అదనపు డిసిపిగా కూడా పనిచేశారు. బాధ్యతలు చేబట్టిన తరువాత ఆయన సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్‌రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

## యాసంగిలో 63.80 లక్షలకు చేరిన సాగు

### ఒక్క వరినాట్లే 49 లక్షల ఎకరాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో 63 లక్షల 80 వేల ఎకరాలకు సాగు చేరింది. సాధారణ విస్తీర్ణంలో ఇది 133.31 శాతంగా నమోదైంది. ఇందులో ప్రధానంగా ఒక్క వరి పంటే 48 లక్షల 86 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఈ మేరకు వ్యవసాయ శాఖ తాజా నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో యాసంగి సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా, ఇంత వరకూ 133.31 శాతం మేర 63,79,661 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో వరి సాధారణ విస్తీర్ణం 33, 53,921 ఎకరాలకు గాను, 145.68 శాతం చొప్పున 48,86,071 ఎకరాల్లో నాట్లు వేశారు. అలాగే జొన్నలు 1,07,665 ఎకరాల్లోను, మొక్కజొన్న 5,97,738 ఎకరాల్లోను, శెనగలు 3,56,737 ఎకరాల్లో, మినుములు 44,821 ఎకరాలు, పెసలు 10,177 ఎకరాలు, వేరుశెనగ 2,38,176 ఎకరాల్లోను, సన్‌ఫ్లవర్ 28,766 ఎకరాల్లోను, ఆముదం 14,447 ఎకరాల్లోను సాగయ్యాయి. కాగా రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 5,30,807 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. అంతేకాకుండా సూర్యాపేట్‌లో 4,65,122 ఎకరాల్లోను, సిద్దిపేట్ జిల్లాలో 3,39,950 ఎకరాల్లోను, జగిత్యాలలో 3,31,221 ఎకరాల్లో, కామారెడ్డిలో 4,09,600 ఎకరాల్లో, నిజామాబాద్‌లో 4,79,182 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు.




రిజర్వు బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఐ నేతలు

## అదానీ కుంభకోణంపై జెపిసి వేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్

**హైదరాబాద్(సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అదానీ కుంబకోణంపై జాయింట్ పార్ల మెంటరీ కమిటీ వేయడానికి ప్రధాని నరేంద్రమోదీకి భయమెందుకని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. జెపిసిలో అధికార బిజెపికి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు కూడా ఆ కమిటీలో ఉంటారని, మోదీ ఎలాంటి తప్పులు చేయకుంటే జెపిసిని వేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ఆయన నీలదీశారు. ఆదానీ కుంబకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని, తక్షణమే అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సైఫాబాద్‌లోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట సిపిఐ ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అదాని ఆర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాంటిదన ఆది అవినీతి పునాదులపై నిర్మించిందని ఆరోపించారు. హిండెన్‌బెర్గ విడుదల చేసిన నివేదిక తదుపరి అదాని అవినీతి సంపాదన గుట్టు రట్టైయిందన్నారు. మోదీ కనుసన్నల్లోనే ఎల్‌ఐసి నుంచి 80 వేల కోట్లు, ఎస్‌బిఐ నుంచి 25 వేల కోట్లు పెట్టుబడులు అదానీ కంపెనీలలో పెట్టారన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నరే ంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కానప్పుడు ఆదానీ అనేవారు ఎవరో సమాజానికి తెలియదన్నారు. అదానీ నరేంద్రమోదీ అండదండలతో ప్రపంచంలోని కుబేరుల జాబితాలో స్థానం పొందారని ఆరోపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు, ఎన్.బాలమల్లేష్, వి.ఎస్.బోస్, ఇటి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## వకీల్ దామోదర్‌రావును అరెస్ట్ చేయాలి

### బార్ అసోసియేషన్ నుండి బహిష్కరించాలి

### జగిత్యాలలో రెడ్డి వర్గీయుల ర్యాలీ.. కలెక్టర్‌కు వినతిపత్రం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ముగ్గురి మృతికి కారకుడైనా వకీల్ దామోదర్ రావును వెంటనే అరెస్టు చేయాలని, అలాగే జలపతిరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి, జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.ఎడమల శైలేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వం సేకరించిన భూమిని కోల్పోయి ఆర్థిక సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్న జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారి ఆత్మహత్యకు కారకులైన న్యాయవాది దామోదర్‌రావును వెంటనే అరెస్టు చేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రెడ్డి వర్గీయులు జగిత్యాలలో ధర్నా నిర్వహించారు. జయశంకర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, జగిత్యాల బార్ అసోసియేషన్ నుండి దామోదర్‌రావును బహిష్కరించాలని కోర్టు వద్దకు చేరుకున్న మృతుడి భార్య కూతురుతో పాటు రెడ్డిలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముద్దం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ 11 రోజులైనా దామోదర్‌రావును అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జలపతిరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొండగట్టు పర్యటనలో పాల్గొనే ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఈ విషయమై నిరసన తెలుపుతామని చెప్పారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి ముస్కు రాంగోపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయ లక్ష్మిదేవేందర్‌రెడ్డి, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# జిఓ 317 ఉపాధ్యాయుల నుంచి

# 6,982 దరఖాస్తులు

### నేటి వరకు బదలీలకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 317 జీవో మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయుల నుంచి కూడా ప్రస్తుతం జరుగుతున్న బదలీలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆదివారం నుంచే స్వీకరిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నా 2.30 గంటల వరకు 6982 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తెలిపారు. జీవో 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మొదటి రోజైన ఆదివారం 2866 దరఖాస్తులు రాగా.. సోమవారం మధ్యాహ్నం వరకు 6982 దరఖాస్తులు వచ్చాయి. నేడు(మంగళవారం) కూడా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఈ దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకున్న అనంతరం 16, 17 తేదిల్లో వారి సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 21, 22 తేదిలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 23న హెడ్మాష్టర్స్‌కు ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 24న హెడ్మాష్టర్స్ బదలీలు చేస్తారు. 25న హెడ్మాష్టర్స్ బదలీల అనంతరం ఖాళీలను ప్రకటిస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాష్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు ప్రకటించడం.. స్కూల్ అసిస్టెంట్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లు కల్పిస్తారు. మార్చి 3న ఎడిట్ ఆప్షన్ కల్పించారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 6న స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీల వివరాలను ప్రకటిస్తారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 13న ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్చి 14తో బదలీలు, పదోన్నతుల మొత్తం ప్రక్రియ ముగియనుంది.

## బిజెపి, బిఆర్‌ఎస్ రెండూ బిసి వ్యతిరేక పార్టీలే

### వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం

### కలెక్టరేట్ల ముట్టడిలో బిసి సంఘాల నేతల హెచ్చరిక



హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న వివిధ బిసి సంఘాల నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అటు కేంద్ర బడ్జెట్, ఇటు రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని, బిసిలంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు లెక్క లేకుండా పోతుందని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కలెక్టరేట్ ముందు వందలాది మంది బిసిసంఘాల కార్యకర్తలు ముట్టడించారు. ఈ సందర్భంగా బిసి బడ్జెట్ పెంచాలని, బిసిల కులగణన చేపట్టాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బైరి రవికృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 2లక్షల 90వేల 396కోట్ల బడ్జెట్ ఉంటే బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50శాతం నిధులు కేటాయించాలని అలా కేటాయించకుండా కేవలం రాష్ట్రబడ్జెట్‌లో 2శాతమే నిధులు కేటాయించి, బిసిలను అవమానపరిచిందని ఆరోపించారు. అలాగే కేంద్ర పెట్టిన 45లక్షల కోట్ల బడ్జెట్‌లో దేశంలోని 70కోట్లమంది బిసిల సంక్షేమానికి కేవలం 2వేల కోట్లు కేటాయించిందని వారు అన్నారు. బిసి ప్రధాని ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కులాల లెక్కలు తీయకుండా బిసిల సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు మండిపడ్డారు. ఇదేవిధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బిసిల వ్యతిరేక వైఖరి అవలభిస్తే వచ్చే ఎన్నికల్లో బిసిల ఓటుపోటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. లేనిపక్షంలో జాతీయ రహదారులు, రైల్వేదారులను లక్షలాదిమంది బిసిలతో ముట్టడించి తమ సత్తా చూపిస్తామన్నారు.

ఈ ఆందోళనలో యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు విక్రంగౌడ్, మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మనిమంజరి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, జాజుల లింగంగౌడ్, గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

- పంచాయతీల బిల్లులు రాక సర్పంచ్‌ల్లో మానసిక ఆందోళన
- పరిస్థితులపై మాట్లాడేందుకు సిఎం అనుమతివ్వాలి
- సిఎం కెసిఆర్‌కు బతికెపల్లి సర్పంచ్ శోభారాణి లేఖ



సర్పంచ్ శోభారాణి (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల పట్ల చిన్న చూపు చూస్తున్నాయని, అలాగే గ్రామ పంచాయతీలకు ప్రభుత్వాలు నిధుల విడుదలలో జాప్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, వెంటనే నిధులు విడుదల చేయాలని జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు, పెగడపెల్లి మండలం బతికెపల్లి గ్రామ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామాల్లో కుంటు పడుతున్న అభివృద్ధి, నిధుల విడుదల, సర్పంచ్‌ల ఆత్మహత్యలు తదితర సమస్యల గురించి చర్చించేందుకు సిఎం కెసిఆర్ సర్పంచులతో మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, వాటిని పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ శోభారాణి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సోమవారం ఒక లేఖ రాసారు. గత ఏప్రిల్, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని లేఖలో కోరారు. గ్రామాల్లో అప్పుచేసి సర్పంచుల అభివృద్ధి పనులు చేస్తే నెలలు గడుస్తున్నా బిల్లులు ట్రెజరీల్లో పాస్ కాకపోవడంతో మనస్తాపానికి గురై కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ దుస్థితి తెలంగాణలో ఉండడం బాధాకరమన్నారు. ఇలా జరగకుండా నిధులు విడుదల చేయాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని శోభారాణి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నెల నెల నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేసి నెలలు గడుస్తున్నా నిధులు విడుదల కాకపోవడంతో సర్పంచ్‌లు మానసిక ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవడంతో సిబ్బంది జీతాలకు, ట్రాక్టర్ కిస్తులు, ఇతర అవసరాలకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, విధిలేని పరిస్థితుల్లో సర్పంచులు స్వంతంగా ఖర్చులు పెట్టు కుంటున్నామని, చేసిన అప్పులు పెరిగి సర్పంచులకు తలకు మించిన భారంగా మారిందని శోభారాణి వాపోయారు. సర్పంచ్‌లకు అనుమతులు లేకుండానే కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నట్లుగానే నిధులు సకాలంలో అందివ్వా లన్నారు. జనాభా ప్రాతి పాదికనా గ్రామ పంచాయతీలకు నిధులివ్వాలని, కేంద్రం నుండి గ్రామాలకు వచ్చే నిధుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం మాకు తెలుపడం లేదని శోభారాణి వాపోయారు. బిల్లులు రాక, జిపిల్లో నిధులు లేక ప్రజలకు సమాధానం చెప్పుకోలేక సతమతమవుతూ కొన్ని చోట్ల సర్పంచ్‌లు దినసరి కూలీలుగా మారారని ఇంతకంటే ఘోరం ఏముంటదని శోభారాణి ప్రభుత్వం తీరును ప్రశ్నించారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇచ్చిన నిధులను దారిమళ్లిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటుందని లేఖలో ఆరోపించారు. గతంలో ధర్మపురి పర్యటనలో ప్రతి పంచాయతీకి రూ.10 లక్షలు ఇస్తామని చెప్పిన కెసిఆర్ జగిత్యాల జిల్లాలోని 380 జిపిలకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, నేడు కొండగట్టుకు వస్తున్న కెసిఆర్ ప్రకటన చేయాలని శోభారాణి డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేసి గ్రామలాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ సిఎంను కోరారు.

## న్యాయవాది దామోదర్‌రావును అరెస్టు చేయాలి

### డిజిపి అంజనీకుమార్‌కు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వినతి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి బలవన్మరణానికి కారణమైన న్యాయవాది కె.దామోదర్‌రావుపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి సోమవారం డిజిపి



డిజిపి అంజనీకుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీజీవన్‌రెడ్డి

అంజనీకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతు బలవన్మరణంపై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో తేదీ 2023 ఫిబ్రవరి 4 రోజున ఎఫ్ఐఆర్ 34/2023 కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకుండా, విచారణ జాప్యం చేస్తున్న విషయమై డిజిపికి వారు ఫిర్యాదు చేశారు. న్యాయవాది కె.దామోదర్‌రావు మానసిక హింస వల్లనే రైతు జలపతిరెడ్డి సూసైడ్ చేసుకున్నట్లు లేఖ రాయడంతోపాటు సెల్ఫ్ విడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని డిజిపికి వివరించారు. రైతు జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడానికి ముందు తనకున్న ఇద్దరు ఆడపిల్లలను వ్యవసాయ బావిలో పడవేసిన సంగతి హృదయవిదారకరమని చెప్పారు. ఇంతటి సీరియస్ కేసులో అక్కడి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సూసైడ్ నోట్, విడియో క్లిప్పింగ్‌ను డిజిపికి వారు అందజేశారు. కాంగ్రెస్ శాసన సభాపక్షం ఇచ్చిన ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారు. రైతు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని డిజిపి అంజనీకుమార్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.

## మేకలు, గొర్రెలకు కేంద్రం 50 శాతం సబ్సిడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మాంసం ఉత్పత్తులను పెంచేందుకుగాను కేంద్రం 50 శాతం సబ్సిడీని ఇస్తోంది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా ఈ పథకాన్ని గొల్లలు, కురుమలతో పాటు, అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారికి సైతం అమలు చేస్తోంది. ఈ పథకం కింద యూనిట్ విలువ 12 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకూ మంజూరు చేయనున్నట్లు కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తంలో 50 శాతం సబ్సిడీని కూడా అందిస్తోంది. యూనిట్లను 5 విభాగాలుగా కేటాయించారు. 105 గొర్రెలకు 12 లక్షల రూపాయలు, 210 గొర్రెలకు 40 లక్షల రూపాయలు, 315 గొర్రెలకు 60 లక్షల రూపాయలు, 420 గొర్రెలకు 80 లక్షల రూపాయలు, 525 గొర్రెలకు కోటి రూపాయల వరకూ విభజించారు. ఈ యూనిట్‌ను ఎంచుకునాన 50 శాతం సబ్సిడీని కేంద్రం కల్పించనుంది. ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో పశు సంవర్థక శాఖ డైరక్టర్ నోడల్ అధికారిగా ఉండగా, లబ్దిదారుల ఎంపికకు రాష్ట్ర, కేంద్ర స్థాయిలో రెండు కమిటీలు ఉంటాయి. అన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది. ఈ పథకానికి ఇప్పటికే తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలో 13 దరఖాస్తులు రాగా, వీటిలో 4 యూనిట్లు గ్రౌండింగ్ కూడా జరిగినట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

### నిబంధనలు పాటించని కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి: పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలోని ఒక కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవానలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పరుశురాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కన్నా డిమాండ్ చేశారు. ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కళాశాలలో సైకాలజిస్టులను, డాక్టర్స్‌ను అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ర్యాంకుల వేటలో ప్రాణాలను వదులుతున్న విద్యార్థులను ప్రభుత్వం కాపాడి.. వారికి మనోస్థైర్యంనింపే విధంగా తగు కార్యాచరణ తీసుకోవాలన్నారు. నిబంధనలను పాటించని కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని గతంలో కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఆత్మహత్యలపై వేసిన ప్రొఫెసర్ నీరదారెడ్డి కమిటీ సిఫారసులను బహిర్గతం చేసి కొర్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని పరుశురాం, విజయ్ కన్నా డిమాండ్ చేశారు.

# విద్యార్థులతో తెలుగు సంక్షేమభవన్ ముట్టడి

- బిసి విద్యార్థులపై వివక్ష తగదు: ఎంపి ఆర్.కృష్ణయ్య
- ఖైదీలకు నెలకు రూ.2,100.. హాస్టల్ విద్యార్థులకు రూ.950!



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్‌ను ముట్టడించిన ఆర్.కృష్ణయ్య, విద్యార్థులు.

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బిసి విద్యార్థుల పట్ల వివక్ష చూపు తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని, రానున్న ఎన్నికల్లో బిసిల సత్తా ఏమిటో చూపిస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. సిఎం కెసిఆర్ బిసిలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నా బిసి మంత్రులు మాత్రం నోరుమెదపకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రంలో బిసి మంత్రులను అడ్డుకొని తీరుతామన్నారు. పెరిగిన ధరల ప్రకారం రాష్ట్రంలోని 8 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని కోరుతూ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు జి.అంజి, నాయకులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం వేలాదిమంది విద్యార్థినీవిద్యార్థులతో మాసబ్‌ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా 'ముఖ్యమంత్రి కెసిఆర్ మా హాస్టల్ పిల్లలను చూడండి.. మా బతుకులు బాగుపరచండి' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఆరు సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరల ప్రకారం మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను కొనసాగిస్తున్నారని అవి ఏమూలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ.. హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచరా అంటూ ప్రశ్నించారు. ఇటీవల నిత్యావసర వస్తువులైన నూనె, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయని, హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు మాత్రం పెరగలేదన్నారు. నిత్యావసర ధరలు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని, హాస్టల్ మెనూ పాటించడానికి సరిపడా డబ్బులు సరిపోవడం లేదన్నారు. ఇదే సాకుగా చూపిస్తూ గుడ్లు, పండ్లు అసలే పెట్టడం లేదన్నారు. భవిష్యత్తు తరాల విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచించకపోవడం దుర్మార్గమన్నారు.

హత్యలు, దోపిడీలు, నేరాలకు పాల్పడిన ఖైదీలకు నెలకు రూ.2100 ఇస్తూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం రూ.950 ఇవ్వడం న్యాయంగా లేదన్నారు. రాష్ట్రంలో ఇతర కులాల విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బిసి విద్యార్థులకు మంత్రం మంజూరు చేయకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. బిసిలు ఏం పాపం చేశారని, బిసిలుగా పుట్టడమే పాపమా.. బిసిలు పన్నులు కట్టడం లేదా.. దేశ సంపదను సృష్టించడం లేదా అంటూ ధ్వజమెత్తారు.

పెరిగిన ధరల ప్రకారం హాస్టల్ విద్యా ర్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచడంతోపాటు హాస్టల్స్‌కు సొంతభవనాలను నిర్మిం చాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని, బిసి మంత్రులను రాష్ట్రంలో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి సంఘం నాయకులు తిరుపతి, భాస్కర్ ప్రజాపతి, అనిల్, సంతోష్, రాజు, నిఖిల్, నిరంజన్ విద్యార్థినీవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



బాధిత బాలికకు చెక్కును అందజేస్తున్న సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైస్వాలు తదితరులు

## బాలికలను లైంగిక వేధింపులకు గురిచేస్తే కఠినచర్యలు

### మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మైనర్ బాలికలపట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు గురిచేసేవారిపై కఠిన చర్యలు తప్పవని మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఛైర్మన్, సెషన్స్ జడ్జి బి.పాపిరెడ్డి అన్నారు. సైఫాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎస్‌సిపిసిఎస్ నంబరు 40 ఆఫ్ 2019 లైంగిక వేధింపుల కేసులో తీర్పు, గౌరవనీయులైన 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి, హైదరాబాద్ బాధిత బాలికకు 7లక్షల రూపాయలు అందించి జడ్జిమెంట్ కాపీని హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి పంపారు. ఈ మొత్తం డిపాజిట్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్ధనతో వెంటనే బాధిత బాలిక పేరుమీద మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్‌జడ్జి బి.పాపిరెడ్డి అధ్యక్షతన మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ నుండి 7లక్షలు పొందేందుకు పర్యవేక్షించి దానిని బి.పాపిరెడ్డి చేతులమీదుగా మైనర్ బాలికకు అందజేశారు. ఇందులో 80శాతాన్ని బాధిత బాలిక పేరుమీద ఎఫ్‌డిలో ఉంచి 20శాతాన్ని చెక్కు ద్వారా ఆ బాలికకు అందించారు. అలాగే హైదరాబాద్‌లోని సైఫాబాద్ పిఎస్‌లోని ఎస్‌సిపిసిఎస్ నంబరు 193 ఆఫ్ 2021లో బాధిత మైనర్ బాలికపై జరిగిన మొరిక లైంగిక వేధింపులో మైనర్ బాధిక బాలికకు లక్ష రూపాయలు అందించారు.

## శాసనసభ సమావేశాలను బిఆర్ఎస్ వేదికగా మార్చుకున్నారు: ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** శాసనసభ సమావేశాలను తెలంగాణ ప్రభుత్వం బిఆర్ఎస్ వేదికగా మార్చుకుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, మరో మంత్రి అల్లుడు హరీష్‌రావులు పోటీపడి ప్రధానమంత్రి నరేంద్రమోడిని విమర్శించారన్నారు. శాసనసభ, శాసనమండలి ప్రజలకు ఏంచేయాలో దానిపై దానిపై చర్చించలేదన్నారు. ఆవు కథలా సభ సాగిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను పక్కదారి పట్టించేలా సభ వ్యవహారాలను పక్కదారి పట్టించారన్నారు. కాంగ్రెస్ నేతలు నరేంద్రమోడిని, బిజెపిని విమర్శిస్తుంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బల్లలు చరుస్తున్నారన్నారు. కేంద్రమంత్రిగా కెసిఆర్ గతంలో ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. కరోనా సమయంలో పొరుగు దేశాలు ఆర్థికంగా చితికిపోతే, భారత్‌లో ఆర్థిక సంక్షోభం లేకుండా ప్రధాని చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో చర్చించే ధైర్యం కెసిఆర్ ప్రభుత్వానికి లేదన్నారు. గుట్టురట్టు అవుతుందని కాగ్‌రిపోర్టు కూడా పెట్టలేదన్నారు. తెలంగాణ డిస్కంలను నష్టాల ఊబిలోకి రాష్ట్ర ప్రభుత్వం దింపిందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు వేరు కాదని, ఒకటేనని అన్నారు.

## 22 నుంచి ఎస్ఎస్‌సి ప్రీఫైనల్ పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఈ నెల 22 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలు 28 వరకు కొనసాగనున్నాయి. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిచనున్నారు. 22న ఫస్ట్ లాంగ్వేజ్, 23న సెకండ్ లాంగ్వేజ్, 24న ఇంగ్లీష్, 25న గణితం, 27న ఉదయం 9.30 నుంచి ఫిజికల్ సైన్స్ పరీక్ష.. 11.20 నుంచి 12.50 వరకు బయలాజీ పరీక్షను నిర్వహిస్తారు. 28న సోషల్ స్టడీస్ పరీక్షను నిర్వహిస్తారు. ఆ తరువాత మార్చి 1 నుంచి 4 వరకు క్వశ్చన్ పేపర్లపై డిస్కషన్ చేయిస్తారు. ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణపై ఈ నెల 15 నుంచి 17 వరకు టీచర్లకు, ప్రధానోపాధ్యా యులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించనున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌తో ఎన్నికల కోడ్ అమలు

### వ్యయ పరిమితి లేదు: సిఇఓ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్త అయిందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్‌లో ఓటర్ల నమోదు పూర్తయినట్లు చెప్పారు. డిసెంబర్ 31,2022 నాటికి ఈ మూడు జిల్లాల్లో ఓటర్ల సంఖ్య 29,501గా ఉందన్నారు. కొత్తగా 1331 ఓటు హక్కు దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులను పరిశీలించి ఈనెల 23న జాబితా ప్రకటించి పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు కేంద్ర ఎన్నికల సంఘానికి(ఈసీ) పంపిస్తామని వెల్లడించారు. గతంలో తిరస్కరించిన 1440 దరఖాస్తులో 788 సరైనవేనని వికాస్‌రాజ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌తో 9 జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.

## వేగంగా డబుల్ బెడ్ ఇళ్లు

≫ ఇళ్ల నిర్మాణం 90శాతం పూర్తి కాగా మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి. లబ్దిదారుల వాటా లేకుండ ప్రభుత్వమే పూర్తి నిధులు వెచ్చించి చేస్తున్న నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి అందించనున్నట్లు ప్రభుత్వం వివరించింది. ఈ మేరకు లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించేందుకు సాంకేతిక సహాయాన్ని తీసుకోనున్నామని తెలిపింది. ఇంతవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణాల్లో లబ్దిదారులుగా ఎంపికైన వారు దరఖాస్లుదారుల్లో ఉంటే వారిని తొలగించి, ఏ పథకం కింద లబ్దిపొందని వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. సొంత జాగాల్లో ఇళ్లు నిర్మించుకుంటే వారికి ప్రభుత్వం 2023-24లో 4లక్షల మంది వరకు లబ్దిదారులకు సాయం అందించనుంది. ఈ మేరకు పట్టణ ప్రాంతాల్లో 2,21,800 మందికి,గ్రామీణ ప్రాంతాల్లో 1,78.200 మందికి ఆర్థిక సాయం అందించడానికి నిర్ణయించింది. కరోనా తదితర కారణాలతో రెండేళ్లుగా గృహ నిర్మాణాలు నెమ్మదించాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాదికి పిఎంజీఎస్‌వై గ్రామీణ,పట్టణ,డబుల్ బెడ్‌రూమ్,సొంత జాగాల్లో గృహాల పథకం కింద మొత్తం 5.35 లక్షల ఇళ్లకు లక్ష్యం పెట్టుకుంది.

డబుల్ బెడ్‌రూమ్ పథకాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. జిల్లా స్థాయిలో కలెక్టర్లకు బాధ్యతలు ఇవ్వడంతో పాటు రూ.150 కోట్ల వరకు పరిపాలన మంజూరు అధికారాన్ని అప్పగించింది. ఈ పథకం కోసం బస్తా సిమెంట్ రూ.230కి ఇచ్చేలా ఇప్పటికే సిమెంట్ కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఎక్కువ మంది పాల్గొనేందఉకు వీలుగా ఈఎండీ మొత్తాన్ని 2.5శాతం నుంచి ఒక శాతానికి, ఎస్ఎఫ్‌డీ మొత్తాన్ని 7.5శాతం నుంచి 2 శాతానికి తగ్గించింది. అలాగే లబ్దిదారుల ఎంపిక కోసం మంత్రి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలతో జిల్లా స్థాయ కమిటీని ఏర్పాటు చేసి,ఈ కమిటీకి కన్వీనర్‌గా కలెక్టరును నియమించింది. గ్రామ స్థాయిలో దరఖాస్తులు తీసుకుని గ్రామ సభల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తోంది.

గ్రామసభలు ఆమోదించిన లబ్దిదారుల జాబితాను తహశీల్దార్లు కలెక్టర్లకు పంపితే ఆ జాబితాను షెడ్యూల్ ప్రకారం లాటరీ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేస్తారు. జిహెచ్ఎంసీకి వెలుపల చేపట్టిన ఇళ్లలో నియోజకవర్గానికి 10శాతం లలేదా వెయ్యి ఇళ్లు ఇందులో ఏది తక్కువైతే ఆ మొత్తంలో స్థానిక లబ్దిదారులకు రిజర్వ్ చేస్తారు.

# హైకోర్టు అనుమతి లేకుండా మాస్టర్‌ప్లాన్‌పై ముందుకు వెళ్లొద్దు

- హైకోర్టు సిజె ఉజ్జల్‌భూయాన్, కెఎ పాల్ ఫ్లెక్సీకి రైతులు పాలాభిషేకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఉజ్జల్ భూయాన్, కేఏ పాల్ చిత్ర పటాలకు కామారెడ్డి రైతులు పాలాభిషేకం చేశారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వివాదంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు గేటు బయట ఉజ్జల్ భూయాన్,కేఏ పాల్ ఉన్న ఫ్లెక్సీకి సోమవారం పాలాభిషేకం చేశారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వివాదంపై కేఏ పాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ ఉజ్జల భూయాన్,జస్టిస్ ఎన్.తుకారాం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. అయితే ప్రభుత్వ వాదనపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు పూర్తిగా రద్దు చేయకుండా తాత్కాలికంగానే ఎందుకు నిలిపి వేశారని ధర్మాసనం అడిగింది. గతంలో ఇచ్చిన తీర్పు మేరకు మాస్టర్ ప్లాన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేఏ పాల్ వాదించారు. దీనికి స్పందించిన హైకోర్టు అనుమతి లేకుండా మాస్టర్ ప్లాన్‌పై ముందుకు వెళ్లవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ అంశానికి సంబంధించి సింగిల్ బెంచ్‌లో ఉన్న మరో పిటీషన్‌ను డివిజన్ బెంచ్‌లో ఇంప్లీడ్ చేసింది. దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ 17కు వాయిదా వేసింది. రాష్ట్ర సర్కార్ ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపాలిటీ బృహత్ ప్రణాళికను ఢిల్లీకి చెందిన ఓ సంస్థతో ఇటీవల తయారు చేయించారు. కామారెడ్డి పట్టణంలో పాటు విలీన గ్రామాలైన అడ్లూర్, టెకిర్యాల్, కాల్సిపూర్, దేవునిపల్లి, లింగాపూర్,సరంపల్లి,పాతరాజంపేట,రామేశ్వరపల్లిని కలుపుకుని 61.5 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ప్లాన్ ముసాయిదా తయారు చేశారు.

మొత్తం పట్టణాన్ని ఇండస్ట్రియల్, గ్రీన్,కమర్షియల్,రెసిడెన్షియల్ జోన్లుగా విభజించి... ఆ వివరాలను ఈ మధ్యే ప్రకటించారు. 2023 జనవరి 11 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు చెప్పారు. పారిశ్రామిక జోన్ కోసం 1200 ఎకరాలతో 8,5 శాతం ప్రతిపాదించారు. ఇందులో నేషనల్ హైవే పక్కన పచ్చని పంటలు పండే... అడ్లూర్,ఇల్సిపూర్,టెకిర్యాల్,అడ్లూర్ ఎల్లారెడ్డి రైతులకు చెందిన 900 ఎకరాల భూములను చూపారు. దీని వల్ల ఈ భూములు రెసిడెన్షియల్ కింద పనికి రావని చెప్పకనే చెప్పినట్లయింది, ఈ భూములకు ఒక్కసారిగా డిమాండ్ పడిపోయింది. భవిష్యత్‌లో ఇళ్ల నిర్మాణం కూడా కష్టమవుతుందని భావించిన రైతులు ఆందోళనబాట పట్టారు.

# రూ. కోటి విలువైన గంజాయి పట్టివేత

- 44 రోజుల్లో 18మంది స్మగ్లర్‌లపై పిడి యాక్ట్ కేసు నమోదు
- 32 మంది అరెస్టు.. 1.3 టన్నుల గంజాయి స్వాధీనం
- భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వినీత్

**కొత్తగూడెం/భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గల ఫారెస్టు చెక్‌పోస్టు నందు ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో సీసీఎస్‌పోలీసులు, భద్రాచలం పోలీసులు తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బస్టాండ్ వైపు నుండి భద్రాచలం బ్రిడ్జివైపుగా వస్తున్న రెండు ఇన్నోవా వాహనాల నుండి పోలీసు వారిని చూసి ఇద్దరు డ్రైవర్లు వాహనాలను వదిలేసి పారిపోతుండగా గమనించి వారిని వెంబడించి పట్టుకుని విచారించారు. అనంతరం వదిలేసిన ఏపీ29బిఆర్ 116, ఏపీ09ఏజెడ్ 9868 అను నెంబర్లు కలిగిన ఇన్నోవా వాహనాలను తనిఖీ చేయగా రూ. 97,60,000ల విలువ గల 488 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను విచారించగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన శివాకర్‌రెడ్డి, మరొక వ్యక్తి తాళ్లగొమ్మూరు, సారపాక గ్రామానికి చెందిన నాగేంద్రబాబు లుగా వీరు ఆంధ్రప్రదేశ్ - ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర రాష్ట్రం జహీరాబాద్‌కు చెందిన అమీర్ అనే వ్యక్తికి అమ్మడానికి తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు ప్రకటించారు.

ఈ విషయమైన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ సోమవారం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్య నిందితుడైన శివశంకర్‌రెడ్డి గతంలో మూడు కేసులలో ఉన్నాడని, అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో అతనిపై పీడీ యాక్ట్ నమోదుకు ప్రతిపాదన చేయడం జరుగుతుందని, గతంలో కూడా పలుమార్లు శివశంకర్‌రెడ్డి నిషేధిత గంజాయిని ఆంధ్రా - ఒడిస్సా సరిహద్దు నుండి కొనుగోలు చేసి అక్రమంగా తరలించి జహీరాబాద్‌కు చెందిన అమీర్, ఆదిత్య అనే వ్యక్తులకు అమ్మి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. అనంతరం పట్టుబడిన వీరి వద్ద నుండి 228 ప్యాకెట్లలో 488 కేజీల గంజాయిని, రెండు ఇన్నోవా కార్లను, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన 18 మంది వ్యక్తులకు పీడీ యాక్టును నమోదు చేయడం జరిగిందని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాచలం ఏఎస్పీ, సీసీ ఎస్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు 11 కేజీలలో 32 మందిని అరెస్టు చేసి 1.3 టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు.





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వినీత్

**యువత చెడు మార్గాల్లో ప్రయాణించవద్దు : ఎస్పీ**

యువత చెడు మార్గాలలో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ప్రయాణిస్తూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అటువంటి చెడు మార్గాలలో యువత ప్రయాణించవద్దని, యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపడుతుందని ఎస్పీ వినీత్.జీ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గంజాయి అక్రమ రవాణాదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలించాలని చూసినా, వారికి ఆర్థికంగా సహకరించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, వ్యవహార శైలీపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, తమ పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లుగా తెలిస్తే పోలీసు వారికి సమాచారం ఇస్తే వారికి సాధారణ కౌన్సిలింగ్ నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం దిశానిర్ధేశ్యం ఇవ్వడం జరుగుతుందని తల్లిదండ్రులకు వివరించారు.

## తాడేపల్లిలో అంధయువతి దారుణ హత్య

**గంజాయి మత్తులో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితుడు**

**హతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్న మహిళా కమిషన్ చైర్మన్ పద్మ**



హతురాలి తల్లిని పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్తప్రతినిధి:** తాడే పల్లిలోని ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో సోమవారం ఓ అంధయువతి దారుణ హత్యకు గురైంది.అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు ఆమెను గంజాయి మత్తులో కత్తితోడాడి చేసి చంపినట్లు సమాచారం.ఈ ఘటనలో నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని, హతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని ఏపి మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ప్రకటించారు. యువతిని దారుణ హత్యచేసిన నిందితునిపై అతనికి సహకరించిన వారిపై చర్యలు కోరుతూ విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ దగ్గర కొద్దిసేపు మహిళా సంఘాలు ఆందోళన చేసాయి.ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో నివశించే తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న అంధయువతి (17)ని అదే గ్రామానికి చెందిన యువకుడు రాజు గంజాయి మత్తులో నిన్న ఇంట్లోకి చొరబడి అనుచితంగా ప్రవర్తించాడు.అతని చేష్టలతో కుంగిపోయిన యువతి ఆమె తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో తీవ్రంగా మందలించారు. రాజు ఈ విషయంలో తనకు ఎటువంటి చెడు ఉద్దేశంలేదని, మత్తులో తొందరపడ్డానని పెద్దల ఎదుట ప్రాదేయపడ్డాడు. తనను క్షమించాలని కోరాడు.దీంతో అంతా సమసి పోయిందని భావించారు.అతనిపైకేసు పెట్టేందుకు యువతి తల్లి భావించినా, పెద్దలు నచ్చచెప్పారు. ఈ నేపథ్యంలో రాజు జరిగిన ఘటనతో యువతిపై కక్ష పెంచుకుని,తిరిగి ఈ రోజు ఎవ్వరు లేని సమయంలో అంధయువతిపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు.ఆమె గొంతు కోసాడు.ఈ క్రమంలో ఆమె వేసిన కేకలకు చుట్టుపక్కల వారు రావడంతో పారిపోయాడు. యువతిని సమీప ప్రజలు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించింది.ఈ ఘటనలో నిందితుడు గంజాయి మత్తులోనే హత్యకు పాల్పడినట్లు సమాచారం.అతనిపై గతంలోను పలు కేసులున్నట్లు చెబుతున్నారు.పూర్తి నేరచరిత్ర వున్న అతన్ని తొలిరోజు ఘటనలో రాజీపెట్టిన వ్యక్తులే హత్యకు ప్రోత్సహించారని హతురాలి తరపు బంధువులు,కట్ట ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల నడుమ నిందితుడు హత్య చేసిన తరువాత డీఎస్పీ ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ఈ ఘటనపట్ల స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు.నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని, తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట సెంటరులో గంజాయి సేవించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ హత్యోందతం తెలియడంతోనే ఏపి మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ విజయవాడ మార్చురీకి చేరుకున్నారు.అక్కడ వున్న హతురాలి తల్లిని ఆమె పరామర్శించారు.ఆమె తల్లిని ఓదార్చారు.అత్యంత పాశవికంగా ఈ ఘటనకు పాల్పడిన రాక్షసుడిలాంటి యువకునిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హతురాలి కుటుంబాన్ని మహిళా కమీషన్‌పరంగాను, ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వెల్లడించారు.ఆమె హతురాలి కుటుంబంతో మాట్లాడుతుంటే కొందరు మహిళా సంఘాల నాయకులు నినాదాలు చేయగా,జరిగింది దారుణమైన హత్య ,దీనిలో నిందితులను వదిలేది లేదని పద్మ గట్టిగా చెప్పారు.బాధలో ఉన్న కుటుంబానికి అండగా ఉండండి రాజకీయాలు చేయవద్దని హితవు చెప్పారు.

# యధా లీడర్.. తధా కేడర్!

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కాదు.. కబ్జారెడ్డి!
- వైఎస్ఆర్ ఎక్కడ.. కెసిఆర్ ఎక్కడ?
- పాదయాత్ర పేరును రేవంత్‌రెడ్డి భ్రష్టు పట్టిస్తున్నారు: షర్మిల

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** యధా లీడర్... తధా క్యాడర్... జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కాదని కబ్జారెడ్డి అని, కబ్జారెడ్డిని కేసీఆర్ మేపుతున్నారని ప్రజాప్రస్థానం కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల ఆరోపించారు. 235వ రోజు ప్రజాప్రస్థానం పాదయాత్ర కార్యక్రమంలో సోమవారం భాగంగా జనగామ బస్టాండ్ వద్ద వైఎస్ఆర్‌టిపి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో షర్మిల మాట్లాడుతూ యధా లీడర్.. తథా కేడర్.. కేసీఆర్ లెక్కనే ఈయన బ్యాచ్ కూడా పచ్చి అబద్ధాలు అని, ప్రజలు పబ్లిక్‌గా బీఆర్ఎస్ నేతల కబ్జాల గురించి మైకుల్లో చెపుతున్నారని ఆరోపించారు. దారిలో వస్తుంటే ఎమ్మెల్యే పాలన గురించి అడిగితే ఈయన కబ్జారెడ్డి అని ప్రజలే చెబుతున్నారని ఆరోపించారు. కబ్జారెడ్డిమీద చర్యలు తీసుకోవాల్సింది పోయి ఐఏఎస్ అధికారినే ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. సిగ్గులేకుండా దేవాదుల మేమే కట్టాం అంటున్నారు. చెరువులు నింపి మేమే నీళ్ల ఇచ్చాం అని చెప్తే ఎలా..? వైఎస్ఆర్ దేవాదుల నీళ్లను జనగామ వరకు తీసుకవచ్చారని తెలిపారు. ఇల్లుకట్టిన వాడు ఒకడైతే పూలు కట్టినవాడు నేనే కట్టాను అన్నాడట అని ఎద్దేవా చేశారు.



**బొంకుడు మాటలు చెప్పిన చరిత్ర కెసిఆర్‌ది..**

నిస్సిగ్గుగా కేసీఆర్ అసెంబ్లీలో నిలబడి వైఎస్ఆర్ మీద వ్యాఖ్యలు చేశాడని, వైఎస్ఆర్‌కు బొంకుడు మాటలు చెప్పే అలవాటు లేదని.. కేసీఆర్‌కే ఉందని, పథకాలు పేరుచెప్పి బొంకుడు మాటలు చెప్పింది నువ్వు కాదా అని వైస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. మహానేత వైఎస్ఆర్ ఎక్కడా? నువ్వెక్కడా.? షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ కట్టిన ప్రాజెక్టుల్లో నీళ్లే రానట్లు చెప్పాడని, ఈయన కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు వస్తున్నాయట.. అని దుయ్యబట్టారు. కాళేశ్వరం నీళ్లు చూసి జనాలు డ్యాన్స్‌లు వేస్తున్నారట అని చెప్పుకుంటున్న కేసీఆర్ నిజానికి డ్యాన్స్‌లు వేసేది మీరే.. మీ పాలన చూసి మరే ఫామ్‌హౌజ్‌లో డ్యాన్స్‌లు వేశారని విమర్శించారు. వైఎస్ఆర్ జలయజ్ఞం ద్వారా తెలంగాణలో 33ప్రాజెక్టులు తలపెట్టాడని, 18మేజర్ ప్రాజెక్టులు, 12మీడియం ప్రాజెక్టు పనులు వైఎస్ఆర్ ప్రారంభించారన్నారు. 2015లో అసెంబ్లీలో నిలబడి మీరు చెప్పింది బొంకుడు మాటలు కాదా అన్నారు. ఇంకోసారి వైఎస్ఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కెసిఆర్‌ను తరిమికొడతాం అన్నారు. ఇక రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నాడో దొంగ యాత్ర చేస్తున్నాడో ఎవరికి అర్థం కావడం లేదని, పాదయాత్ర పేరును ఆయన భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి పిలక కేసీఈఆర్ చేతిలో ఉందని ఆరోపించారు.

## ఆన్‌లైన్ మూల్యాంకనానికి మళ్లీ టెండర్

### ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** ఇంటర్మీడియట్‌లో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనానికి సంబంధించి మళ్లీ టెండర్‌ను ఆహ్వానించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణాధికారి సోమవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ఆన్‌లైన్ మూల్యాంకనానికి సంబంధించిన టెండర్‌కు దరఖాస్తు చేసే ప్రక్రియ సోమవారంతో ముగిసిందని తెలిపారు. మూడు గంటలకు టెండర్ బిడ్‌లను ఓపెన్ చేశామని పేర్కొన్నారు. మాగ్నటిక్ ఇన్ఫోటెక్ లిమిటెడ్ సంస్థ మాత్రమే టెండర్‌లో పాల్గొన్నదని వివరించారు. సస్పెండైన జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు పి.మధుసూదన్‌రెడ్డి ఆరోపణల ప్రకారం గ్లోబరీనా కొత్త అవతార ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ టెండర్‌లో పాల్గొనలేదని తెలిపారు. దీంతో ఆయన చేసిన ఆరోపణలన్నీ నిరాధారమని రుజువైందని పేర్కొన్నారు.

## 17న కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు సాగునీటి అవసరాలపై చర్చించి నీటి వాటాలను నిర్ణయించేందుకు ఈనెల 17న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఈఎన్సీలతో పాటు కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి పాల్గొనే ఈ సమావేశం జలసౌధ బోర్డు కార్యాలయంలో జరగనుంది. ఈ నీటి సంవత్సరం కృష్ణా నదీ జలాల్లో తెలుగు రాష్ట్రాలు ఎంత నీటిని వినియోగించుకున్నదీ చర్చించి లెక్క తేల్చటంతో పాటు రెండు రాష్ట్రాలకు ఆ నీటిని మినహాయించి ప్రస్తుతం శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల అవసరాల మేరకు నీటి కోటాలపై నిర్ణయం తీసుకోనున్నారు. అంతేగాక వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలను కూడా చర్చించుకున్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా 40 శైవ క్షేత్రాలకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం 2,427 ప్రత్యేక బస్సులను నడపాలని టిఎస్ ఆర్టీసి నిర్ణయించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 40క్షేత్రాలకు ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు ఆర్టీసి యాజమాన్యం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం క్షేత్రానికి 578 బస్సులు,వేములవాడకు 481,కీసరగుట్టకు 239,ఏడుపాయాలకు 497,వేలాలకు 108,కాళేశ్వరానికి 51,కొమురవెల్లికి 52,కొండగట్టుకు 37,అలంపూర్‌కు 16,రామప్పకు 15,ఉమా మహేశ్వరానికి 14 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు టిఎస్‌ఆర్టీసి అధికారులు తెలిపారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారికి హైదరాబాద్‌లోని ఎంజీబిఎస్,జేబీఎస్,దిల్‌సుఖ్‌నగర్,ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ కాలనీ, బిహెచ్‌ఈఎల్ నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచామని టిఎస్ ఆర్టీసి తెలిపింది.

## దుబ్బాక ఎస్‌డిఎఫ్ నిధుల అంశంపై కౌంటర్ దాఖలు చేయాలి

### సిఎస్, జిఎడి, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణలో విపక్ష శాసన సభ్యులున్న నియోజక వర్గాలకు నిధులు ఇవ్వడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వేసిన పిటీషన్‌పై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. వెంటనే దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదన్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు పిటీషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. బిజెపి నుంచి తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి దుబ్బాక నియోజకవర్గానికి ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేయడం లేదని రఘునందన్ పిటీషన్‌లో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకే నిధులు ఇస్తున్నారని... విపక్ష సభ్యులున్న చోట వివక్ష చూపుతున్నారని రఘునందన్‌రావు తరఫున న్యాయవాది రచనారెడ్డి వాదించారు. గజ్వేల్,సిద్దిపేట వంటి నియోజకవర్గాలకు నిధులు ఇస్తూ.... అదే జిల్లాలోని తన దుబ్బాకకు మూడేళ్లుగా నిధులు ఇవ్వడం లేదన్నారు. రఘునందన్ పిటీషన్‌పై నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని సిఎస్,జిఏడీ,ఆర్థిక,ప్రణాళిక శాఖల ముఖ్యకార్యదర్శులు సిద్దిపేట,మెదక్ కలెక్టర్లు,మెదక్ ముఖ్య ప్రణాళిక అధికారికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# రవితేజ...రావణాసుర. లిరికల్ వీడియో ...



వరుస బ్లాక్‌బస్టర్లతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై రూపొందుతున్న ఎంగేజింగ్ యాక్షన్‌థ్రిల్లర్ రావణాసుర.తో ఈ సారి థ్రిల్ చేయటానికి సిద్ధంఅ ఉన్నారు. అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రానికి నిర్మాతలు. రవితేజ పుట్టినరోజున రావణాసుర అనే డిఫరెంట్ షేడ్స్ చూపించే ఒక గ్లింప్స్ విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఇటీవల హర్షవర్ధనన రామేశ్వర్ స్వరపరిచిన టీం సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. హర్షవర్ధన్‌రామేశ్వర్‌తోపాటు భీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందించారు. సోమవారం మేకర్స్ రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్ లిరికల్ వీడియోను ఫిబ్రవరి 18న విడుదల చేయనున్నట్టు అనౌన్స్‌చేశారు. షేడ్స్‌తో బ్లాక్ అవుడ్ ఫిట్ ధరించిన రవితేజ పోస్టర్‌లో అల్ట్రా స్టైలిష్‌గా కన్పిస్తే గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్‌తో ఆకట్టుకున్నారు.. సుధీర్‌వర్మ ఈ సినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హైయాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనుఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కర్, పూజిత పొన్నాడ, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.



న్యూఫోటోలుక్ : ఆషికా రంగనాథ్

# షారూఖ్ 'జవాన్'లో బన్నీ





బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ ప్రస్తుతం సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్ వహించిన తాజా చిత్రం 'పఠాన్' భారీ విజయంతో దూసుకుపోతున్నారు.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటించారు.. ఈచిత్రంలో జాన్ అబ్రహం ప్రతినాయకుడిగా నటించారు.. అట్లీ దర్శకత్వంలో కింగ్ ఖాన్ తన తదుపరి భారీ చిత్రం జవాన్ షూటింగ్‌ను తాజాగా పున:ప్రారంభించారు.. తాజాగా ఈచిత్రంలో అతిథి పాత్రలో నటించటానికి దర్శకుడు అట్లీ టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్‌ను సంప్రదించినట్టు సోషల్‌మీడియాలో రూమర్స్ విన్పిస్తున్నాయి అయితే పాన్‌ఇండియన్ మూవీలో

# కథ వినగానే చేయాలని అనుకున్నా

**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం సార్ (తెలుగు), వాతి (తమిళం)'.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేట్లలో విడుదల కానుంది. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా హీరోయిన్ సంయుక్త మీనన్ మీడియాతో మాట్లాడారు.**



**మీ సినీ ప్రయాణం గురించి చెప్పండి?**

2015లో మొదటి సినిమా చేశాను. అప్పటికి సినిమానే కెరీర్‌గా ఎంచుకోవాలి అనుకోలేదు. నేను కేరళలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయిని., చుట్టు పక్కల వాళ్లకి ఏదో ఒక సినిమా చేశానని చెప్పుకోవాలి అనుకున్నాను. మొదటి సినిమా తర్వాత చదువు కోసం ఒక ఏడాది విరామం తీసుకున్నాను. కానీ విధి మళ్లీ సినిమాల్లోకి తీసుకొచ్చింది.. నటిగా సంతృప్తినిచ్చే ఒక్క సినిమా చేస్తే చాలు అనుకుని సినిమాలు చేయటం మొదలుపెట్టాను. ఈక్రమంలో సినిమాతోప్రేమలో పడ్డాను.. ఇపుడు సినిమానే జీవితం అయిపోయింది. నటగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించాలని అనుకుంటున్నారు. తెలుగులో సినిమాలు చేయటం మొదలుపెట్టాక ఇది నా కెరీర్‌లోఉత్తమ దశ అన్పించింది..

**సార్ గురించి చెప్పండి?**

నేను తెలుగులో మొదట బింబిసార ఆ తర్వాత విరూపాక్ష సినిమా అంగీకరించాను. ఈసినిమాలు విడుదలయ్యాక కొత్త సినిమాల గురించి ఆలోచించాలని అనుకున్నాను. కానీ ఇంతలో సితార బ్యానర్‌లో బీమ్లా నాయక్‌లో నటించే అవకాశం వచ్చింది.. ఒరిజినల్‌తో పోలిస్తే తెలుగులో నేను పోషించిన పాత్రలో చేసిన మార్పులు నచ్చి. వెంటనే ఆ సినిమా అంగీకరించటం జరిగింది.. బీమ్లా నాయక్ షూటింగ్ సమయంలోనే నా నటన నచ్చి సితారలో మరో సినిమా అవకాశమిచ్చారు.. అదేసార్ చిత్రం డైరెక్టర్ వెంకీ గారు కథ చెప్పగానే ఈసినిమాకచ్చితంగా చేయాలి అనుకున్నాను.. కథ చాలా బాగుంది.. అందులో నా పాత్ర కూడ నచ్చటంతో వెంటనే అంగీకరించాను.. ఈ తర్వాత లుక్ టెసన్ట చేసి ఫైనల్ చేశారు.

**ధనుష్‌తో కలిసి నటించే అవకాశం రావటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా అన్పించింది.. ఎప్పటి నుంచో ఆయన సినిమాలు చూస్తున్నాను. ఆయనకు అభిమానిని ఆయన మంచి నటుడు, అలాగే పెద్ద స్టార్ కూడ అలాంటి నటుడితో కలిసి నటించటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**కెరీర్‌ప్రారంభంలోనే పెద్ద హీరోలతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

ముందుగా కథ ఎలా ఉంది? పాత్ర ఎలా ఉంది? అని చూస్తాను. కథ బాగుంటే చిన్న సినిమాలు కూడ పెద్ద విజయాలు సాధిస్తాయి.. ఇంకా దానికి స్టార్ తోడైతే ఎక్కువ మందికి రీచ్ అవుతుంది.. అలాగే ఆ హీరో అభిమానుల ప్రేమ కూడ దక్కుతుంది.. బీమ్లానాయక్ సమయంలో పవన్‌కల్యాణ్ గారి అభిమానులు ఎంతో ప్రేమ చూపించారు.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉండబోతుంది?**

డైరెక్టర్ వెంకీగారి గత సినిమాల్లో మాదిరిగానే ఇందులో కూడ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను మీనాక్షి అనే బయాలజీ టీజర్ పాత్రలో కన్పిస్తాను. ఈ సినిమాలో కథానాయకుడి పాత్రతో పాటు నా పాత్రకూడ బలంగా ఉంటుంది. సినిమా ప్రధాన కథలోకి వెళ్లినపుడు హీరో పాత్రతోపాటు నా పాత్ర ప్రయాణం సాగుతుంది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఇందులో విద్యావ్యవస్థ గురించి సందేశం ఇవ్వటమే కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఉన్నాయి..

**డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి చెప్పండి?**

ఆయనలో మంచి రచయిత, దర్శకుడు ఇద్దరూ ఉన్నారు. నటీనటుల నుంచి ఎమోషన్స్‌రాబట్టుకుంటారు .ఆయన సెట్‌లోచాలా సరదాగా ఉంటారు. దర్శకుడిగా తన పనిని వందశాతం చేస్తారు

**డబ్బిర్ మీరే చెప్పారా?**

ఈసినిమాకు డబ్బింగన చెప్పలేకపోయాను. అదే సమయంలో ఇతర సినిమాల షూటింగ్‌లు ఉండటం వల్ల ఎక్కువ టైం కేటాయించలేకపోయాను.. ఈసినిమాకు డబ్బింగ్ చెప్పలేకపోయాననే బాధ ఇప్పటికీ ఉంది.

**ధనుష్ నుంచి ఏం నేర్చుకున్నారు?**

ఆయన అద్భుతమైన నటుడు. ఎక్కువ తక్కువ కాకుండా పాత్రకు ఏం కావాలో అది చేస్తారు.. ఆయన నుంచి నటనలో మెలకువలు నేర్చుకున్నాను.

**మీ తెలుగు గురువు ఎవరు?**

నా తెలుగు ట్యూటర్ ఆశ.. నాకు తెలుగు బాగా నేర్పించారు. షూటింగ్ సమయంలో నేను తెలుగు బాగా మాట్లాడటం చూసి అందరూ ఎంతో సంతోషించారు.

**ఇతర సినిమాలు?**

విరూపాక్ష షూటింగ్ చివరి దశలో ఉంది. బింబిసార2 ప్లాన్‌చేస్తున్నాం.

# 10 రోజుల్లో రూ.10కోట్లు

యంగ్ టాలెంటెడ్ నుటడు సుహాస్ నటించిన తాజా చిత్రం 'రైటర్ పద్మభూషణ్'.. ఈనెల 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చంది. ఈచిత్రానికి షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని కేంద్రాల్లో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.. ఈ మూవీలో సుహాస్‌కు జోడీగా టీనా శిల్పరాజ్ నటించింది.. విడుదలైన మొదటివారంలో మంచి వసూళ్లను రాబట్టుకుంది.. ఈసినిమా రెండో వారంలో కూడ అదే విధంగా మంచి వసూళ్లు సాధించింది.. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈమూవీ ప్రపంచ వ్యాప్తంగా 10 రోజుల్లో రూ.10.01 కోట్ల వసూళ్లు సాధించినట్టు మేకర్స్ ప్రకటించారు.. చిన్న బడ్జెట్‌తో తీసిన చిత్రానికి ఇదిచాలా పెద్దమొత్తం అని చెప్పాలి.. ఇప్పటి వరకు విడుదలన ఏ సుహాస్ సినిమాకు అయినా ఇది అత్యధికంగా చెబుతున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ డేట్స్ ద్వారా నిర్మాతలు భారీ లాభాలను అర్జించినట్టు తెలుస్తోంది. ఈచిత్రం లో రోహిణి మొల్లేటి, ఆశిష్ విద్యార్థి, శ్రీ గౌరి ప్రియారెడ్డి, గోపరాజు, ప్రవీణ్ కటారియా కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని లహరి ఫిలిమ్స్‌తో కలిసి ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మించింది.. శేఖర్‌చంద్ర సంగీతం సమకూర్చారు.



# తిరుపతిలో ఆడియో ఆవిష్కరణ

మెగాప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యార్‌పై తెరకెక్కతున్న సినిమా వినరోభాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమానుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేశాయి.. అలాగే డీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈ సినిమాపై మరింత అంచనాలను పెంచింది.. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌తో



# నాని 'దసరా' నుంచి సాంగ్

నాచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్‌ప ధూమ్ దామ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇటీవలే విడుదలైన దసరా టీజర్ నేషనల్ సెన్సేషనల్‌గా నిలిచింది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరింఇచ అన్ని భాషల్లో టాప్‌ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.. తాజాగా మేకర్స్ దసరా నుంచి సెకండ్ సింగిల్ ఓరి వారి.. పాటను విడుదల



చేశారు. మళ్లీ మళ్లీ వినాలనిపించేలా ఉంది.. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాచురల్‌స్టార్ నాని మాట్లాడారు.. దసరాలో నాకు చాలా ఇష్టమైన పాట ఓరి వారి అన్నారు. నా పర్సనల్ ఫిలాసఫీకి దగ్గర ఉన్న పాటిది అన్నారు ఒకసారి అమ్మాయి మనది కాదన్న తర్వాత కాసేపు బాధపడాలి.. ఇలాంటి పాటలు వినాలు.. ఇంటికెళ్లి అవ్వ ఒడిలో దూరి చంటి బిడ్డలా పడుకోవాలి (నవ్వుతూ) అదే ఈ పాట లిరిక్స్.. శ్రీమణి చాలా అద్భుతంగా రాశారన్నారు. సంతోష్ నారాయణ్ బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారన్నారు.. విజువల్‌గా ఈపాట నా కెరీర్‌లోనే బెస్ట్‌సాంగ్ అన్నారు. మార్చి 30న స్క్రీన్‌మీద చూస్తున్నపుడు స్టన్ అయిపోతారన్నారు. వినే కొద్దీ నచ్చేపాట అన్నారు. నెలల తరబడి నా చెవిలో మ్రోగుతూనే ఉందన్నారు. దసరా అందరం సెలబ్రేట్ చేసుకునే సినిమా అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, ఇది నాచురల్‌గా ఉండే కథ అన్నారు. మా ఊర్లో జరిగిన కొన్ని పాత్రల నుంచి తీసుకుని రాసుకున్న డ్రామా అన్నారు. నానిగారు చాలా హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నారు.

# వారితో నటిస్తానని ఊహించలేదు: తమన్నా



టాప్ హీరోలతో నటిస్తున్నానని తాను ఎన్నడూ ఊహించలేదని సీనియర్ హీరోయిన్ తమన్నా సంచలన వ్యాఖ్యలు చేశారు.. తాజాగా ఆమె మాటల్లోనే.. చిరంజీవి, రజనీకాంత్ వంటి స్టార్ హీరోలతో నటిస్తానని ఎపుడూ ఊహించలేదన్నారు. చిరంజీవితో తాను 'సైరా నరసింహారెడ్డి' లో నటించానని అన్నారు. అలాగే ఇపుడు 'జైలర్' చిత్రంలో రజనీసార్‌తోచేస్తున్నానని పేర్కొన్నారు.. రజనీసార్‌తో నటించటంతో నా జీవిత కల నిజమైందన్నారు. ఇదిలా ఉండగా తమన్నా పెళ్లిపై రూమర్స్ వస్తున్న సంగతి తెలిసిందే..

# ప్రేమలో ప్రశ్నలుండాలి..

**ఇరువురిమధ్య ప్రేమ చిగురించడమే కాదు, అది శాశ్వత బంధంగా మారాలంటే వారిమధ్య ప్రశ్నలు కూడా ఉండాలంటున్నారు నిపుణులు. అప్పుడే ఒకరి మనసు మరొకరికి బాగా తెలిసే వీలుంటుంది అంటున్నారు.**

- రోజులో ఏ సమయమంటే ఇష్టం. తమ మనసుకు నచ్చిన పనిని ఎప్పుడు చేయాలనిపిస్తుంది అని భాగస్వామిని అడగాలట. అప్పుడే వారి మనసుకు నచ్చినట్లుగా నడుచుకోవడానికి లేదా వారికిష్టమైనది చేయడానికి ఆ సమయాన్ని వినియోగించుకొనేలా చేయడానికి వీలుంటుందట. అలా చేస్తే అవతలివారి మనసులో సుస్థిరస్థానాన్ని సంపాదించుకోవచ్చుట.



- ఎప్పటికప్పుడు వారి లక్ష్యాలేంటో అడిగి తెలుసుకోవడం మరవకూడదు. వారికంటూ కొన్ని సాధించాల్సి న కలలు ఉండొచ్చు. అవేంటో తెలుసుకుంటేనే కదా. కావాల్సి నంత చేయూతనివ్వొచ్చు. వారి ఆశయానికి తోడుగానూ నిలవొచ్చు.
- భాగస్వామికి మీలో మార్చుకోవాల్సి నవి ఏవైనా ఉన్నాయేమో అడగడం మంచిదంటున్నారు నిపుణులు. కోపం, కంగారు, ఆందోళనపడటం లేదా సమయానికి సరైన నిర్ణయం తీసుకోవడంలో వెనుకబడటం వంటివి ఏవైనా మీ లోపాలు కావొచ్చు. వాటిని ఇరువురు గుర్తించలేకపోయినా అవతలివారికి అర్థమవుతుంది. అదేంటో ప్రశ్నిస్తే వారే చెబుతారు. వాటిని మార్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటేనే ఇరువురి మధ్య బంధం బలపడుతుంది.
- ఇష్టమైన ఆహారం, పర్యాటకం, ఆహారం వంటివన్నీ భాగస్వామిని ప్రశ్నిస్తేనే తెలుసుకోగలరు. మనసుకు నచ్చిన వారికిష్టమైన వంటకం మీరు చేసివ్వడానికి వీలుంటుంది. తనకిష్టమైన ప్రాంతానికి తీసుకెళ్లి సర్‌ప్రైజ్ ఇచ్చి చూడండి. వారి ముఖంలో కనిపించే ఆనందం, అనుభూతిని జీవితాంతం మరవలేరు.
- బకెట్ లిస్ట్ గురించి ప్రశ్నించడంలో తప్పులేదు. ప్రతి ఒక్కరికీ ఎప్పటికైనా చేసి తీరాలనే లిస్ట్ తప్పనిసరిగా ఉంటుంది. అవి తెలిస్తే వాటిని నెరవేర్చుకోవడంలో మీ వంతు కృషి చేయొచ్చు. ఆ విషయంలో మీది చిన్న సాయమే అయినా.. వారు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో మీ చేయూత భాగస్వామికి కొండంత బలాన్నిస్తుంది.
- కెరియర్‌ను మార్చుకోవాలి అనుకున్నారనుకోండి. కారణాన్ని ప్రశ్నించాలి. దానిపై మీ అభిప్రాయాన్ని చెప్పడానికి అప్పుడే అవకాశం ఉంటుంది. దానివల్ల ప్రయోజనాలున్నాయో లేదో మీకు తెలిసుండొచ్చు. వాటిని మీరు చెప్పాలంటే ఎదుటివారి కారణం తెలుసుండాలి. దాన్ని బట్టి వారు ఎంచుకున్న మార్గానికి మీ చేయూతనిస్తే చాలు. ❑

# ప్రేమే జగతికి మూలం



**ఫిబ్రవరి 14న ప్రతి సంవత్సరం ప్రపంచమంతటా అత్యంత ఆనందోత్సాహాలతో ప్రేమికుల దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీగా మారింది.** కేలండర్లో ఎన్నో దినోత్సవాలు ఉన్నప్పటికీ దీనికి ఉన్నంత క్రేజ్ ఫాలోయింగ్ ఇక ఏ దినోత్సవాలకు ఉండదనటంలో అతిశయోక్తి కాదు. రోమ్ నివాసి అయిన వాలెంటైన్ జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడంలో ఒక ఆసక్తికరమైన కథను ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీస్తుపూర్వం 270లో రోమ్‌చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలెంటైన్ పట్ల ఆకర్షితులవటం, వలెంటైన్ ప్రేమ ఉపన్యాసాలు యువతలో జీర్ణించుకుపోవడం మొదలైన కారణాలతో కాడియస్‌యువతను తప్పుడు మార్గం చూపిస్తున్నాడని నేరంమోపి ఫిబ్రవరి 14న వాలెంటైన్‌ను ఉరితీయడం జరిగింది. ఈ సంఘటన రోమ్ చరిత్రలో ఒక ఆధ్యాయంగా మిగిలింది. సరిగా 20 సంవత్సరాల తర్వాత అప్పటికి పోప్ గెలాసియన్స్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల అత్యంత విలువైన, ఆనందకరమైన రోజుగా భావిస్తారు. తమ మనసులోని, భావాలు ప్రతిబింబించేలా ఒకరికొకరు ఎంతో విలువైన కానుకలను ఇచ్చిపుచ్చుకుంటారు. కొన్ని చోట్ల ఈ దినోత్సవాన్ని వివిధ వారోత్సవాలుగా జరుపుకోవడం కూడా ప్రేమికులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. ఫిబ్రవరి 7 రోజ్‌డే, 8 ప్రపోజ్ డే, 9 చాక్లెట్ డే, 10 టెడ్డీ డే, 11 ప్రామిస్ డే, 12హగ్ డే, 13 కిస్‌డే మరియు 14 వాలెంటైన్స్ డే గా జరుపుతారు. సృష్టికి మూలం ప్రేమే అని, ప్రేమకు మేమే వారసులం, ప్రేమే మాకు మూలధనం అంటూ ప్రేమికులు లోకాన్ని మరిచి ఆనందపు అంచులు చూసే మధురమైన రోజు, మరపురాని రోజుగా జరుపుకునే ప్రేమ పండుగ ఇది. ప్రేమలో గొప్పతనం ప్రేమించే వారికే తెలుస్తుంది అంటూ ప్రేమికులు పవిత్రంగా భావించే పండుగగా దీనిని పేర్కొనవచ్చు. గుండెల్లో నిక్షిప్తం చేసుకున్న అనంతమైన ప్రేమను కుల, మత, జాతి భాష మతాలకు అతీతీగా ఒకరికొకరు పంచుకునే పండుగ ప్రేమికుల దినోత్సవం. ఐతే ఇది పాశ్చాత్తుల దినోత్సవం అని దీనిని నిషేధించాలని కొన్ని దేశాలలో అక్కడక్కడా వివాదాలు చెలరేగడం కూడా జరుగుతుంది. అమెరికా ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రేలియా వంటి దేశాలలో క్రిస్మస్ గ్రీటింగ్స్ కంటె వాలెంటైన్ గ్రీటింగ్స్ ఎక్కువగా పంచుకుంటారు. ప్రేమికుల దినోత్సవం రోజు ప్రేమికులు ధరించే దుస్తులు కూడా వివిధ భావాలను వ్యక్తం చేయడానికి సాధనాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ- ప్రపోజ్‌కు వెలిసాయి. నీలం-వ్యక్తీకరణకు స్వాగతం, నారింజ అప్పటికే ప్రేమతో పడటం, నలుపు-ప్రేమపై ఆసక్తి లేకపోవడం. పసుపు-ప్రేమలో ఫెయిల్ అవడం, ఆకుపచ్చ-ప్రేమను అంగీకరించడం, తెలుపు-ఇరువైపులా అంగీకారంగా భావించడం జరుగుతుంది. మాతృ, పితృ పూజాదినోత్సవం, నిరసన దినత్సవం క్రమ శిక్షణ దినోత్సవం అక్కచెల్లెళ్ల దినోత్సవంలాంటివి. భారతదేశంలో ప్రేమికుల రోజు విషయం పక్కన పెడితే ఆ రోజుకి








శత్రువులు పాకిస్థాన్‌లో చాలా ఎక్కువగా ఉన్నారు. ఆ దేశంలో ప్రేమికుల దినోత్సవాన్ని సిస్టర్స్‌డేగా జరుపుతారు. ఏది ఏమైనా ప్రేమికుల దినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకునే వారి సంఖ్య ఏ ఏడాదికాఏడాది పెరుగుతూనే ఉంది. పాశ్చాత్య సంస్కృతి అయినప్పటికి యువతలో జోష్ నింపే పండుగగా దీన్ని అభివర్ణించవచ్చు. అత్యంత ఎదురుచూపులు చూసే పండుగ కూడా ప్రపంచ వ్యాప్తంగా ఇదే అనటంలో అనుమానం లేదు. తమ మనస్సులోని ప్రేమను వ్యక్తికరించడానికి ప్రేమికుల రోజును శుభదినంగా కూడ యువత భావిస్తుంది. అలాగే ఇచ్చిపుచ్చుకునే బహుమతుల విషయంలో కూడా ప్రేమికులు వెరైటీని ఆశ్రయస్తున్నారు. సృజనాత్మకంగాను ఆలోచనాత్మకంగాను, మనస్సులోని ప్రేమను వ్యక్తపరిచేదిగాను ఉండేవాటిని ఎంత ఖరీదైనా సరే కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ప్రియమైన వారిని వేడుక చేసే అత్యంత విలువైన రోజు ఈరోజు. వారిని జీవితాంతం ప్రేమను, సంరక్షణను శ్వాశ్వతంగా అందించి తోడునీడగా ఉన్నామని భరోసా ఇచ్చే రోజుగా కూడా ఇదేనని ప్రేమకులు భావించాలి. అప్పుడే స్వచ్ఛమైన ప్రేమ ఇరుజీవితాలలో సాకారం అవుతుంది. జీవితాంతం ప్రేమ శ్వాశతమై నిలుస్తుంది.

**- రేపాక రఘునందన్**

**చెలి చిట్కా**

దుస్తుల మీద చెమట మరకలు పోవాలంటే ముందుగా వెనిగర్‌తో రుద్ది తర్వాత సబ్బుతో ఉతకాలి.




# ప్రేమ, అందం పెంచే గులాబీ

ప్రేమలో మునిగి తేలుతున్న ప్రేమికులంతా వేలంటైన్స్‌డే కోసం ఎన్నో రోజుల ముందు నుంచే రెడీ అయిపోతూ ఉంటారు. మామూలు సందర్భాల్లోనే మనసుకి నచ్చిన వారికి ప్రత్యేకంగా, అందాల బొమ్మలా కనిపించాలనుకొనే క్రమంలో.. ఈ ప్రత్యేకమైన సందర్భంలో మరింత అందంగా మెరిసిపోవాలని కోరుకోవడం సహజం. అయితే ప్రేమికుల రోజున ఇచ్చిపుచ్చుకునే రోజా పూలతో ప్రేమనే కాదు.. అందాన్ని కూడా పెంచుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం..



**గులాబీ పూల రేకలతో...** గుప్పెడు గులాబీ పూరేకులు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. ముఖం బాగా శుభ్రం చేసుకున్న తర్వాత ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లా వేసుకోవాలి. తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి సబ్బు ఉపయోగించకుండా నీటితో కడిగేసుకోవాలి. ఫలితంగా చర్మం మృదువుగా మారడమే కాకుండా కాంతిని సంతరించుకొని, పరిమళాన్ని వెదజల్లుతుంది.



ఈ మిశ్రమానికి తాజా ఫేస్ క్రీం కొద్దిగా కలిపి ముఖానికి మాస్క్‌లా కూడా వేసుకోవచ్చు. ఫలితంగా చర్మాన్ని నిగారించేలా చేయడమే కాకుండా పెదవులు కూడా పగిలిపోకుండా సంరక్షించుకోవచ్చు.

**చర్మం ప్రకాశించడానికి....** తాజా గులాబీ పూరేకలు కొద్దిగా తీసుకుని చిక్కగా ఉన్న పెరుగులో వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకి ప్యాక్‌లా అప్లై చేసుకుని 15 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా చర్మం కొత్త మెరుపును సంత రించుకుంటుంది. అయితే ఇందుకు ఉపయోగించే గులాబీ రేకలు బాగా శుభ్రం చేసినవై ఉండాలి. అప్పుడే ఈ ప్యాక్ వల్ల సత్ఫలితాలు ఆశించవచ్చు.

**మచ్చలేని చందమామలా....** గులాబీ రేకలతో తయారుచేసి పొడి ప్రత్యేకంగా మార్కెట్లో లభ్యమవుతుంది. లేదంటే కొన్ని గులాబీ పూల రేకల్ని ఎండబెట్టి కూడా పొడి చేసుకోవచ్చు. ఇలా తయారుచేసుకున్న పొడి కొద్దిగా తీసుకుని, అందులో చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్‌ను క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల చర్మం నిగారింపును కోల్పోకుండా ఉండటమే కాకుండా మెరుస్తూ తాజాగా కనిపిస్తుంది.

**నవయవ్వనంతో.....** రెండు చెంచాల సహజసిద్ధమైన గంధం, పావుకప్పు పాలు, గుప్పెడు గులాబీ రేకలు తీసుకుని బాగా మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకుని ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వల్ల చర్మం మెరుపుని సంతరించుకోవడంతోపాటు యవ్వనంగా కూడ ఆకనిపిస్తుంది.

**గులాబీలతో.....**
- గులాబీ రేకలను మరగబెట్టిన నీళ్లను ఫేస్ ప్యాక్‌లు కలపడానికి ఉపయోగించడం వల్ల చక్కని ఫలితాలు కనిపిస్తాయి.
- రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో ముఖాన్ని రోజూ తుడుచుకోవడం వల్ల చర్మం నిగారిస్తుంది.
- గులాబీ రేకల్ని మెత్తని ముద్దలా చేసి వారానికి ఒకటి లేదా రెండుసార్లు చొప్పున ప్యాక్‌లా వేసుకోవడం వల్ల చర్మం మృదువుగా మారడమే కాదు. పరిమళాలను ఊడా వెదజల్లుతుంది.
- స్నానానికి ఉపయోగించే నీటిలో గులాబీ రేకల్ని వేసుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కూడా లభిస్తుంది. ❑

# మహిళలకు డబ్బు నిర్వహణ..

డబ్బు సంపాదించడమే కాదు.. డబ్బు నిర్వహణ గురించి కూడా మహిళలకు తెలుసుండాలంటున్నారు ఆర్థిక రంగ నిపుణులు. అప్పుడే కుటుంబం ఆర్థికంగా దృఢంగా ఉంటుందంటున్నారు. అంతేకాదు. మహిళలు ప్రతి దశలోనూ కొన్ని పొదుపు సూత్రాలు పాటించాలని సూచిస్తున్నారు.

**ప్రతి రూపాయి లెక్కే!** పెళ్లయ్యాక అందరు మహిళలు ఉద్యోగం చేయాలని లేదు. ఒక్కోసారి కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాలు రీత్యా వివాహం తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి గృహిణిగా కొనసాగాల్సి రావచ్చు. అలాంటప్పుడు సైతం ఇంట్లో ఉన్నా డబ్బు నిర్వహణపై దృష్టి పెట్టి ప్రతి రూపాయి వృథా కాకుండా బడ్జెట్ వేసుకోవడం ఎంతో ముఖ్యంటున్నారు. ఈ క్రమంలో నెలనెలా ఇంటి అవసరాలు, ఖర్చులకు సంబంధించి భార్యాభర్తలిద్దరూ చర్చించుకొని కొంత బడ్జెట్‌ను నిర్దేశించుకోవాలి. అందులో అత్యవసరమైన వాటికే ఖర్చు పెట్టి మిగిలిన మొత్తాన్ని వివిధ పొదుపు పథకాల్లో పెడితే నష్టభయం ఉండదు. దీర్ఘకాలంలో వీటిని ఉపయోగించు కోవచ్చు. అలాగే గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్/ ఈటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టచ్చు.

**వాళ్ల అవసరాలే ముఖ్యం..** అనుకోకుండా భర్తను కోల్పోవడం లేదంటే భర్త నుంచి విడిపోవడం.. ఈ రెండు సందర్భాల్లో సింగిల్ మదర్‌గానే మహిళలు తమ పిల్లల బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు పిల్లల చదువు, పెళ్లి.. వంటి దీర్ఘకాలిక లక్ష్యాల పైనే ఎక్కువ దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. ఈ క్రమలో అప్పటికే వీటికి సంబంధించిన పొదుపు పథకాల్లో డబ్బు జమ చేస్తుంటే వాటిని కొనసాగించడం.. అలాగే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ వంటివి తీసుకోవడం. అవసరమంటున్నారు. దీనివల్ల పిల్లల భవిష్యత్తు అవసరాలను తీర్చచ్చుంటున్నారు. దీంతో పాటు కనీసం ఆరు నెలలకు సరిపడా అత్యవసర నిధిని జమ చేసుకోవ డమూ ముఖ్యమేనంటున్నారు. అలాగే మీ పెట్టుబడులు, వాటిలోని లాభ-నష్టాల గురించి కూడా ఏ నెలకానెల చెక్ చేసుకోవడమూ మర్చిపోవద్దు.




**రిటైర్మెంట్ తర్వాతా....** సాధారణంగా చాలామంది విషయంలో.. రిటైర్మెంట్ వయసొచ్చే నాటికే పిల్లల చదువులు-పెళ్లిళ్లు, ఇంటి రుణం.. వంటి పెద్ద లక్ష్యాలన్నీ తీరిపోయి ఉంటాయి. ఈ క్రమంలో మిగిలిన సొమ్మును సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్,పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, ఎఫ్‌డి, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టచ్చు. అఆగే పన్ను రహిత బాండ్లలోనూ పెట్టుబడి పెట్టడం లవ్ల ఎక్కువ రాబడి పొందడంతో పాటు. రాబడిపై ఎలాంటి పన్ను ఉండదు. ఇలా మీరు పొదుపు చేసిన డబ్బును ఇటు మీ అలవసరాలకు ఉపయోగించుకోవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో మీ పిల్లలకూ అందించి సాయపడచ్చు. ❑

# ఇవి తింటే.. తాజా శ్వాస !

ఇంట్లోంచి బయట కొచ్చామంటే కాలుష్యం బారిన పడుతున్నట్టే. ఈ ప్రభావానికి ముందుగా లోనయ్యేవి ఊపిరితిత్తులే. అందుకే వాటి ఆరోగ్యాన్ని కాపాడే ఆహారం గురించి తెలుసుకుందాం.

**బీట్‌రూట్ :** ఈ దుంపలో నైట్రేట్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి ఎక్కువ ఆక్సిజన్ తీసుకొనేలా చేస్తాయి.



**యాపిల్:** ధూమ పానం చేసి ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గినవారిలోనూ.. ఇవి తిరిగి పుంజుకోవడానికి యాపిల్స్‌ఐ సహకరిస్తాయని అధ్యయనాలు చబుతున్నాయి. వారినికి ఐదు నుంచి ఆరు యాపిల్స్ తినడం వల్ల ఊపిరితిత్తు లసామర్థ్యం గణనీయంగా పెరుగుతుందట.

**పసుపు:** దీనిలోని కర్క్యుమిన్ అనే ప్రత్యేక మూలకం ఉండటంతోపాటు.. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండటం వల్ల ఊపిరితిత్తులకు మేలు జరిగి వాటి సామర్థ్యం పెరుగుతుంది.

**పెరుగు :** శ్వాస సంబంధ సమస్యలకు కారణమయ్యే సి ఒపిడిని పెరుగులోని క్యాల్షియం అడ్డుకుంటుందని జపాన్‌లో తాజాగా జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

# అర్థనారీశ్వరుడు



సృష్టి ఆదిలో నారాయణుని నాభికమలం నుంచి ఆవతరించిన చతుర్ముఖ బ్రహ్మ పరమాత్మఆదేశానుసారం సృష్టకార్యానికి పూనుకొని మహాత్ముల సహకారం అర్థించాడు. 'ముందు స్త్రీ జాతిని సృష్టించు నీ కార్యం సఫలం అవుతుంది' అని ఆకాశవాణి వాక్కు విని, బ్రహ్మ ఆ శక్తి తనకు కలగాలని తపస్సు చేయడం ప్రారంభించాడు. చాలాకాలం తర్వాత పరమేశ్వరుడు అర్థనారీశ్వరుడి రూపంలో బ్రహ్మముందు ప్రత్యక్షమయ్యాడు. బ్రహ్మ మనోగతం తెలుసుకొని, తన శరీరంలోని అర్థభాగంలో అమరిఉన్న పార్వతీదేవిని పరాశక్తిగా వేరుచేసి బ్రహ్మ సృష్టకి సహకరించమన్నాడు. ఆమె 'అలాగే' అని తన కనుబొమ్మల నుంచి తనతో సమానమైన కాంతిమతి అయిన ఒక నారీశక్తిని ప్రకాశింపజేసింది. ఆ పరాశక్తే బ్రహ్మదేవుని సృష్టికార్యాన్ని అవిఘ్నంగా జరిగేలా చేసింది. సృష్టి తర్వాత, ఆమె తిరిగి పరమేశ్వరుని శరీరంలో ప్రవేశించి, అర్థనారీశ్వరి అయింది. ఆనాటి నుంచి శివుడు అర్థనారీశ్వరుడు అయ్యాడు. కాళిదాసు మహాకవి పార్వతీపరమేశ్వరులను ఇలా స్తుతించడానికి కారణం శివుడి అర్థనారీశ్వరతత్వమే! వాగర్థా వివసంపృక్తౌ.. వాగర్థ ప్రతిపత్తయే! జగతః పితరౌవందే, పారవతీ పరమేశ్వర్!! మనందరిలనూ అర్థనారీశ్వర స్వభావం ఉంటుందని తెలుసుకోవాలి అని అర్థం. ❑



ఆధ్యాత్మికం

# నూనె పుక్కిలిస్తారా ?


అందంలో చిరునవ్వుదీ ప్రధాన పాత్రే. కాబట్టే దంతసిరికీ ప్రాధాన్యమివ్వాలి. మన హీరోయిన్లూ ఇందులో భాగంగానే తప్పనిసరిగా 'ఆయిల్ ఫుల్లింగ్' చేస్తామని చెబుతుంటారు. మీకూ ఆ అలవాటుందా? అయ్యో దాని గురించే తెలియదా.. అయితే చదివేయండి. నోట్లో 600 రకాల సూక్ష్మజీవులుంటాయట. కొన్ని ఆరోగ్యాన్ని కలిగించేవైతే మరికొన్ని పళ్ల పుచ్చుడ, నోటి దుర్వాసన, చిగుళ్ల నుంచి రక్తం మొదలైన సమస్యలకీ దారి తీస్తాయి. ఆయిల్ పుల్లింగ్‌తో ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ఆయుర్వేదంలో దీన్ని 'గంధుష క్రియ' అంటారు.



**ఎలా చేయాలంటే.....** ఉదయాన్నే బ్రష్ చేశాక.. రెండు టేబుల్ స్పూన్ల నూనెను నోట్లో వేసుకొని 5-10 నిమిషాలు బాగా పుక్కిలించి ఊసేయాలి. పొట్టలోకి పోకుండా చూసుకోవాలి. కొద్దిసేపు అలానే ఉండి, ఆపై గోరువెచ్చని నీటితో మరో సారి పుక్కిలించేస్తే సరి. ఇది చేశాక కనీసం పావుగంట సేపు ఏదీ తినకూడదు. నూనెతో పుక్కిలించి నప్పుడు నోటిలోపల చర్మానికి గట్టిగా అతుక్కొని ఉండే సూక్ష్మ జీవుల నూనెలోకి వచ్చేస్తాయి. దుస్తుల నుంచి దుమ్ము కణాలు డిటర్జెంట్‌తో ఉతికేప్పుడు ఎలా వదులు తాయో అలాగన్నమాట! అన్నట్టూ దీన్ని ఖాళీ కడుపుతోనే చేయాలి.

**ఏ నూనె మేలు ?** కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ గుణాలెక్కువదీనిలో ఉండే లారిక్ యాసిడ్ దంత సంరక్షణకీ సాయపడుతుంది. కాబట్టి, ఎక్కువమంది దీన్నే ఎంచుకుంటున్నారు. పుచ్చు పళ్లు, చిగుళ్ల నుంచి రక్తం కారడం వంటి సమస్యలకు నువ్వుల నూనె దివ్యౌషధం. కాబట్టి, దీన్నీ ఎంచుకోవచ్చు. నోటి ఆరోగ్యం బాగుంటేనే జీర్ణవ్యవస్థపైనా దుష్ప్రభావం ఉండదు. అంటే.. చిరునవ్వు అందంగా కనిపించడాకీ, ఆరోగ్యానికీ ఆయిల్ పుల్లింగ్ ప్రయోజకరమే ! ❑

# ఆపిల్ హల్వా



**కావలసిన పదార్థాలు :** ఆపిల్స్ - నాలుగు, నెయ్యి- నాలుగు స్పూన్లు, జీడిపప్పు పలుకులు-8, చక్కెర - పావు కప్పు, కేసరి రంగు, యాలకుల పొడి-పావు స్పూను, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూను.

**తయారుచేసే విధానం :** ఆపిల్‌ను తురుముకోవాలి. ఓ పాన్‌లో నెయ్యి వేసి, జీడిపలుకులను వేయించి పక్కన పెట్టాలి. మిగతా నెయ్యిలో ఆపిల్‌ను తురుమును వేసి మెత్తగా అయ్యేవరకు వేయించాలి. ఆ తరువాత చక్కెర, కేసరి వేసి బాగా కలపాలి. చక్కెరంతా కరిగి హల్వా అంతా దగ్గరయ్యాక వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, యాలకుల పొడి, జీడిపప్పు పలుకులు కలిపితే ఆపిల్ హల్వా రెడీ. ❑

## ఐపిఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన

# తెలంగాణ అమ్మాయి



**ముంబయి:** ముంబై వేదికగా ఇవాళ జరుగుతున్న తొట్టతొలి మహిళల ఐపిఎల్ మెగా వేలంలో టీమిండియా క్రికెటర్లు అనూహ్య ధరలు దక్కించుకున్నారు. తొలి రౌండ్ వేలం పూర్తయ్యే సరికి అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా స్మృతి మంధాన ఉంది. స్టార్ ఓపెనర్ అయిన స్మృతిని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ 3.4 కోట్లకు ధర వెచ్చించి సొంతం చేసుకుంది. ఈమె తర్వాత దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీవర్మ, రిచాఘోష్, పూజావస్త్రాకర్, టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, రేణుకాసింగ్, యస్తికా భాటియా భారీ ధర పలికిన వారిలో ఉన్నారు. మెగా వేలంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ప్లేయర్లు ఇప్పటివరకు లిస్టింగ్‌లోకి రాగా కర్నూలుకు చెందిన కేశవరాజుగారి అంజలి శర్వాణిని యూపి వారియర్జ్ 55 లక్షలకు దక్కించుకుంది. తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష 10 లక్షల బేస్‌ప్రైజ్ విభాగంలో లిస్టింగ్‌కు వచ్చినప్పటికీ ఏ ఫ్రాంచైజీ ఆసక్తి కనబరచలేదు. వేలం ట్రెండ్‌ను బట్టి త్రిషకు భారీ ధర దక్కుతుందని అంతా ఊహించారు. అయితే ఈ అమ్మాయిని జట్టులో చేర్చుకునేందుకు ఏ జట్టు ఆసక్తి కనబరచకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. వేలంలో మరో దఫా లిస్టింగ్ అయ్యే ఛాన్స్ ఉండటంతో చివర్లో అయినా ఏదో ఒక జట్టు అమ్మాయిని దక్కించుకోవచ్చు. 17 ఏళ్ల స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన త్రిష ఇటీవల జరిగిన అండర్ 19 టీ20 వరల్డ్‌కప్‌లో సత్తాచాటడం ద్వారా వెలుగులోకి వచ్చింది. సీనియర్ జట్టుకు ఆడకపోవడం ఈ అమ్మాయి మైనస్ అయిఉండవచ్చునని క్రికెట్ ఫాలోవర్స్ అనుకుంటున్నారు. తెలంగాణలోని భద్రచలానికి చెందిన త్రిష అండర్ 19, వరల్డ్‌కపల్ 2023 ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి టీమిండియా జగజ్జేతగా నిలవడంలో కీలక పాత్ర పోసించింది. రైట్‌హ్యాండ్ బ్యాటింగ్, లెగ్‌బ్రేక్ బౌలింగ్ చేసే త్రిష ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతుంది. వేలం ప్రక్రియ ఇవాళ రాత్రి వరకు సాగనుండడంతో ఏదో ఒక జట్టు త్రిషను సొంతం చేసుకోవాలిన ఆశిద్దాం. కాగా వేలంలో తొలి రౌండ్ పూర్తయ్యేసరికి త్రిషతో పాటు భారత్‌కు చెందిన క్రికెటర్లు తాన్యా భాటియా, సుష్మవర్మ, పూనమ్ యాదవ్, ప్రిషిత బసు, సౌమ్యతివారి, అర్చనాదేవి, మన్నత్ కశ్యప్, నజ్లా సిఎంసి, సోనమ్‌యాదవ్, ఫబ్నమ్ షకీల్, ఫలక్‌నాజ్, సోనియా మెండియా, శిఖా షాలోట్, హర్లీ గాలా అన్‌సోల్డ్‌గా మిగిలిపోయారు. ఇప్పటివరకు కేవలం 78 మాత్రమే వేలానికి రాగా ఇంకా 412 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సి ఉంది.

## భారత్, ఆసీస్ మూడో టెస్టుకు ఇండోర్ వేదిక కానుంది!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మార్చి 1 నుంచి ధర్మశాలలో జరగాల్సిన మూడో టెస్టును మరో చోటుకు తరలించారు. మూడో టెస్టుకు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ క్యురేటర్ తపోష్ ఛటర్జీ ఇప్పటికే హిమాచల్




ప్రదేశ్ క్రికెట్ సంఘం స్టేడియం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను తనిఖీ చేసి బోర్డుకు నివేదిక అందించాడు. అయితే తొలుత ఈ మ్యాచ్‌ని విశాఖపట్నం లేదా బెంగళూరుకు తరలిస్తారని వార్తలొచ్చాయి. చివరికి ఇండోర్‌ని వేదికగా ఖరారు చేస్తూ బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. ఇక సిరీస్ విషయానికొస్తే నాగ్‌పుర్‌లో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా కంగారు జట్టును కంగుతినిపించాలని టీమిండియా భావిస్తోంది. తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆసీస్ ఈ మ్యాచ్‌లో గెలిచి పుంజుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త స్పిన్నర్ మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది.

INDIAN PREMIER LEAGUE WPL AUCTION

# మహిళల ఐపిఎల్ వేలం

## భారీ ధర పలికిన ఆటగాళ్ల జాబితా!

ముంబయి: వుమెన్స్ ప్రీమియర్ లీగ్ అరంగేట్ర సీజన్‌కు సంబంధించిన వేలంలో మహిళా క్రికెటర్ల పంట పండింది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల వర్షం కురిపించాయి. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరుగుతున్న వేలంలో తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎంతకైనా తెగిస్తున్నాయి. భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రూ.3 కోట్ల 40 లక్షల రూపాయలు పలుకగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ రూ.1.8 కోట్లు దక్కించుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ దీప్తిశర్మ రూ.2.6 కోట్లు పలికింది. వేలంలో ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు జాక్‌పాట్ ధర లభిస్తోంది. బిగ్‌బాష్ లీగ్ ఆడిన అనుభవం ఉండటంతో ఆస్ట్రేలియా ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎగబడుతున్నాయి. స్మృతి మంధానను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రూ.3.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఇదే అత్యధిక ధర కాగా ఆస్ట్రేలియా ప్లేయర్ నాట్ సివర్ రూ.3.2 కోట్లకు ముంబై ఇండియన్స్ తీసుకోగా అష్లేగ్రహమ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీప్తిశర్మను రూ.2.6 కోట్లకు ఉత్తరప్రదేశ్ ఫ్రాంచైజీతీసుకుంది. స్మృతి మంధానా రూ.3.4కోట్లు, నాట్ సివర్ రూ.3.2 కోట్లు అష్లే గార్డనర్ రూ.3.2 కోట్లు, దీప్తి శర్మ రూ.2.6 కోట్లు, జెమీమా రోడ్రిగ్స్ రూ.2.2 కోట్లు, షెఫాలీ వర్మ రూ.2 కోట్లు, బెత్ మూనీ రూ.2 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.1.8 కోట్లు, ఎక్లెస్టోన్ రూ.1.8 కోట్లు, తహిళా మెక్‌గ్రాత్ రూ.1.4 కోట్లు, రేణుకసింగ్ రూ.1.5 కోట్లు, ఎల్లిస్ పెర్రీ రూ.1.7 కోట్లు.

## కోహ్లీ తర్వాత ఆ ఫీట్ సాధించిన అందరినీ కొనేసిన ఫ్రాంచైజీ?

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో బలమైన జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఈ లీగ్ ప్రారంభమైన కొత్తలో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌గా ఉన్న ఈ ఫ్రాంచైజీ ఆ తర్వాత తమ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చుకుంది. టోర్నీలో బలమైన జట్లలో ఒకటిగా పేరొందింది. ఈక్రమంలోనే ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా అడుగుపెట్టింది.మహిళల ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఏర్పాటు చేసింది. ఈ టీంలోకి కొందరు కీలక ఆటగాళ్లను కూడా వేలంలో కొనుగోలు చేసింది. వీరిలో జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీ వర్మ వంటి ప్లేయర్లు కూడా ఉన్నారు. ఇక్కడ ఢిల్లీ ఫ్రాంచైజీ తను చాలా కాలంలో ఫాలో అవుతున్న రూల్‌ను కొనసాగించింది. ఇప్పటివరకు అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా కెప్టెన్లు అందర్నీ ఢిల్లీ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఐపిఎల్ తొలి సీజన్లో విరాట్ కోహ్లీనీ మాత్రమే తమ జట్టులో చేర్చుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత కప్పు కొట్టిన టీమిండియా యువకెప్టెన్ ఉన్ముక్త్‌చంద్, ఆ తర్వాత పృథ్వీషా, చివరగా యష్‌ధుల్ ముగ్గుర్నీ ఈ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల ముగిసిన మహిళల అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన భారతకెప్టెన్‌ను కూడా కొనుగోలు చేసింది. ఈ టోర్నీలో భారత్‌కుసారథ్యం వహించిన షెఫాలీ వర్మను మంచి ధరకు ఢిల్లీ ఫ్రాంచైజీ దక్కించుకుంది. మిగతా ఫ్రాంచైజీల నుంచి గట్టి పోటీ వచ్చినా ఎదుర్కొన్న ఢిల్లీ ఆమె కోసం భారీ ధర పెట్టింది. బేస్ ధర రూ.50 లక్షలలతో వేలంలో నిలిచిన ఆమెకు రూ.2కోట్లు చెల్లించి తమజట్టులోకి తీసుకుంది. తొలి మహిళల ఐపిఎల్‌లో ఆమెకే జట్టు పగ్గాలు అందించినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే చాలా కాలంపా టు ఆ జట్టు సారథ్య బాధ్యతలు షెఫాలీ చేతిలోనే ఉంటాయని అనిపిస్తోంది.



## మళ్లీ పెళ్లి చేసుకోబోతున్న హార్దిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నాడు. అవును మీరు విన్నది నిజమే! అయితే పాండ్య రెండో పెళ్లి చేసుకోవడం లేదు. తన సతీమణి, సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్‌ను మరోసారి వివాహం చేసుకోబోతున్నాడు. వీరిద్దరికి ఇదివరకే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న సంగతి తెలిసిందే. 2020 లాక్‌డౌన్‌లో వీరు రిజిస్టర్ మ్యారేట్ చేసుకున్నారు. దీంతో ఆత్మీయులు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా మరోసారి వివాహం చేసుకోవాలని పాండ్య ఎప్పటినుంచో భావిస్తున్నాడట. ఈ క్రమంలోనే ఈ ఫిబ్రవరి 14న హార్దిక్ , నటాషా జోడీ ఘనంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదిక కానుంది. ఫిబ్రవరి 13 నుంచి ఫిబ్రవరి 16 వరకు వివాహ వేడుకలు జరుగుతాయని సమాచారం. ఈ నాలుగు రోజుల్లో హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈ విషయంపై హార్దిక్ నటాషా ఇంకా స్పందించలేదు. 2019 డిసెంబరు 31న దుబాయ్‌లో పాండ్య నటాషా చేతికి ఉంగరం తొడిగి వినూత్నంగా తన ప్రేమను వ్యక్తపరిచి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఆమె కూడా పాండ్య ప్రేమను అంగీకరించింది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల సమక్షంలో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. 2020లో లాక్‌డౌన్‌లో తన భార్య గర్భవతి అని సోషల్ మీడియాలో పెట్టినప్పుడే అతడికి పెళ్లయిందని తెలిసింది. అదే యేడాది జులైలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది నటాషా. ఆ బాబుకి అగస్త్య పాండ్య అని నామకరణం చేశారు.

# టీమిండియా కెప్టెన్లు ఇద్దరూ ముంబై దగ్గరే!

MUMBAI INDIANS

**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు అరుదైన ఘనత ఉంది. పురుషుల ఐపిఎల్‌లో ఎక్కువ సార్లు ట్రోఫీ నెగ్గిన జట్టు ఇదే. ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా ఇలాంటి ఫీట్ సాధించేందుకు ముంబై సిద్ధమైంది. అందుకే మహిళల ఐపిఎల్ వేలంలో మంచి ఆటగాళ్లను టార్గెట్ చేసి కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే భారత మహిళల జట్టు సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌ను ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసింది. 50 లక్షల బేస్ ప్రైజ్‌తో ఉన్న ఆమెను ముంబై జట్టు 1.8 కోట్ల రూపాయలు చెల్లించి తమ జట్టుతో కలుపుకుంది. ముంబై ఇండియన్స్ పురుషుల జట్టులో ప్రస్తుత టీమిండియా సారథి రోహిత్ శర్మ ఉన్న సంగతి తెలిసిందే. అతనే ముంబైకి ఎన్నో విజయాలు అందించాడు. అతని సారథ్యంలో ఈ జట్టు ఎన్నో ట్రోఫీలు కూడా ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు అదే ఫీట్‌ను మహిళల జట్టుతో కూడా సాధించాలని ముంబై ఫ్రాంచైజీ ఉవ్విళ్లూరుతోంది. కానీ ఇలా ఐపిఎల్ ట్రోఫీ నెగ్గాలంటే మంచి కెప్టెన్ అవసరం చాలా ఉంటుంది. అందుకే వేలంలో టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్ కోసం గట్టిగా పోటీ పడి ఎట్టకేలకు తమ సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు ఇంగ్లండ్ మహిళల జట్టు స్టార్ ఆల్‌రౌండర్ నటాలీ సివర్‌ను కూడా ముంబై కొనేసింది. ఆమె కూడా 50లక్షల బేస్ ధరతో తన పేరు నమోదు చేసుకోగా నటాలీ కోసం ముంబై జట్టు రూ.3.2 కోట్లు ఖర్చు పెట్టడం గమనార్హం. వీళ్లతో పాటు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయంట్స్, యూపి వారియర్జ్,ఢిల్లీ క్యాపిటల్స్ కూడా వేలంలో హుషారుగా పాల్గొన్నాయి. కీలకమైన ఆటగాళ్ల కోసం ఈ ఫ్రాంచైజీలు గట్టిగా పోటీ పడ్డాయి. మహిళల ఐపిఎల్‌కోసం 1525 మంది క్రీడాకారిణులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో 409 మంది మాత్రమే మహిళల ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్నారు. వీరిలో 246 మంది భారతీయ ప్లేయర్లు కాగా 163 మంది విదేశీ క్రీడాకారిణులు.

ఫారెన్ ప్లేయర్లలో 8 మంది అసోసియేట్ దేశాలకు చెందిన వారు. అలాగే వేలంలోని ప్లేయర్లలో తమ తమ దేశాల తరఫున అంతర్జాతీయ మ్యాచులు ఆడిన క్యాప్డ్ ప్లేయర్లు 202 మంది. మిగతా వారిలో 199 మంది అంతర్జాతీయ అరంగేట్రం ఇంకా చెయ్యలేదు. మహిళల ఐపిఎల్‌లో మొత్తం అయిదు జట్లు ఉన్నాయి. టైటిల్ కోసం ఇవే పోటీపడతాయి. ఈ అయిదుజట్ల వద్ద మొత్తం 90 స్లాట్స్ ఉన్నాయి. వీటిలో 30 స్లాట్లు విదేశీ ప్లేయర్లకు కేటాయించారు.

## పైలట్ల జీతాలు పెంచనున్న ఇండిగో !

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: దేశంలో విమాన ప్రయాణాలు కొవిడ్ పూర్వస్థాయికి చేరుకున్నాయి. విమానయాన సంస్థల ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు క్రమంగా కంపెనీలు పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఇండిగో తమ పైలట్ల వేతనాల్లో వార్షిక పెంపు ప్రక్రియను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియజేసింది. కరోనా సంక్షోభ సమయంలో విమాన యాన సంస్థలన్నీ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం విదితమే. దీంతో ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను ఉపసంహరించుకున్నాయి. వేతనాల్లోనూ కోత విధించాయి. తాజాగా కార్యకలాపాలు కరోనా పూర్వస్థాయికి చేరుకున్న నేపథ్యంలో కంపెనీలు తిరిగి పాత వేతన పద్ధతులను పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఎటిఆర్ విమానాలను నడిపే పైలట్ల వేతనాలను కూడా పెంచే యోచనలో ఉన్నట్లు ఇండిగో ఫ్లైట్ ఆపరేషన్స్ విభాగ ఉపాధ్యక్షుడు ఆశీమ్ మిత్ర తెలిపారు. దీనికి సంబంధించిన ప్రకటన త్వరలో ఉంటుందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌బస్ పైలట్లతో పోలిస్తే ఎటిఆర్ విమానాల పైలట్లకు వేతనాలు తక్కువగా ఉంటాయి. మరోవైపు ఇండిగో నవంబరులోనే తమ పైలట్ల వేతనాలను కరోనా పూర్వస్థాయికి పెంచింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ఇండిగో రూ.1,422 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఆదాయం 60.7 శాతం పెరిగి రూ.14,933 కోట్లకు చేరింది. అంతకుముందు వరసగా మూడు త్రైమాసికాల్లో కంపెనీ నష్టాలు చవిచూసింది.



# మరిన్ని షేర్లు తాకట్టు పెట్టిన అదానీ

**ముంబై, ఫిబ్రవరి 13:** రోజురోజుకూ తన కంపెనీ షేర్ల విలువ తగ్గిపోవడం అదానీ గ్రూప్ కంపెనీలకు పెద్ద తల నొప్పిగా మారింది. ఈ క్రమంలో గ్రూప్‌కు చెందిన మూడు కంపెనీల షేర్లు అదనంగా తాకట్టుపెట్టాలని నిర్ణయించింది. షేర్లను తాకట్టు పెట్టి అదానీ గ్రూప్ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వద్ద లోన్ పొందింది. అయితే ప్రస్తుతం మార్కెట్లో కంపెనీ షేర్ల పతనం కారణంగా అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల షేర్లను అదనంగా ఎస్‌బిఐకి తాకట్టు పెట్టాయి. హిండెన్‌బెర్గ్ వివాదం కారణంగా దాదాపు 120 బిలియన్ డాలర్లు అదానీ గ్రూప్ కంపెనీలు నష్టపోయాయి. దీంతో తరిగిన విలువకు సమానమైన షేర్లను తనఖా పెట్టాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్ మూడు కంపెనీల షేర్లను ఎస్‌బిఐ క్యాప్ ట్రస్టీ కంపెనీకి తాకట్టు పెట్టింది. అదానీ గ్రూప్ ఇప్పటి వరకు తన షేర్లలో ఒక శాతం ఎస్‌బిఐక్యాప్ తాకట్టుపెట్టింది. దీని కింద 75 లక్షలకు పైగా ఎపిసెజ్ షేర్లు తనఖాలో ఉన్నాయి. అలాగే అదానీ గ్రీన్ కంపెనీకి చెందిన మొత్తం 1.06శాతం షేర్లను 60లక్షల అదనపు షేర్లలో తాకట్టు పెట్టింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్‌లోని మొత్తం 0.55 శాతం షేర్లతో పాటు 1.3 లక్షల అదనపు షేర్లు తాకట్టు పెట్టబడ్డాయి. ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ కార్మైకేల్ కోల్ మైనింగ్ ప్రాజెక్ట్ కోసం ఎస్‌బిఐ అందించిన చెల్లింపులకు హామీగా ఎస్‌బిఐ మరొక బ్యాంకుకు జారీచేసిన 300 మిలియన్ డాలర్ల క్రెడిట్ లెటర్‌లో భాగంగా అదానీ గ్రూప్ అదనపు హామీగా సోమవారం మూడు కంపెనీల షేర్లను తాకట్టు పెట్టినట్లు ఎస్‌బిఐ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏదైనా మార్క్-టు-మార్కెట్ నష్టాల ఖాతాలో టాప్ అప్ చేయాల్సిన అవసరం ఉందో లేదో అంచనా వేయడానికి ప్రతి నెలాఖరులో కొలేటరల్ సమీక్షించబడుతుందని బ్యాంకు వెల్లడించింది. షేర్ల పతనం కారణంగా ఏర్పడిన నష్టాల తర్వాత అదానీ గ్రూప్ తాజాగా తన ఆదాయ వృద్ధి లక్ష్యాన్ని 40 శాతం నుంచి దాదాపు సగానికి తగ్గించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ సుమారు 117 బిలియన్ డాలర్ల మేర తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆదాయ లక్ష్యం 15-20 మధ్య ఉండవచ్చని కంపెనీ భావిస్తోంది. ఇటీవల గౌతమ్ అదానీ కంపెనీ షేర్లను తాకట్టు నుంచి విడిపించనున్నట్లు వెల్లడించారు. అయితే పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నందున సోమవారం ఎస్‌బిఐకి మరిన్ని షేర్లను కంపెనీ తాకట్టుగా ఇవ్వాల్సి వచ్చింది.




## బ్యాంకు లాకర్‌లో దాచుకున్న డబ్బుకు చెదలు

**జైపూర్, ఫిబ్రవరి 13:** రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల ఊహించని ఘటన చోటు చేసుకుంది. బ్యాంకు లాకర్‌లో దాచిన డబ్బుకు చెదలు పట్టడంతో ఓ కస్టమర్ దిమ్మెరపోయారు. కాలాజీ గోరాజీలోని పిఎన్‌బి బ్రాంచ్‌లో సునిత మెహతా అనే మహిళ సుమారు రూ.2 లక్షలు దాచుకున్నారు. ఇటీవల ఓ రోజు ఆమె లాకర్‌లోని డబ్బును ఇంటికి తెచ్చుకున్నారు. తీరా డబ్బు ప్యాకెట్‌ను తెరచి చూస్తే కొన్ని కరెన్సీ నోట్లు పొడిపొడిగా అయిపోయి కనిపించాయి. చెదలు పట్టడంతో నోట్లు నాశనమయ్యాయని గుర్తించిన ఆమెకు నోట మాట రాలేదు. రూ.15 వేల విలువ గల చిన్న నోట్లన్నీ పూర్తి స్థాయిలో నాశనమవగా, రూ.500 నోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో బ్యాంకుకు వెళ్లిన ఆమె సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం తన డబ్బు వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్యాంకు మేనేజరుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో బాధితురాలు నష్టపోయిన మొత్తాన్ని బ్యాంకు అప్పటికప్పుడు తిరిగిచ్చేసింది. స్థానిక కథనాల ప్రకారం, బ్యాంకు అధికారులు కూడా ఈ పరిణామంతో షాకైపోయారు. లాకర్‌లో దాచిన కరెన్సీ నోట్లలో చాలామటుకు చెదలుపట్టి నిరుపయోగంగా మారినట్లు గుర్తించి నివ్వెరపోయారు. స్థానికంగా ఈ వార్త కలకలం రేపడంతో కస్టమర్లు బ్యాంకుకు పోటెత్తారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెదలు నివారణ కోసం బ్యాంకు పటిష్ట చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపర్చాయి. దీనికి దిగ్గజ కంపెనీల షేర్ల పతనం కూడా తోడైంది. చివరికి సెన్సెక్స్ 250.86 పాయింట్లు క్షీణించి 60,431.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు దిగజారి 17,770.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. మూడో త్రైమాసికంలో బిహెచ్‌ఇఎల్ ఫలితాలు అంచనాలను అందుకోలేకపోయాయి. దీంతో ఈ సంస్థ షేరు సోమవారం 4.97 శాతం పతనమై రూ.71.65 వద్ద నిలిచింది. అదే విధంగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు కూడా నష్టాల్లోనే కొనసాగాయి. సిటి యూనియన్ బ్యాంకు షేరు 15.34 శాతం దిగజారి 135.50 రూపాయల వద్ద నిలిచింది.



## విస్కీ దిగుమతుల్లో ఫ్రాన్స్‌ను దాటేసిన భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఖరీదైన ఫారిన్ మద్యం స్కాచ్ విస్కీ దిగుమతుల్లో భారత్ ఫ్రాన్స్‌ను అధిగమించింది. 2021తో పోలిస్తే 2022లో ఈ విస్కీ దిగుమతులు ఏకంగా 60 శాతం పెరిగాయి. స్కాట్‌ల్యాండ్‌కు చెందిన స్కాచ్ విస్కీ అసోసియేషన్ లెక్కల ప్రకారం, భారత్ 2021లో 205 మిలియన్ల 70సిఎల్ బాటిళ్ల విస్కీని దిగుమతి చేసుకుంటే 2022లో 219 మిలియన్ల బాటిళ్లను దిగుమతి చేసుకుంది. ఈ లెక్కన భారత్ స్కాచ్ మార్కెట్ పదేళ్లలో 200 శాతం వృద్ధి చెందింది. మరోవైపు రెండంకెల వృద్ధి ఉన్నప్పటికీ, ఇండియన్ విస్కీ మార్కెట్‌లో స్కాచ్ విస్కీ వాటా కేవలం రెండు శాతమే. యూకే-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా భారత్ తమ మార్కెట్‌ను మరింత విస్తరించుకునేందుకు స్కాట్‌ల్యాండ్ విస్కీ కంపెనీలకు వీలు కలిగిందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొంది. రానున్న ఐదేళ్లలో ఒక బిలియన్ బ్రిటిష్ పౌండ్ల మేర వృద్ధి ఉంటుందని అభిప్రాయపడింది. 2021లో భారత్‌కు స్కాచ్ ఎగుమతుల విలువ 282 మిలియన్ బ్రిటిష్ పౌండ్లు. తైవాన్, సింగపూర్, ఫ్రాన్స్‌ల తర్వాత ఇది అయిదో స్థానం. 2022లోనూ యూరోపియన్ యూనియన్‌ను ఆసియా పసిఫిక్ రీజియన్ అధిగమించి అతిపెద్ద ప్రాంతీయ మార్కెట్‌గా అవతరించింది. కోవిడ్ అనంతరం భారత్ సహా తైవాన్, సింగపూర్, చైనాలకు స్కాచ్ ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి నమోదైంది.



# వాణిజ్యం

## నిస్సాన్, రెనాల్ట్

### రూ.5,300 కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ వాహన తయారీ సంస్థలైన నిస్సాన్, రెనాల్ట్ తమ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించిన తర్వాత సంయుక్త వ్యాపార వ్యూహాలను సోమవారం ప్రకటించాయి. అందులో భాగంగా ఇరు కంపెనీలు ఉత్పత్తి, ఆర్‌అండ్‌డి కార్యకలాపాలను పెంచడం, ఎలక్ట్రిక్ వాహనాలు, కార్బన్ న్యూట్రల్ తయారీకి మారడం వంటి లక్ష్యాలను నిర్దేశించాయి. వీటికోసం ఇరు కంపెనీలు సుమారు రూ.5,300 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పాయి. చెన్నైలోని ప్లాంట్ నుంచి రెండు పూర్తి ఈవీలతో పాటు కొత్త వాహనాల తయారీ కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపాయి. దీని ద్వారా చెన్నైలోని రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్‌లో పెట్టుబడులతో కొత్త 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.




ఇరు కంపెనీలు మూడు మోడళ్ల చొప్పున దేశీయంగా తయారీ చేయనున్నాయి. అందులో నాలుగు ఎస్‌యువి మోడళ్లు, రెండు ఎలక్ట్రిక్ కార్లు ఉంటాయి. ఈ మోడళ్లను భారత వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేయడమే కాకుండా ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంలో భాగంగా రూపొందిస్తామని కంపెనీలు పేర్కొన్నాయి. అంతేకాకుండా చెన్నైలోని తమ ప్లాంట్ 2045 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారుతుందని, ఇప్పటి నుంచి ప్లాంటులో ఇంధన వినియోగాన్ని 50 శాతం తగ్గిస్తూ, 100 శాతం పునరుత్పాదకతకు మారేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కంపెనీలు హామీఇచ్చాయి. ఇప్పటికే ఈ ప్లాంటులో 50 శాతానికిపైగా విద్యుత్ సౌర, బయోమాస్, విండ్ రూపాల్లో వినియోగిస్తున్నారు. కాగా ఇటీవల ఇరు కంపెనీల భాగస్వామ్యాన్ని సమతుల్యం చేసేందుకు నిస్సాన్‌లో రెనాల్ట్ తన వాటాను 15 శాతానికి తగ్గించుకోనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.